# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

పాఠకులకు

ఈశ్వర యుగాది

శుభాకాంక్షలు



BEST WISHES FOR ESHWARA NEW YEAR TO OUR READERS

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

APRIL 1997


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
Tel: (908) 205-1515; Fax: (908) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and
TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131 Garden State Pkwy.
SOUTH
HWY 27

1096/997

**From The President ...** **April 1997**

Dear Members/Guests:
By the time you receive this issue, Spring Festival organized by our youngsters would be completed. More about this program and the youngsters organized it will be a topic for the May issue. I personally felt very proud of these youngsters of what they have accomplished thus far. Given an opportunity, these youngsters can take our association to 21st century in flying colors.

Rama K. Jonnada
President, TFAS

**TFAS Home Page URL address:**

**http://shell.idt.net/~jonnada1**

## తిరుమల

మూగబోగా శ్రీదేవి సిరుల గలగల
వెదకుతు వచ్చి చేరె శ్రీపతి తిరుమల
కట్టించగ నచ్చట తొండమానుడొక కోవెల
నిలచె వెంకటుపతి తానై అందొక శిల

— శ్రీనివాస్
*Hyderabad, AP*



గ్రేటర్ డెలవేర్ వేలీ తెలుగు సమితి

The Telugu Association of
Greater Delaware Valley

సగర్వముగా సమర్పించు

Fifth North America Telugu Cultural Competitions
ఐదవ ఉత్తర అమెరికా తెలుగు సాంస్కృతిక పోటీలు

Light Songs, Folk Dances & Playlets

on the occasion of UGADI 1997 & SILVER JUBILEE Year FINALE

సుస్వాగతం Welcome

on
3rd May 1997
at
12.00 Noon ( sharp )
to
9.00 PM

at
Penndale
MIDDLE SCHOOL
400 Penn Street
Lansdale, PA 19446

**Last date for ENTREES .. 28 March 1997**

Please contact the following for further info..

| | |
|---|---|
| Patri Prasad | (215)-672-4365 |
| Ramamurthy Naidu Gedala | (609)-782-8274 |
| Harnath Doddapaneni | (215)-442-1499 |
| Janardhana Rao Allada | (215)-362-9182 |
| Durga Prasad Chalikonda | (610)-867-8236 |
| Sunanda Gandham | (610)-277-5523 |
| Ramana Kanumalla | (610)-277-8955 |
| Damodara Rao Gedala | (609)-782-8274 |
| Seshamamba Chittineni | (302)-234-0550 |
| Venkat Kilambi | (610)-279-3143 |
| Yashodhar Punati | (215)-361-2688 |
| Akkaraju Sarma | (215)-663-8252 |
| S. Narayanaswamy | (215)-222-0343 |

COME ONE

COME ALL

WITH

FAMILY AND FRIENDS



**We invite Artists, Well Wishers, Volunteers, Patrons, Friends and Audience to make it a GRAND SUCCESS !!!**


**Tel:(212) 888-3900**

**Fax: (212) 888-4783**

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

***SVR*** is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVR

**SVR**

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197

# తెలుగు జ్యోతి

సంపుటి: 14 ఏప్రిల్ 1997 సంచిక: 4

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #60, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి

**Board of Trustees**
**1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #60
No. Plainfield, NJ 07060
Ph. (908) 754-2063

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1
@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju
@worldnet.att.net

## మామాట

ఈమధ్య అందరిలాగానే నేను ఇండియా వెళ్ళాను. నాన్నగారిని, తమ్ముళ్ళను, చెల్లెళ్ళను బంధువులను చూశాను ఎప్పటిలాగానే. అయితే ఎప్పుడూ జరగని అనుభవం ఒకటి జరిగింది.

మూడు విడియో ఇంటర్వ్యూస్ చేశాను. అత్తయ్య, అమ్మమ్మ, బామ్మగారులను. వీళ్ళకు 85 దాటాయి, 90 వచ్చాయేమో వాళ్ళకే తెలియదు. ఇంటర్వ్యూ పేరుతో ఎన్నో ప్రశ్నలు వేశాను. వాళ్ల జీవితానుభవాలను చెప్పించాను. తిరిగి వచ్చాక మళ్ళీ, మళ్ళీ చూశాను ఆ విడియో. ఎన్నో విషయాలు తెలిసినవే అయినా ఆ విషయాల గురించి మళ్ళీ ఆలోచించడానికి అవకాశం కలిగింది.

ఇటువంటి వాళ్ళు మీ కుటుంబాలలో కూడా ఉంటారు. ఆ తరం ఆడవాళ్ళు ఎక్కువ చదువుకోలేదు, ఉద్యోగాలు చెయ్యలేదు. 50–60 ఏళ్ళ క్రితం డబ్బు, సదుపాయాలు లేని కాలంలో పిల్లలని చూసుకుంటూ చాలా త్యాగాలు చేశారు. నలుగురో, పదిమందో పిల్లలతోపాటు అవసరం వస్తే బంధువర్గంలోని పిల్లలను కూడా దగ్గర ఉంచుకొని చదువు చెప్పించారు. ఉన్న డబ్బు, ఇల్లు అందరితోను పంచుకున్నారు. ఇంటినిండా వస్తువులు, వంటినిండా నగలు లేవని బాధ పడలేదు. ఇప్పుడు కూడా వాళ్ళకి డబ్బు, హోదా లేదు కాని వాళ్ళలో ఎంతో తృప్తి, గర్వం కనిపిస్తుంది తమ జీవితాలగురించి.

అమెరికా తిరిగి వచ్చాక నాకు అనిపించింది... మన కుటుంబాలు చిన్నవైనా, పిల్లల పెంపకం గురించి సతమతం అవుతున్నాం. డబ్బు ఉన్నా పెద్ద ఇల్లు, కారు లాంటి కోరికలు (wants) పెంచుకుని డబ్బు లేదని విచారిస్తున్నాం. అమెరికా డబ్బు, హోదాలుండి కూడా పెద్దవాళ్ళయి, ఎనభై ఏళ్ళ వయసు దాటాక మనకు మన అమ్మమ్మలకు, బామ్మలకు జీవితంలో ఉన్న సంతృప్తి ఉండదేమో!

–మూర్తి భావరాజు

## విషయసూచిక

| | |
|---|---|
| From the President | 3 |
| తిరుమల .......శ్రీనివాస్ ........ | 3 |
| మామాట.......... | 4 |
| నిర్దయ నాట్యము...... దూసి ధర్మారావు ....... | 5 |
| Sangeetha Murthy Trayam | 7 |
| మెఱపులు ..... వేమూరి వేంకట రామనాథం ..... | 8 |
| ఈశ్వర ......... వేమూరి వేంకట రామనాథం ..... | 13 |
| ఇరవయ్యవ శతాబ్దపు కవులు ..... కల్లూరి శ్యామల..... | 15 |
| విశ్వనాథ–నందమూరు–మెప్పుకోలు..... జి. గురునాథం .... | 18 |
| పీజా...... రామారావు పులవర్తి .... | 19 |
| Food for Thought....... Murty Bhavaraju ... | 20 |
| Parents! Parents! ...... P.S. Rao ... | 21 |
| తోకచుక్క ..... Comet .... Suprabha..... | 23 |
| అస్తిమితం ... దీవి సుబ్బారావు ... | 23 |
| అభియానం ...... గన్ను కృష్ణమూర్తి | 24 |
| పిల్లల పేర్లు ..... కొమరవోలు సరోజ .... | 26 |
| మై లాస్ట్ ట్రిప్ టు ది లైబ్రరీ ..... పి.వి.జి...... | 28 |
| ఈశ్వర ..... సుప్రభ ...... | 29 |
| The Lover ...... Bulusu Lakshman ...... | 30 |
| శ్రీకూర్మం ....... దూసి ధర్మారావు ..... | 30 |
| బెజవాడ గోపాలరెడ్డిగారి జ్ఞాపకాలు... | 31 |
| చూచితివా ఇది... రాపర్ల జనార్ధనరావు ... | 34 |
| Membership Application Form ...... | 36 |
| Matrimonials ..... | 37 |
| చెలికాని వలపు ...... సుప్రభ ... | 37 |

---

**Editorial Committee**

We are in the process of reorganizing this committee.

---

**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

---

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

---

We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

---

# నిర్మర్ద నాట్యము

--దూసి ధర్మారావు, Srikakulam, AP

యమునా వీచి మృదంగవాద్యముల్ మ్రోయన్ తీర గోపౌఘ హ
ర్ష మనోజ్ఞ ధ్వనితంబు గేయముగ, చంచత్ కాళియవ్యాళ భో
గ మహోరంగతలంబునన్ పటుగతిన్ కంజాక్షు నిర్మర్ద నా
ట్యము హృద్యాద్భుత భీమమై పరగ దివ్యశ్రేణి చూచెన్ దివిన్

నన్నయగారే అరణ్యపర్వ శేషం పూర్తి చేసి ఉంటే ఎలా ఉండేదో ఊహించుకుని, అదే శైలిలో తన రచన ప్రారంభించి, తిక్కనగారి శైలితో అనుసంధానిస్తూ ముగించి కృతకృత్యుడైన మహాకవి ఎఱ్ఱన. అంటే అరణ్య పర్వం రచనలో ఎఱ్ఱనగారి పేరుతో నన్నయ, తిక్కనల శైలే మనకు దర్శనమిస్తుంది. కాని హరివంశం ఎఱ్ఱనగారి స్వతంత్ర రచన. తన విలక్షణమైన కవితా ముద్రతో ఆంధ్ర భారతిని అలంకరించడం ఆయన హరివంశ రచనాధ్యేయం. అందుకే తదనంతరం మహాకవుల వర్ణనలు ప్రబంధ పరమేశుని గళంలో సరిగమలు నేర్చుకోవడం మనకు స్పష్టంగా వినిపిస్తుంది.

'హరివంశం'లోని 'కాళియమర్దనం' గొప్ప కవితావేశంతో వ్రాయబడిన సన్నివేశం. యమునా నదీ జలాలను విషమయం చేసి గోపగోపీ జనాలను బాధిస్తున్న కాళీయుని శిక్షించమని బలరాముడు శ్రీకృష్ణుని అర్థిస్తాడు. అప్పుడు 'సుదుర్వహ గర్వ ధుర్యతన్ గ్రాలెడు' కాళియుని పడగలమీదికి శ్రీకృష్ణుడు లంఘించి, 'విలోల పుచ్ఛమును' చేతపట్టి పడగల మీద నిర్మర్ద నాట్యం చేస్తాడు. ఆనాట్యాన్ని హృద్యంగా, ఒక నాట్య ప్రదర్శనగా వర్ణించే సందర్భంలోనిది పై పద్యం.

ఇదొక గొప్ప పద్య చిత్రం. ప్రతి తెలుగు వాడూ ఫ్రేమ్ (frame) కట్టించుకుని, ఈ నాట్య చిత్రంతో ఇంటిని అలంకరించి, మురిసి పోవలసినంత గొప్ప చలన నాట్య చిత్రం.

'యమునా వీచి మృదంగ వాద్యములు మ్రోయన్' యమునా నదిలోని తరంగాలు మృదంగ వాద్యాలు మ్రోగిస్తున్నవి. నాట్యం చేసేవారికి వాద్యకళాకారులు (ఆర్కెస్ట్రా) ఒక పక్కగా కూర్చోవడం సంప్రదాయం. ఈ ప్రదర్శనలో చుట్టూ లేచి పడుతున్న తరంగాలే కాదు మొత్తం యమునా నదిలోని తరంగాలన్నీ మృదంగాలు వాయిస్తూ ప్రళయ భీకరమైన లయ విన్యాసాన్ని సమకూరుస్తున్నవి. ఇక్కడ మృదంగ వాద్యములు అనే బహువచన ప్రయోగంతో ఒక్కొక్క తరంగమూ మృదంగమై కొన్ని కోట్ల మృదంగాల ధ్వని మనకు వినపడినట్టు ధ్వనింప చేసారు ఎఱ్ఱన. కాళీయుడు యమునా నదినిండా తన సంతానంతో వ్యాపించిన వాడు. ఆ కాళియ మర్దనంతో నది ఎంత కల్లోలితమౌతుంది? పర్వత ప్రమాణంలో ఎంత పెద్దకెరటాలు లేచి పడతాయి. వాటివలన ఎంత భీకరమైన శబ్దం ఉద్భవిస్తుంది? ఈ ఊహలతో మనం తరంగ మృదంగ వాద్యాలు వినాలి.

'తీర గోపౌఘ హర్ష మనోజ్ఞ ధ్వనితంబు గేయముగ' – తీరంలో బారులు తీరి హర్షాతిరేకంతో గోపికలు చేసే మనోజ్ఞమైన ధ్వని మనకు వినిపిస్తున్నది. ఆ మనోజ్ఞమైన ధ్వని ఈ నాట్యానికి గేయంగా నేపథ్యంలో నుండి వినవస్తున్నది. అంటే అది అనంతమైన గోపికల స్వరాల నేపథ్యబృందగీతం. ఇక్కడ 'గేయముగ' అనడంలో గొప్ప అందం. గేయం లయ ప్రధానమైన సాహిత్య ప్రక్రియ. లయవిన్యాసం ఆధారంగా సాగేది నాట్యం. గేయం అన్న పదంతో గొప్ప నేపథ్య గీతం (background song) వినిపించి నాట్యాన్ని అద్భుతంగా రక్తి కట్టించారు ఎఱ్ఱన. అంటే ( side curtain) యమునాతీరంలో వరుసగా నిలబడిన గోపికలు సంగీత ప్రధానమైన లయాన్వితమైన ఆనందాతిరేకంతో కూడిన మనోజ్ఞ గేయం ఆలపిస్తున్నారు. ఆ గేయం మృదంగ వాద్యాల లయ విన్యాసాలకు అనుగుణంగా సాగుతున్నది.

'చంచత్ కాళియ వ్యాళ భోగ మహోరంగతలం' ఇంక రంగస్థలం చూడండి. కాళీయుడి పడగల నన్నింటినీ ఏకం చేసి ఎఱ్ఱనగారు అద్భుతంగా నిర్మించిన మహోరంగస్థలం. ఇందులోని విశేషమంతా 'చంచత్' అనే విశేషణంలోనే ఉంది. ఏ నాట్య ప్రదర్శనమైనా కదలకుండా స్థిరంగా నిర్మించబడిన రంగస్థలం మీద జరగడం మనం ఎరుగుదుము. కాని ఈ నాట్యం కదులుతున్న పడగల రంగతలం మీత జరుగుతున్నది. అంటే లయకూ గీతానికీ అనుగుణంగా జరుగుతున్న నాట్యానికి అనుగుణంగా కదులుతున్న రంగస్థలం మనం ఎప్పుడైనా ఎక్కడైనా చూశామా? అటువంటి ఊహాతీతమైన రంగస్థలం మీద రమ్యంగా జరుగుతున్నది నిర్మర్ద నాట్యం. ఎంత సొగసు దాచుకుంది ఈ 'చంచత్'అనే చిన్న విశేషణం.

మరి ప్రేక్షకులో? ప్రదర్శన విజయవంతం కావాలంటే ప్రేక్షకులే గదా ముఖ్యం! ఆ ప్రేక్షకులు దేవతలట. ఎంతటి రసజ్ఞులైన ప్రేక్షకులని కూర్చో బెట్టారు ఎఱ్ఱనగారు. వాళ్ళు వరసలో కూర్చుని నాట్యం తిలకిస్తున్నారు. ఎక్కడినుండి? దివినుండి. అంటే చాలా మీది భాగం నుండి క్రింద యమునలో జరుగుతున్న నాట్యం దేవతలు చూస్తున్నారు. స్వర్గం బాల్కనీలో వరుస (శ్రేణులలో) లో కూర్చొని వారు విలాసంగా నాట్యాన్ని వినోదిస్తున్నారు.

ఈ కొస మెరుపుతో అంతవరకూ సాగిన ఊహ దేదీప్యమానంగా వెలిగింది. పరాకాష్ఠనందుకుంది. ఇప్పుడు పద్యం పద్యంలాగ లేదు. గొప్ప నాట్య ప్రదర్శనలాగా దర్శన మిచ్చింది. దివినుండి చూస్తున్న దివ్య శ్రేణితో పాటు ఆంధ్రదేశమంతా మహాకవి ఊహల ఉత్ప్రేక్షల నాట్యానికి పరవశించి పోయింది.

ఈ నాట్యం హృద్య, అద్భుత, భీమమైన నాట్యం. అందంగానూ అద్భుతంగానూ, భయంకరంగానూ జరిగింది. విలాసంగా దివినుండి చూస్తున్న దేవతలకు అందంగానూ, తీరం నుండి పాడుతూ చూస్తున్న గోపీ జనాలకు అద్భుతంగానూ, యమునలో తల్లడిల్లి పోతున్న కాళియుని సంతానానికి భయంకరంగానూ కనిపించింది. ఆ నాట్యం మనకు మూడు రకాలగానూ కనిపిస్తుంది. ఇది మహాకవి ప్రతిభ. ఈ నాట్యం చేస్తున్నది 'కంజాక్షుడు'. కోపంతో ఎఱ్ఱ బడిన కన్నులు గల శ్రీకృష్ణుడు.

ఈ ఒక పద్యంలోనే తనకు గల అపారమైన నాట్య, సంగీత శాస్త్రానుభవాలను గుమ్మరించి, ఆనాటి రంగస్థల సాంకేతిక విషయాల్ని కూడా తరతరాలకు చాటి చెప్పి, అపూర్వమైన కవితావేశాన్ని వెలార్చిన మహాకవి ఎఱ్ఱనగారు ఇంకా మన మధ్యనే జీవించి ఉండడంలో ఆశ్చర్యం ఏముంది?.....................

☆

*"Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa"*

**THE TELUGU FINE ARTS SOCIETY**
In cooperation with

**THE TELUGU CULTURAL CENTER**
Cordially invites you to celebrate

# *SANGEETHA MURTHY TRAYA DINOTSAVAM*

***in honor of Sarvasri Thyagaraja, Syama Sastri, and Muthuswamy Dikshitar***

**on Saturday, April 19, 1997, at 8.30 AM**

at Sampson G. Smith Intermediate School
1649 Amwell Road, Somerset, New Jersey 08873
Public telephone: (908) 873-9890

## Program

*8:30 AM - 9:00AM - Pooja by* ***Dr. M.K. Venugopal***
*9:00 AM - 10:30AM - Group Singing of Dikshitar's composition ("Vathapi" in Hamsadhwani ragam), Thyagaraja's Pancharatna Kirtanas,and Syama Sastri's Swarajathi ("Kamakshi" in Bhairavi ragam)*
*10:30 AM - 11:30AM - Veena Concert:* ***Kumari Indira Oruganti***
*Mridangam:* ***Chiranjeevi Ganesh Ramanarayanan***
*11:30 AM - 3:55PM - Individual Participation*
*3:55 PM - 4:00PM - Mangalam*

LUNCH FROM 12:00-1:00 PM IN TWO BATCHES BASED ON COLORED CARDS ISSUED TO THE ATTENDEES ON A FIRST COME-FIRST SERVED BASIS.

REGISTRATION DEAD LINE FOR PARTICIPANTS - APRIL 12, 1997

## ORDER OF PARTICIPANTS

This year, based on last year's opinion poll, a new procedure will be used to determine the order of participants who have registered by the **April 12, 1997 deadline.** At 10:30 AM, on the day of the program, six names at a time will be drawn (at the end of each third participant) to determine the order. As many participants as possible will be accommodated until 3:45 PM only. **Only one Kriti of the Trinity** for **not more than 5 minute** duration **(for both groups and individuals)** should be presented without swarakalpana or alaapana. Your cooperation for smooth running of this new procedure is very well appreciated.

**For information, please call: Bharathi Bhavaraju (908) 334-4586; Jyothi Rao (718) 886-4647; Lakshmi Kalluri (908) 390-9123; Madhavi Polepalli (908) 264-7422; Manu Das (908) 463-8832; Nirmala Kocherlakota (908) 302-1063; Prabha Raghunath (908) 463-0876; Rathna Kasinadhuni (908) 739-1925; Vijaya Chalikonda (908) 873-3773.**

*Directions:* **1.** Route 1 N or 1 S to Route 287 N*: **2.** NJTP, Exit 10 to Route 287 N*: **3.** GSP South, Exit 130 to Route 1 S. to Route 287 North.* **4.** BQE 278 W.-Verrazano-Narrows Bridge -Route 440 S- Outerbridge Crossing -287 North.*
***Route 287 N. or S.** to Route 527 S. (Exit 6, Easton Avenue) towards New Brunswick-2nd TL-right onto Cedars Lane-3rd light left onto Amwell Road. After 1st light, find school on left within 1/8 mile.
**Route 18 N.** to George St, Easton Avenue exit-1st T.L.-left onto Franklin Blvd.-3rd T.L.-right onto Hamilton St. After 3rd TL ( it becomes Amwell Road) find school on the right within 1/4 mile.
**Route 27 N. or S.**, turn into Franklin Blvd. towards Somerset Business District. At 1st T.L.-left onto Hamilton St. After three lights (it becomes Amwell Road) find school on the right within 1/4 mile.



SRI TYAGARAJA
(By S. Rajam, Musician-Artist)

### ముఖారి – రూపకం – త్యాగరాజు

ప. ఎంతని నే వర్ణింతును శబరీ భాగ్య ||మెం||

అ. దాంతులు వరకాంతలు జగమంత నిండియుండగ ||ఎంత||

చ. కనులార సేవించి, కమ్మని ఫలముల నొసగి
తనువు పులకరింప పాద యుగళములకు మ్రొక్కి
ఇనకులపతి సముఖంబున పునరావృత్తి రహితపద
మును పొందిన త్యాగరాజ నుతురాలి పుణ్యమును ||ఎంత||



TALAPRASTARA SYAMA SASTRI
(By S. Rajam, Musician-Artist)

### వరాళి – ఆది – శ్యామశాస్త్రి

ప. కరుణ జూడవమ్మ వినవమ్మ శ్రితజన కల్పవల్లి మాతల్లి ||క||

అ. మరకతాంగి పంచనదేశురాణి
మధురవాణి ధర్మ సంవర్ధని ||క||

చ. ఉదారముగను అవతారమెత్తి జగమును
సుధాకరునివలె రంజింప జేయు నీ
పదాంబుజము నమ్మి సదా భజించు
శ్యామకృష్ణుడు చేసిన భాగ్యమే ||క||

### ఈశమనోహరి – తిశ్రజాతి ఏకతాళము – ముత్తుస్వామి దీక్షితార్

ప. శ్రీ గణనాథం భజరే। చిత్త పరాశక్తియుతం ||శ్రీ||

అ. నాగయజ్ఞ సూత్రధరం। నాదలయా నందకరం ||శ్రీ||

చ. ఆగమాది సన్నుతం। అఖిలదేవ పూజితం
యోగశాలి భావితం। భోగిశాయి సేవితం
రాగద్వేషాదిరహిత। రమణీయ హృదయ ముదితం
శ్రీ గురుగుహ సమ్ముదితం। చిన్మూల కమలస్థితం ||శ్రీ||



(By S. Rajam, Musician-Artist) SRI MUTHUSWAMI DIKSHITAR

# మెఱపులు : అవరోధక శక్తులు

– వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఈ వ్యాసానికి పూర్తి శీర్షిక "భారతదేశములో శాంతి సౌభాగ్యాలకు మూలావరోధక శక్తులు." ఇక్కడ ప్రస్తావించినది మూలశక్తులను గుఱించి కాని పెట్టుబడిలేమిని గూర్చి, యాంత్రిక సమస్యలను గుఱించికాదు. ఈ చర్చలో ఆర్థికాభివృద్ధి గుప్తంగానో, ఒక్కొక్కతావులో ప్రస్ఫుటంగానో తొంగిచూస్తూనే ఉంటుంది, కాని వ్యాసం కేంద్రీకరణ దాని మీద కాదు. అది శాంతిపైన, సౌభాగ్యంపైన. ఈ రెంటికి – ముఖ్యంగా రెండవదానికి – ఆర్థికోన్నతి ఒక ముఖ్యదోహదం కనుక ఆ అంశం మన వివరణలలో మఱచిపో వీలుపడదు.

ఇక్కడ పేర్కొనబడే అడ్డంకులు శక్తిమంతమైనవి; సులభంగా తొలగించటానికి వీలులేనివి. వీటిని గుఱించిన కొన్ని విశాలసత్యాలను ఉపోద్ఘాతప్రాయంగా తెలిసికొందాం.

ఈ అవరోధాల కారణంగా, ఇవి తేలికగా తుడిచివేయ వీలులేని కారణంగా, ఇక భారతదేశానికి శాంతికాని సౌభాగ్యంకాని దక్కవన్న సూచన యీవ్యాసం ఉద్దేశ్యంకానేకాదు. అదికేవలం నిరాశాదృక్కోణం అవుతుంది. సమస్య ఇంత గడ్డు అయినపుడు ఆ అవరోధకశక్తుల కోఱలనుండి తప్పించుకునే ప్రయత్నం మరింతగా, నిశితంగా, దృఢసంకల్పంతో, చేయవలసి ఉన్నది. ఆ శక్తులన్నింటిని వేరులంట పెనకివేయటం అసాధ్యం కావచ్చును; కాని వాటి దైనందిన ప్రభావాన్ని దుర్బలంచేసే సన్నాహం, ప్రయత్నం మనమందఱము చేయవలసి ఉంటుంది. ఈ భావం నొక్కి చెప్పటమే యీవ్యాసంయొక్క ముఖ్య–ఉద్దేశ్యము.

ఈ అవరోధాలనెదుర్కొనే సందర్భంలో మఱొకవిషయం గ్రహించవలసినది ఉన్నది. చాలవఱకు అవి మొదలంట నఱికివేయటం సాధ్యంకాదు, కాని వాటి చెడుప్రభావంయొక్క తీవ్రతను బాగా తగ్గించే ప్రయత్నం మాత్రమే మనకు సాధ్యమయిన ఉపాయం. ఈ ఉపాయ నిర్వహణలో మనం తలపోయని క్రొత్తసమస్యలు రేకెత్తవచ్చును. ఇవి ఎదుర్కొనవలసిన ఆవశ్యకత క్రొత్తగా ఏర్పడుతుంది. ఒక చిన్న ఉదాహరణ – కేవలం ఈ విషయం సుగతం చేయటానికి. వెనుకబడ్డ కులాల ఉన్నతికోసం అప్రమత్తప్రయత్నం చేయటం శ్రేయస్కరమే, అయితే ఆ ప్రయత్నంలో కల్పించిన చట్టాలు, నిబంధనలు అనుకొనని దుష్ఫలితాలకు కూడ దారితీయవచ్చును. ఇవి త్రుంచివేసి అసలు ధ్యేయంమీద కేంద్రీకరించటానికి పునఃప్రయత్నం చేయాలి.

ఈ వ్యాసంలో స్పృశించబడిన అవరోధక పరిస్థితులు భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించేముందుగాని,

ఆనాడుకాని, భౌతికంగా లేకపోలేదు. కాని వాటి దుష్ప్రభావశక్తి చాల నీరసంగా ఉండేది. మనం స్వాతంత్ర్యం చేజిక్కించుకొన్న మార్గమే సాత్వికమైనది; తామసం ఇక్కడ అక్కడ ప్రదర్శితమయినా మహాత్ముని (ఉపవాసాల) పుణ్యమా అని అది తిరిగి సత్వగుణంలోకి నలిగిపోయేది. ఉన్న (ఉండక తప్పని) భేద పరిస్థితులు అభ్యున్నతి–ప్రయత్నాలకు అవరోధం కల్గించటం బదులు, వాటి సమన్వయాకరణంలో ఎంతో నైపుణ్యం గోచరమయ్యేది. వైవిధ్యంలో ఏకకంఠం, ఏకధ్యేయం, ఏకపాదంగా జనం (మన పూర్వీకులు) ప్రవర్తించారాదినాలలో. ఏళ్ళు మళ్ళిన కొలది ఆ సౌందర్యం భారత జీవితపథంలో లోపించడొడగింది. కారణం అనేక విధాలుగా పరిశోధించి నిర్ణయానికో అప–నిర్ణయానికో రావచ్చును. కాని ఒక అగాధసత్యం బైటపడింది. మన శాంతి సౌభాగ్య సిద్ధికి అంతరాయం అనుక్షణము కలిగించే ప్రబలశక్తులు కొన్ని సంఘం గుండెలో గ్రుచ్చుకొని ఉన్నాయి, అని. ఇవి మన విశ్లేషణ పరిధినుండి (కావలెనని) తప్పించినా, వాటి ఉనికిమాత్రం అదృశ్యంకాదు, వాటిప్రభావము వాస్తవం కాకపోదు.

వెనుకటికి నేటికి ఈ అవరోధక శక్తుల స్వరూపంలో ఒక స్ఫుటమైన భేదం ఉన్నది. ఈనాడు ఆశక్తులకు పటుత్వం, ఆపాదితమైన ఆవశ్యకత ఆనాటికన్న ఎంతో అధికంగా ఉన్నాయి. ముఖ్యకారణం అప్పుడు మనలో ఎవరికీ అధికారం, స్వలాభం పెంపొందించుకునే అవకాశం, దృష్టి ఉండేవికాదు. మరులను వెళ్ళగొట్టి మనదేశం మన చేతులలోనికి దక్కించుకొనటమే ఆనాటి ఆత్రత. కాని స్వాతంత్ర్యం చవిచూసినకొలది, భౌతిక లాభాలకు తావుగల ఎన్నో సందులు గొందులు అందటికి కంటబడినాయి. కొందఱు ఆ త్రోవలలో సంచరించి ధనాధిపతులు కావటం, పలుకుబడి పెరిగినవారు కావటం, పదవీ ప్రయోజనాలు అనుభవించటం, ప్రజాబాహుళ్యం చూచింది. ఏ గొడుగు అలవి అయితే అది పట్టుకు ముందంజవేయటం మొదలయింది. ఈ చైతన్యం(!) లో భౌతికంగా ఎప్పుడు ఉన్న పరిస్థితులకు కోఱలు వచ్చినాయి. సమయానుకూలంగా అవి విషపూరితం అవుతున్నాయి.

1. ఇక ఈ అవరోధకశక్తులను పరికించుదాం. మొదటగా చెప్పవలసినది: మనదేశంలో రెండు ప్రధానమయిన మతాలు ఉన్నాయి–హిందూమతము, ఇస్లాం. (సిక్కు, జైన, బౌద్ధ, క్రిస్టియన్, జ్యూ మొదలయిన మతాలను నేను మఱచిపోలేదు.) ముస్లింల శాతం సుమారు....., హిందువులు......శాతం. కేవలం సంఖ్యాబలమే రాజ్యపాలనార్హతకు దేశంలోని వసతులకు త్రాసు అయితే, ఇది హిందూరాజ్యంగా నిర్ణయించబడి ఉండవలసింది. కాని అలాకాక, ఇది మతవిహితమైన రాజ్యంగా ప్రకటించాము 1947లో. మన రాజ్యాంగ చట్టప్రకారం ఏమతానికి మతంగా స్థానంచూపలేదు. ప్రతి వ్యక్తి భారతీయుడు అన్న ఒకేసూత్రంమీద మనదేశం నిర్మించబడింది.

అయితే ఒకటి రెండు చిక్కులు పొడసూపినాయి క్రమంగా. పైవిధంగా మనం–ముఖ్యంగా రాజ్యాంగ పరిపక్వత గలవారు, కోరేవారు–మతేతరదృష్టిలో మన వ్యవహారాలను దైనందిన జీవనక్రమమును సదరిద్దుకుందామని అనుకున్న మనదేశానికి స్వాతంత్ర్యం అఖండ భారతక్షోణిని ఖండించడంతో వచ్చినదన్న చారిత్రక సత్యం జనసామాన్యం మఱచిపోవటం అవాస్తవికంగా పరిణమించింది. ప్రక్కన "మేము మీకన్న మేలు" అని భీష్మించి విడిపోయిన పాకిస్తాన్‌లోకన్న మన దృక్పథం ఎలా ఉన్నా, ఎంత సార్వజనీకంగా ఉన్నా, అది తృణీకరించే మొదళ్ళలోనుండి గదా మనదేశం స్వతంత్రమయింది. ముస్లింలు అధిక సంఖ్యాకులున్న రాష్ట్రాలు పాకిస్తాన్‌లోకి వెళ్ళినవికాని, వారే కారణంగా ఏసూత్రంమీద వాదించి జయించి విడిపోయినారో, అది మిగిలిన భారతదేశంలోని ముస్లింలకు, వారిగుంపులకు, ఊళ్ళకు కూడ వర్తిస్తుంది గదా. ఇలా అని నేను వాదించటంలేదు. ఈవిధమైన తర్కానికి – కుతర్కమైనా – చోటు ఉన్నది. ఇండియా యొక్క రాజ్యాంగవిధానాలు 1947నుండి, పాకిస్తాన్ విడిపోయినా, వారిసూత్రం మనకు అంగీకారంకాదు, మనదేశంలో నివసించే వ్యక్తులందఱు–వారిమతాలు ఏవి అయినా–భారతీయులే, వారిమతం రాజకీయంగా మనకు ముఖ్యంకాదు, అన్న ధ్యేయాలమీద కేంద్రీకరించబడినాయి.

ఈ పరిస్థితిలోనే ఒక సహజమైన వైరుధ్యం ఉంది. అది క్రమంగా పైకి పొంగి కొట్లాటలకు, కల్లోలాలకు దారితీస్తున్నది. బొంబాయి నగరంలో ఇటీవల జరిగిన దౌర్జన్యాలు, బాబ్రీ మసీదుకు జరిగిన అన్యాయం, అయోధ్యలోని శ్రీరామచంద్రుని జన్మస్థలంగూర్చిన ఆందోళన–మనదేశంలో శాంతి సౌభాగ్యసిద్ధికి ఎంత వ్యతిరేకమైన సంఘటనలో, ప్రజాప్రవర్తనలో, నేను చెప్పనక్కరలేదు.

సూక్ష్మంగా రెండు మూడు వివరాలు పరిశీలించుదాం. దేశీయులందఱకు ఒకే పౌరచట్టం ఉండవలెగదా, మఱి ముస్లింలు తమ మత సంబంధమైన చట్టం

వేఱుగా ఉండవలెననవచ్చును; తమకు వేఱే పాఠశాలలు కావలెనని కోరవచ్చును. అలాకాక సామాన్య పాఠశాలలోనికి వారు వెళ్ళినా, వారి ఉర్దూ పాఠ్యగ్రంధాలలో (భాషావిషయమైన వాటిలో) తమ మతానికి చెందిన ఇతిహాసాలే ఉంటాయిగదా; ఇది సహజం, హిందువుల పాఠ్యగ్రంధాలలో కృష్ణుడు, రాముడు, నలదమయంతులు, శివపార్వతులు ఉన్నట్లు. ఈ విధంగా రెండుపాయలుగా పిల్లల సంస్కృతి ప్రవహిస్తుంది. ఇది ఒకవిధంగా తప్పదు; ఒకవిధంగా సంస్కృతీ–ఐక్యం లేకపోవటం అన్న సమస్య దేశాన్ని బాధిస్తుంది.

మఱొక సంస్కృతీ విషయకమైన పరిస్థితిని గమనించండి. ముస్లింలలో అతి మూలసూత్రగాములు అన్న తెగ ఒకటి ప్రపంచంలో ఇక్కడ అక్కడ చెలరేగుతున్నదని అందఱకు విదితమేగదా. ఈ పదం 'ఫండమెంటలిస్ట్స్' అన్న ఆంగ్లేయ పదానికి నేను కల్పించిన తెలుగు. ఈ తెగవారిని గుఱించి ప్రపంచమంతా–అంతేకాదు కొన్ని ముస్లిందేశాలలోనే–అపోహలు ఉన్నాయి. సూక్ష్మంగా చెప్పవలెనంటే వీరు తమమతానికి, తమ కొరాన్ గ్రంథం బోధించిన సూత్రాలకు, పటిష్ఠమైన విలువటిచ్చి, తమ జీవనపథకం ఆ ప్రకారంగానే నడుపుకోవాలని చూసేవారు అన్నమాట. ఇందులో తప్పేమీలేదు. వారి మతం వారు "తు చ" తప్పకుండా అనుసరించవలెనని అనుకుంటున్నారు. అయితే ఆ లెక్కన "రష్దీ" వంటి రచయితను ఎవరైనా చంపవచ్చును అన్నతాఖీదు ఆ మతకాంక్ష విపరీతంగా కలవారు గంభీరంగా తీసుకుంటారు. రాజకీయాలు మతసూత్రాలనుబట్టియే జరగవలెనని వాదిస్తారు. కొన్ని ముస్లిందేశాలలో దొంగిలించిన వాని చేతులు నఱికివేస్తారు. హిందూ మతస్థులలో బహుళశాతానికి తమ మతం గుఱించి ఇలాంటి అమిత–ఉత్సాహం, వినయంలేవు, ఏదో మధ్యమధ్య తిరుపతి వెడతారు, ఎప్పుడైనా సత్యనారాయణవ్రతం చేస్తారు.

ఏ మత ప్రవర్తన మంచిది అన్నప్రశ్న నేను లేపటంలేదు. అది చర్చించే సామర్థ్యం నాకులేదు, అవసరం కూడ లేదు ఈ వ్యాస పరిధిలో. నేను చిత్రించదలచిన అంశం ఒకటే: హిందూ, ముస్లిం మతములను అనుసరించేవారికి వివిధమైన మతాభిమానం, మతానికి రాజకీయ దైనందిన జీవితంమీద ఉండవలసిన ప్రభావం గుఱించిన ఆలోచన, ఉన్నాయి, అని. ఇవి బహుశః తొలగవు. అవి తొలగించే అవసరంలేదు. కాని వాటివలన దేశానికి శాంతి సౌభాగ్యాలకు ఎలా అంతరాయం కలుగుతున్నదో, ఇరుతెగలవారు – నూటికినూరుగా –ఎలా ఏకముఖంగా రాజకీయ రథం నడపలేకపోతున్నారో, మాత్రం సూచిస్తున్నాను.

నా ఉపోద్ఘాతవాక్యాలలో వ్రాసినట్లు ఈ అవరోధకశక్తిని అదృశ్యం చేయటం మనతరంకాదు; కాని దాని దుష్ప్రచారం మాత్రం అదుపులోపెట్టాలి. మఱొకనీతి, ఆ అదుపు పథకంలో క్రొత్తసమస్యలు రేకెత్తుతాయి. అవి రేగనట్లు, రేగినట్లయితే త్వరితగతిలో ఫలవంతంగా పరిష్కరించేట్లు, మన కౌశల్యం చివురించాలి.

2. రెండవ అవరోధం అధిక సంఖ్యాకులయిన హిందువులలో అనేకకులాలు ఉండటం. (ముస్లింలలో షియా, సున్నీ, క్రిస్టియన్లలో ప్రొటెస్టెంటు, కాథొలిక్ మొ॥ వర్గాలు ఉన్నాయికాని, ప్రజలను దారుణంగా విభజించే మహిమ వాటికి అంతగా లేదని చెప్పాలి, ఏ ఉత్తర ఐర్లాండు వంటి చిన్ని ఉదాహరణలనో తప్పిస్తే.) అనాదిగా చాతుర్వర్ణాలు సంఘంలో విధినిర్వహణ సౌకర్యంకోసం ఏర్పడినవని పెద్దలు చెపతారు. క్రమంగా ఒక కులానికి నిర్ధారితమైన పాండిత్య విధినిర్వహణలు ఆ కులజులలో లేకపోయినా, కులం పట్టింపులేకుండా ఎల్లరు ఎల్లపనులను చేసే పరిస్థితులు ఏర్పడినా, కులాల సరిహద్దులు మాత్రం మెడకు చుట్టుకొన్న బండరాళ్ళవలె స్థిరమయి నిల్చినాయి. సంఘము పునాదులలో ఒకటైన వివాహవ్యవస్థ ఈ కులాల మేకు బందీకి బానిస అయింది. అంత:కుల వివాహాలు అక్కడక్కడ ఉన్నా సగటు హిందువుని మనస్సులో– బహిరంగోపన్యాసాలనటుంచి – ఈ కులగ్రాహ్యత లోతు పునాదుల వృక్షంలాగా నిల్చి ఉన్నది. ఈ పరిస్థితి కేవలం వ్యక్తిగత జీవనపథంమీద ప్రభావం చూపితే సంఘానికి కలిగే అప్రయోజనం ఒకవిధంగా ఉంటుంది. కాని అది మన అభివృద్ధిపరంగాను, రాజకీయవ్యవస్థాపరంగాను గాఢమైన దుష్ప్రభావం గల్గియుండ మొదలయింది.

కొన్ని సుపరిచితమైన ఉదాహరణలు దీసికొందాం. కొన్నికులాలవారు దశాబ్దాలుగా అణగత్రొక్కపడినట్లు దేశంలో అలజడి బయలుదేరింది. (గాంధీగారు పేరుపెట్టిన హరిజనులు దీనికి ముఖ్య తార్కాణం.) వెనుకబడ్డ కులాలకు ప్రత్యేకమైన వసతులు, అనుకూల్యాలు కల్పించవలెనన్న వాదం సకారణంగా చెలరేగింది. స్వాతంత్ర్యం వచ్చిన పిదప అలాటివారికి పాఠశాలలలోను, ఉద్యోగాలలోను పదిహేను సంవత్సరాలపాటు ప్రత్యేక పక్షపాతం చూపవలెనన్న చట్టనిబంధన చేయబడ్డది.

ఇక ఆచరణకు వద్దాము. ఆ నిబంధన ఎప్పటికప్పుడు పొడిగించవలసి వచ్చింది. కారణాలు రెండు: ఉద్దేశించిన ఫలితం ఇంకాకల్గలేదు; అందుబాటులో ఉన్న అనుకూల్యానికి చిరస్థాయిత్వం కల్గించటం రాజకీయంగా ఒక సహజ పరిణామమే. క్రమంగా వెనుకబడ్డ తరగతుల వైశాల్యం–నిర్వచనం–పెరిగినాయి. పాఠశాలలో వారి ప్రవేశానికి అర్హతస్థాయి దింపబడింది. ప్రభుత్వ ఉద్యోగాలలో వారి శాతం నిర్ణయించబడింది–ప్రవేశానికే కాదు, తరువాతి ఉన్నతిపథంలో కూడ. పైపదవికి అర్హుడైన వెనుక–కులంవాడు సమయానికి లేకపోతే, పైస్థానం ఖాళీగా ఉంచుతున్నారు.

ఈ విధంగా ఫలానా కులాలకు చెందటమన్నది మిగత పరీక్షలకన్న బలవంతమైన విషయమయింది. కులాల మధ్యనున్న భేదాలు క్రమంగా నీరసించి హిందువులందఱు ఒకేకులంగా బ్రదికే రోజు నానాటికి దూరమవుతోంది.

ఇది రాజకీయ రంగంలో ఇంకా విస్పష్టంగా గోచరమవుతున్నది. ఎన్నికలలో టిక్కెట్టు అందటం దగ్గఱనుండి, మంత్రిపదవుల పంపకం వఱకు కులానికున్న బలం అమోఘంగా పెరిగింది. ఒకవ్యక్తి గుణగణాలు కాని, విద్యాప్రపత్తి కాని, సంఘ సేవాచరిత్రగాని, అంత ముఖ్యంకాదు; ఒకవిధంగా గెల్వకల్గినవాడినే నిలబెట్టవలెగదా, ఆ గెలుపు కులబలంమీద ఆధారపడినప్పుడు అది దృష్టిలో పెట్టుకొనియే సభ్యత్వానికి నిలబెట్టాలి. ఇది వాస్తవిక ప్రపంచసూత్రం.

నేను హైదరాబాదుకు ఏడాదికొకసారి వెళ్ళినప్పుడల్లా మిత్రులు–విశ్వవిద్యాలయ–ఉపాధ్యాయులు, రిటైరైన ప్రొఫెసర్లు–అనేక ప్రసక్తులలో అంటూ ఉంటారు, "ఈ మారు వైస్‌ఛాన్సెలర్ గడి కమ్మవారిది (లేదా, రెడ్డిది, లేదా వెనుకపడిన తరగతివానిది, లేదా బాగా వెనుకపడిన తరగతివానిది). అంతేకాని ఆ విశ్వవిద్యాలయ–ఉన్నత పదవికి తగిన పాండితీ–శీలప్రకర్షను గుఱించి నిర్ణేతలు పట్టించుకొంటున్నట్లు వారిమాటలు ధ్వనించవు.

మనదేశంలో కులానికి గల స్థానం, బలం, ప్రభావం అందులో బ్రదుకుతున్నవారికి కాని తెలియదు. సాంకేతిక విజ్ఞానప్రాయంగా ఆలోచిస్తే, క్రిందివారిని పైకి తీసికొనివచ్చే వసతులు ఆర్థికప్రమాణాల మీద ఆధారపడి ఉండాలికాని, కులంమీద కాదు; కాని యీ తార్కికసత్యం మనదేశపు వాస్తవికతలలో అంతగా పనిచేయదు. అలాంటి దృక్కోణం వైపు ప్రజలను మళ్ళించవలసిన అవసరం ఎంతగా ఉన్నదో, అంతగా అది వ్యర్థంగా తోస్తుంది పదవులనుభవిస్తున్న రాజకీయ నాయకులకు. (ఈ మధ్య "కాపు"వారిని ప్రత్యేకిస్తూ ఆవర్గం బలవత్తరం కావాలని దేశంలో ఒక ఉద్యమం బయలుదేరింది.)

ఈ కులం సమస్యను సరిదిద్దవలెనన్న ఆసక్తి, సమంజసత్వం ప్రజలలో వృద్ధికానిదే అదితొలగదు. ఆరంగంలో ఆచరణలో ఉన్న ప్రక్రియలు వాంఛిత ఫలితాలను తెస్తున్నావా, లేక–అవి లేకపోగా–క్రొత్త క్లిష్టతలను ప్రేరేపిస్తున్నవా, అని దీర్ఘంగా ఆలోచించాలి, అవలంబిస్తున్న పరిష్కారమార్గాలు, చట్టాలు, దేశ శ్రేయస్సు అన్న సమగ్ర ధ్యేయానికి దోహదం ఇస్తున్నాయా, లేక దానిని కించపఱుస్తున్నాయా, అని విచారించాలి. దేశ శ్రేయస్సుకు శాశ్వత వైరుధ్యం పెంపొందిస్తున్న ఆచరణ ప్రక్రియలను తగురీతిని మార్చటమో, ఉపసంహరించుకొనటమో, హితకరమైన విధానం. ఇది సంపూర్ణంగా గ్రహించనంతకాలం, గ్రహించినా ఆ నీతిని ఆచరణలో

పెట్టలేనంతకాలం, మన దేశపు శాంతిసౌభాగ్యాలకు "కులం" ఒక మూలావరోధకశక్తిగా మనం గమనించాలి.

3. మూడవ అవరోధక శక్తి భాషావైవిధ్యం. ఇది యెంత సున్నితంగా ప్రభావవంతమవుతుందో గమనించుదాం. ఇండియాలో అందఱకు అర్థమయ్యే-అందఱు మాట్లాడే – భాష ఒక్కటి లేదు. హిందీని జాతీయభాషగా చేశారు; బహుళ శాతం ఆభాష మాట్లాడుతారు కాబట్టి అది ఏకభాషాసృష్టిలో సరియైన అడుగులాగా మనం పరిగణించవచ్చును. పరిపాలనలో ఇంగ్లీషు ఉపయోగంలో ఉన్నది; విద్యాలయాలలో కూడ. అయితే విద్యాలయాలకు వెళ్ళనివారికి, పల్లెటూళ్ళవారికి ఇంగ్లీషు స్వాధీనంలో ఉండదు.

దేశంలో సుమారు 15 పెద్దభాషలు ఉండటంవల్ల, ఇంగ్లీషు హిందీలు ఎంతగా సామాన్యభాషలుగా చెల్లినా, అవి రానివారికే కాక వచ్చినవారికి కూడ ఎదుటివాడు నోరువిప్పగానే "మనవాడా, మఱొకడా" అన్నభావం మనస్సులో తటాలున రేకెత్తితుంది. ఎంత నాగరికుడైనా యీ భావానికి ఏకాంతగానైనా లోనుకాక తప్పదు. దీని ఫలితంగా కొందఱిమధ్య ఆప్యాయత పెరుగుతుంది, మఱికొందఱిని పరాయివాళ్ళుగా ఎంచే దురదృష్టం సంభవిస్తుంది. కొన్ని భాషల తెగలమీద-క్రమంగా వాటికి చెందిన ప్రదేశాలమీద-ప్రత్యేకమైన మనోభావనలు చెలరేగుతాయి. ".... భాష డబ్బాలో రాళ్ళువేసి ఆడించినట్లు ఉంటుంది " అన్న హాస్యోక్తి మీరు వినే ఉంటారు. "అబ్బో... వాళ్ళను నమ్మరాదు, బలే కిలాడిపరులు" అన్న చలోక్తులు కూడ మనం వింటూ ఉంటాము. చిత్రమేమంటే నీ తెగ నా తెగను గుఱించి అలా అనుకుంటే నా తెగ నీ తెగను గుఱించి అలాగే అనుకుంటుంది.

ఈ భాషావైవిధ్యం వల్ల ఎన్ని అనర్థాలు, మనం అనుకొననివిధంగా, సంభవిస్తాయో, తన భాషవారిని దగ్గఱ చేర్చుకొనుట, ముఖ్యంగా కార్యదర్శులుగా, చాల సాధారణమైన ఆచరణగదా. వీరిచుట్టూ ఆ భాషవారు, రాష్ట్రంవారు చేరటం అధికారుల చెవికొఱకటం క్రమంగా తటస్థమవుతాయి. పైవారికి-ముఖ్యంగా మంత్రులకు-స్వభాష మాత్రమే బాగా వచ్చిన పరిస్థితిలో ఈ నాటకానికి అంగీకరించదగిన కారణం స్ఫుటంగా కనపడుతుంది. మఱొక ప్రభావ-ఉదాహరణ: బీహార్‌లో- ఏ కేంద్రప్రభుత్వ సంస్థలోనో-దక్షిణదేశపు భాషయేదో మాట్లడేవాడు కనపడగానే, "ఇతడు పరాయివాడు, మనమధ్య ఇతడెందుకు" అన్న దురాలోచన కొందఱిలో చుల్కనగా స్వయంప్రేరితమవుతుంది. అతనికి ఉద్వాసన చెప్పటానికి ఏదోకారణం కనిపెడతారు. మాటవరుసకు "బీహారు" అన్నానే కాని, అది ఆంధ్ర కావచ్చును, బెంగళూరు కావచ్చును. కొన్ని దక్షిణరాష్ట్రాలలో పరాయి రాష్ట్రీయులను-భాషకారణంగానే గదా అలా పరిగణింపబడుతారు-తఱిమివేయవలెనన్న అలజడి మధ్యమధ్య మనం వినలేదా.

దాదాపు ఏకభాషగల ఇంగ్లండు, జర్మనీ, ఫ్రాన్సు, అమెరికాలలో భాషావైవిధ్యం ప్రజలలో భావవిభజనకు త్రోవనీయదు. (కెనడా ఒక భిన్న-ఉదాహరణ.) పెద్దదేశం అవటమే గాక-ఆస్ట్రేలియా లేదా- మనది బహుభాషాయుతమయిన దేశం కాబట్టి సామరస్యానికి ఒక అవరోధం కల్గుతున్నది. దీనికి విరుగుడు-ఒక్కమాటలో చెప్పవలెనంటే-ఆ వైవిధ్యానికి అభివృద్ధి మార్గాలతోగల లంకెను తెగగొట్టాలి. ఇది చెప్పటం తేలికేకాని, ఆచరణలో అంత సులభసాధ్యం కాదు.

మఱికొన్ని సమస్యలు ఎలా తటస్థమవుతవో చూడండి. దక్షిణ రాష్ట్రాలలో పిల్లలు మూడు భాషలు నేర్చుకోవాలి-ఇంగ్లీషు, హిందీ, మాతృభాష. సరిహద్దు జిల్లాలలో నివసించేవారు బహుశః మఱొక భాషకూడ నేర్చుకొనవలసి ఉంటుందేమో. హిందీ ప్రాంతీయులకన్న వీరు భాషలమీద వ్యయించేసే పాఠశాలాసమయం, యీవిధంగా, ఎక్కువ అవుతుంది. ఉద్యోగానికి మఱొక ప్రాంతానికి వెడితే, అక్కడ స్థానిక భాషవేఱు అయితే, అందులో కూడ కొలదిగానైనా ప్రవేశం కలిగించుకోవాలి.

కొన్ని ప్రాంతాల ప్రజకు మఱొక ఇబ్బంది ఎదురవుతుంది. ఈ రోజులలో మాతృభాషలో చదువు నేర్చుకొనటం మీద ఎక్కువ మోజు ఉన్నది గదా. రాజకీయంగా దీనికి బలంకూడ ఉన్నది. విద్యార్థులు ఎం.ఏ. శ్రేణికి వచ్చినప్పుడు, అనేక ప్రదేశాలలో, వారు ఇంగ్లీషులోకి మారవలసివస్తుంది, లేదా వారి మాతృభాషలోనే పై చదువులు కూడ చదువుకొనవలసి వస్తుంది. వారికి ఇంగ్లీషులో తప్ప-ఆ స్థాయిలో-మంచి పుస్తకాలు, మూలగ్రంధాలు, ఇటీవలి పరిశోధనా ఫలితాలు, అందుబాటులో ఉండవు. ఇవన్నీ తమ భాషలోకి తర్జుమా అవటం ఫలించని ఆశ. మాతృభాషలలో పుస్తకాలను సృష్టించే ప్రభుత్వ ప్రయత్నాలక్కడక్కడ విరివిగా జరిగినాయికాని, వాటి నికర ప్రయోజనం సంసారపక్షంగా ప్రాథమిక ప్రమాణంలో పుస్తకాలు కలిగించటం కాని, ఎం.ఏ., అంతకుమించిన ప్రమాణాలలో విజ్ఞానం అందచేయుటంకాదు. ఇది ఎవరినీ విమర్శించటం కాదు, అంతకన్న ఘనంగా పుస్తక ప్రచురణ ప్రతి మాతృభాషలోను జరగటం కష్టం. ముఖ్య కారణం చిన్న మార్కెటు. హిందీవంటి విశాలమైన దేశీయ మార్కెటు గల పరిస్థితి వేఱు.

పైన పేర్కొన్న ఇబ్బందులను సమన్వయపఱచి సూక్ష్మంగా తాత్పర్యం చెప్పవలెనంటే: భాషావైవిధ్యంవల్ల ప్రజాపారస్పర్యంలో వైవిధ్యం అసమంజసత్వం పెరుగుతాయి; కొందఱకు-బహుశః చాలమందికి-విజ్ఞానార్జనలో ఎక్కువశ్రమ అవసరం అవుతుంది; ప్రభుత్వవ్యయాలు అధికంగా కొన్ని వసతులను కల్పించటానికి నిర్దేశించవలసి ఉంటుంది; సాంఘికంగా, సాంస్కృతికంగా, తుదిని రాజకీయరంగంలో, "వీడు తెలుగువాడు, వాడు అరవవాడు, అతడు బీహారీ." అన్న దృక్కోణం చెలరేగుతుంది, "మన మందఱము ప్రప్రథమంగా భారతీయులం, ఆపైని భారతీయులం, తుదిని భారతీయులం" అన్న దృఢభావం నీరసిస్తుంది.

దేశం పెద్దదయితే అది వివిధ రాష్ట్రాలుగా విభజింపబడటం సహజం, పరిపాలనా సౌకర్యంకోసం అవశ్యం-అమెరికా ఒక ఉదాహరణ, అర్జెంటీనా మఱొకటి. రాష్ట్రాలమధ్య ఆర్థిక రాజకీయ వైవిధ్యాలు స్పర్థలు కొంతవఱకు ఉండవచ్చును గాని, భాషమూలంగా లేవు; భాష కారణంగా "వీడు ఇక్కడ వాడు, వాడు అక్కడవాడు" అన్న చూపు చెలరేగదు. భారతదేశంలో చాలవఱకు భాషాప్రయుక్త రాష్ట్రాలే కాబట్టి, వైవిధ్యం స్పర్థ, సులభంగా ప్రదర్శితమవుతాయి, ఇద్దఱి పెదవులు కదలగానే. మన శాంతిసౌభాగ్యాలకు గల-లేక క్రమంగా బలవత్తరమవుతున్న-మూలావరోధాలలో భాషావైవిధ్యం తనకుగా తానే స్థానం కూర్చుకుంటున్నది.

4. నాల్గవ అవరోధక శక్తి మన జనాభా. స్వాతంత్ర్య-ఆగమన సమయంలో ముప్పది మూడు కోట్ల దేవతలను తలపించే భారతీయుల సంఖ్య యీనాటికి సుమారు వెయ్యికోట్లకు పెరిగింది. ప్రపంచంలోని ప్రతి అయిదవవాడు చైనావాడు అన్నసూక్తిని మార్చవలసిన తరుణం వస్తోంది. జనాభాను మూలశక్తులలో దేనికి చేర్చానంటే, ఒకటి ఆ పరిస్థితినుండి తప్పించుకొనటం సులభంకాదు; రెండు దానివలన కలిగే ఇబ్బందులు చాల బాధాకరమైనవి.

ఇది విశదీకరించటంలో చిన్న మోతాదులో అర్థశాస్త్ర పరిజ్ఞానం అందుకోవలసి ఉంది. ప్రజల సంఖ్య విపరీతంగా ఉండి వారికి వలసిన ఉద్యోగాలు లేకపోతే, వ్యక్తియొక్క ఉత్పాదనశక్తి, ఫలం నీరసిస్తాయి. నిరుద్యోగం పెంపొందుతుంది. ఉత్పత్తి చేసిన మొత్తం ఎదుగుతున్న జనాభాతో భాగిస్తే సగటుకు అబ్బేది క్రమంగా సమస్యాప్రేరకంగా ఉంటుంది. ఒక్క సగటు గిట్టుబాటే కాదు; అన్నట్లు సగటులోని సాంకేతిక వైచిత్ర్యం ఒకటి గమనించండి, ఒక హాస్యోక్తి సాయంతో. వెనుకనొకడు అన్నాడట, నైజాంకు నాకు కలిసి సగటు ఆస్తి 50 కోట్లు అని. ఇది నిజమే, కాని అంతకుమించిన సగటు నైజం మఱొకటి ఉన్నది: వందకోట్లు ఆయనవి, నాదిసున్న, అని. ఈ రీతిగా మన సమగ్ర సౌభాగ్యం పెరిగినా, సగటు లెక్కలు కూడ తృప్తికరంగా కాగితాలమీద కనపడినా, దాని విభజనవ్యవస్థ ముఖ్యమైన అంశంగా మనం గ్రహించాలి. దేశం మొత్తంమీద లభ్యమయిన నిధిలో-విత్తంలో, రాబడిలో-ఎక్కువపాలు తక్కువ జనాభాపాలు అవుతోంది. ఈవిధంగా తక్కువ ఆదాయంవారు, బీదవారు కొల్లలుగా పెరుగుతున్నారు. పేదరికము గీత (పావర్టీ

లైను) కు క్రింద పడినవారి సంఖ్య ఇండియాలో ఎక్కువగా ఉన్నది, సంఖ్యగాను శాతంగాను. సాంఖ్యనైపుణ్యంతో దీనిని అటుఇటు జరిపినా, మూల దౌర్భాగ్యం నిర్వివాదం. ఈ వివరణకు ఎదురుమాట కొందఱు ఆర్థికవేత్తలు చెప్పగలరు. ఏమంటే దేశీయ-ఉత్పాదన బాగా పెంచితే సగటు పెరుగుతుంది; అది సరిగా పంచితే పంపకము స్వరూపం కోరినవిధంగా మారుతుంది, అని. ఈ రెండు వాక్యాలు నిజమే, ఆచరణలో వాస్తవిక పరిస్థితులలో నిజమైతే, ఈ "అయితే" అన్నది అతి బలవంతమయిన శబ్దం ప్రస్తుత సందర్భంలో.

చాలమంది జనులకు తగిన ఉద్యోగాలు లేవు అన్నది కూడ ఒకవిధంగా జనాభా కల్పించిన బాధలలో ఒకటి. ఇక్కడ కూడ, ఆర్థిక విధానాలు బహుళంగా ఉద్యోగ కల్పన చేయగల్గితే, సమస్య ఉండదు అని వాదించవచ్చును. ఈ వాదం మనకు తప్పనిసరియైన ఆశావాదానికి అద్దంకాని, ఆచరణలో ఎంతవఱకు అలా ఆర్థికవిజయం సాధించగలమో దీర్ఘంగా ఆలోచించ వలసి ఉంది.

ప్రజల సంఖ్య అదుపులేకుండా పెరిగినందువల్ల కల్గే సౌభాగ్య విఘాతాలు ఒకటి రెండు గమనించుదాం. దేశంలో ప్రజల పెరుగుదలకు సరియైన నిష్పత్తిలో ఇళ్ళ సంఖ్య, వసతి పెరగటంలేదు. క్రొత్తక్రొత్త యిళ్ళు లేస్తున్నా అవి భవనాల ఎత్తులో ఉంటున్నాయి; పేదరికంలో మునిగియున్న వారిని తలదాచుకోనీయగలవిగా లేవు. బొంబాయి నగరంలో కొలాబాలో నడవండి; ఒకప్రక్క "అంబర చుంబి" భవనాలు, మఱొకప్రక్క రోడ్డుప్రక్క గుడిసెలన్న పేరుకు కూడ అర్హతలేని చిల్లిబొంతల వరుసలు-నీటి వసతి లేదు, నిత్యకృత్యాలెలా తీర్చుకుంటారో ఆ భగవంతునికే తెలియాలి. పట్టణాలలో అద్దెయిళ్ళలో ఉండగల డబ్బు తాహతు ఉన్న వారు మాత్రం? గదికి ఎందరు ఉన్నారో, ప్రతి మిథునమునకు ఒక గది ఉన్నదో తమ ప్రణయానికి, ఆరోగ్యదృష్ట్యా వలసి వసతులు ఉన్నవో, ఆలోచించండి.

ఎన్నో ఇబ్బందులుండగా ఇళ్ళ సంగతి ఎందుకు ప్రధానంగా ప్రసక్తిలోనికి తెచ్చానంటే, దానికి, ప్రజల సుఖానికి, శాంతికి, పరస్పర సంబంధాలకు ఎంతో సన్నిహితమైన ప్రభావం ఉన్నది కనుక. ఇంటిలో భౌతికంగా సుఖంలేనివాడు బైట పనిలోను, బస్సులోను, ఇతరులతో సంభాషించటంలోను "అసుఖి" గానే ప్రవర్తిస్తాడు.

జనాభా బాహుళ్యంవల్ల కలిగే యింకొక విపత్తు గమనించండి. ఎన్నో నిరుపేద కుటుంబాలలో తమ చిన్న పిల్లల చేత కూలీ చేయించి ఏదోకొంతగా ధనార్జనకు వారు తోడయేట్లు చేసే దుష్పథం నాటుకుపోతుంది. గృహనిర్మాణం సందర్భంలో ఇది మనకు కళ్ళకు కట్టే చిత్రం. రాళ్ళుమోసేవారు, ఇసుక ఎత్తేవారు ఎంతమంది పదునెన్మిదియేండ్ల బాలబాలికలో చూడండి. భాగ్యవంతుల కుటుంబాలలో ఆ యేళ్ళ వరుసలో ఉన్నపిల్లలు పాఠశాలలకు వెడుతూ ఉంటారు. వీరికి ఆ అదృష్టంలేక – రాత్రి చదువుకొనే అవకాశాలు వెలితియై-తమ భావిజీవితమంతా అలాంటి చిన్నపనులలోనే, అల్పవేతనందక్కే వాటిలోనే గడపవలసి వస్తుంది. ఇంతేకాదు, ఇలాంటి "చౌక" కూలీల సాయంతో ఉత్పత్తి అయ్యే దుస్తులు మొదలయినవి "మా దేశాలకు దిగుమతి కాగూడదు," అని అభివృద్ధి చెందిన దేశాలు-అమెరికా వంటివి – పదేపదే ద్వైపాక్షిక సంభాషణలలోను, అంతర్జాతీయ-వాణిజ్య చర్చలలోను మ్రోగుతూ ఉండటం మనం చూస్తూనే ఉన్నాం. ఒకవిధంగా వారి వాదం-వారిదృష్టిలో-సబబైనదే. ఇక్కడ మనం అర్థం చేసికొనవలసినదేమంటే, మన సంఘ దుస్థితి యిలా ఉన్నది, అని. దీనికిమూలం "జనాభా."

వ్యాసవిస్తరభీతిచే మఱొక్క ఉపాంశం మాత్రం స్పృశిస్తాను, జనాభా సందర్భంలో. మనం చర్చించేది "చాలమంది" జనులు అన్న అర్థంలో కాదు, ఉండదగిన దానికన్న చాల ఎక్కువగా ఉన్నారు, అన్న భావంలో. ఈ ఉండదగిన సంఖ్యమీద భేదాభిప్రాయాలు ఉన్నా, ప్రస్తుతం భారతదేశంలో ఉన్న జనాభా కారణంగా మనం ఎదుర్కొనలేనివెన్నో సౌభాగ్య-అంతరాయాలు గల్గుతున్నవి అనే సత్యం సూచించటమే నా ఉద్దేశ్యం. అందుకు అనుగుణంగా, అమిత జనసంఖ్యకు నైతిక ప్రవర్తనకు సంబంధం ఉన్నదని నేను ఊహిస్తున్నాను, తార్కికంగాను వాస్తవప్రపంచ-అనుభవరీతిగాను. ఆశించే ఫలానికి చేతులు జాపేవారు ఎక్కువ అయినకొలది ఆచేతుల చేతలు రీతులు క్రమంగా నైతికేతరం కావటానికి ఆస్కారం ఉన్నది. కులము మొదలయిన మిగత పరిస్థితుల వాతావరణం ఈ రకమైన పారస్పర్యానికున్న తావును ద్విగుణీకరిస్తుంది. ఈ విషయం ఈ వ్యాసంలోని తుది అంశమైన "అవినీతి" సందర్భంలో కొంతగా చర్చించుదాం.

మనకున్న అవరోధక శక్తులలో అయిదవది కాశ్మీర్ సమస్య. ఇది రాజకీయదృష్ట్యా నిప్పుసెగవంటిది. దీనిని గుఱించి యేమివ్రాసినా అపార్థాలు కల్పించటానికి అవకాశం ఉన్నది. ఈ భయంతో ఈ అంశం ముట్టకుండా వదిలివేతునా అని చాల మథనపడి, చివరకు, ఎదుర్కొనవలసిన జాడ్యం ఎంత అసంతోషకరమైనదైనా, దానిని గుర్తించటం వివేకలక్షణమన్న విశ్వాసంతో ఈ క్రిందివ్రాతకు పూనుకుంటున్నాను.

తొలుదొల్తగా చెప్పవలసిన "షరా" ఒకటి ఉన్నది. కాశ్మీర్ మనదా కాదా అన్నవిషయం ఈ చర్చకు అనవసరం. కాశ్మీర్ ఇండియాలో ఒక రాష్ట్రము అన్న సోపానంమీద మనం ముందుకు సాగుదాం.

ఈ సమస్య మన సౌభాగ్యానికి ఎలా అవరోధకశక్తిగా బలం చేకూర్చుకున్నదో అన్నదే యిక్కడి చర్చనీయాంశం. అది క్రమంగా రూపొందుతున్న తీరు చూడండి. మన తప్పు కాకపోయినా, ప్రక్క దేశంవారి హుంకరింపుల వలన, వారి స్థలవిస్తరణ ప్రయత్నాలవల్ల, మన ప్రభుత్వం ఇరువది నాలుగు గంటలు మేల్కొని, రక్షణ మార్గాలు బలిష్ఠంగా కల్పించవలసి వస్తోంది. ఈ కారణంగా మన ప్రభుత్వ ధనాలు అత్యధికంగా రక్షణ (కాశ్మీర్ రక్షణ) కోసం వినియోగించవలసి వస్తోంది. (ఇలాగే పాకిస్తాన్‌లో కూ జరుగుతున్నది; అయితే అది మనకు ఉపశమనమా?) మన ప్రభుత్వం ఆర్థికరంగాలలోను సాంఘిక చైతన్యంకోసం ఎన్నోరీతుల పథకాలను పన్ని ఆచరణలో పెట్టవలసిన అవశ్యకత ఉన్నది. ఈనాటి ఆర్థిక సంస్కరణల సందర్భంలో కష్టనష్టాలకు దిగజారుతున్న ప్రజాశ్రేణుల సాంఘిక సంక్షేమం కోసం ఎన్నో రక్షక ప్రణాళికలు విజయవంతంగా నిర్వహించవలసి ఉన్నది. వీటికి పెట్టుబడులకోసం, సాలీనా నిర్వహణ కోసం ఎంతో ధనం కావలసి ఉన్నది. ఉన్న ధననిధులలో అత్యధిక భాగం దేశరక్షణ కోసం వ్యయం కావలసిన పరిస్థితి ఏర్పడితే, యీ యితర విధాలయిన అవసరాలను కుప్తీకరించవలసి ఉంటుంది. ఈ బాధ ఎన్నాళ్ళు ఉంటుందో తెలియదు. అందువలననే కాశ్మీర్ సమస్యను మూలశక్తులలో కలిపాను. ఇది 1947 లో లేదు; అప్పుడే దానికి పునాదులు పడినాయి.

అంతర్జాతీయ సంస్థలవారు తఱచుగా సలహా ఇస్తూ ఉంటారు, ఇండియాకు, పాకిస్తాన్‌కు-నిజానికి అన్ని దేశాలకు-తమ రక్షణవ్యయాలను తగ్గించుకొని ఆర్థిక సాంఘిక కార్యక్రమాలను మఱింతగా చేపట్టండి, అని. నిజమే; "ముందు నీవు తగ్గించు, ముందు నీవు బెదరించకు" అని రెండు ప్రక్కలవారు భీష్మించుకొనవలసిన పరిస్థితి ఉన్నన్నాళ్ళు, ఈ సలహాకు పాఠ్యగ్రంథపు విలువ ఉంటుందే కాని, ఆచరణ యోగ్యత లేదు.

ఇప్పుడు ఎన్నియేళ్ళుగానో కాశ్మీర్ కేంద్రప్రభుత్వ పరిపాలన క్రింద ఉంది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఎన్నికలు పెడుతున్నారు. క్రిందటియేడు అమర్‌నాథ్ తీర్థయాత్రకు వెళ్ళిన హిందూభక్తులను కాచేందుకు ఒకరికొకరుగా సైన్యభటులు ఉండవలసివచ్చింది. భారతీయరాష్ట్రంగా కాశ్మీర్‌ను మిగతవారు పరిగణిస్తున్నారు కాని, అక్కడ కాశ్మీర్ బైటి ఇండియన్లు ఎవరికి ఆస్తికొనుక్కునే హక్కులేదు. మఱి యే రాష్ట్రానికి లేని ప్రత్యేక చట్టనిబంధన యిది. ప్రస్తుతం భారత ప్రభుత్వం కాశ్మీర్‌కు ఇండియాలో ఇంకా విశిష్టమైన ప్రత్యేకస్థానం రూపొందించవలెనని చూస్తున్నది.

వీటికి సమానాంతరంగా ప్రజలలో ఒక విచిత్రమైన మనోభావన ఉద్భవమవుతుంది. అది సహజం; "వారు ముస్లింలు, మనం-బహుళంగా-హిందువులము, వారు మనము వేఱు" అన్న ఆలోచన-విజ్ఞానార్జనతో ఎంత అణచుకోవలెనన్నా-ప్రతినిముసం అచ్చటి పరిస్థితులు, అచ్చటి వారికి కల్పించబడే

ప్రత్యేకస్థానం, పాకిస్థాన్‌కు కాశ్మీర్‌తో గల సంబంధం–ఇవన్నీ భారతీయుల హృదయంలో ఒక వింత ప్రతిస్పందన కలిగిస్తాయి. అంతేకాక, అంతర్జాతీయంగా, తఱచుగా, కాశ్మీర్ విషయంలో భారతదేశ ప్రభుత్వం యొక్క స్థానం గుఱించి ఈసడింపు వాక్యాలు వినబడుతూ ఉండటం మనకు సుపరిచితమే. "ప్లెబిసైట్ ప్లెబిసైట్" అని అఱచేవారికి మనం "అలాకాదు" అని ఏదోవిధమైన ప్రతివాదం మ్రోగించవలసి వస్తోంది.

ఈ కాశ్మీర్ సమస్యకు పరిష్కారమేమి అని కాని, అది ఎందుకు ఉద్భవమయిందని కాని, దాని క్లిష్టతలోని క్రమాభివృద్ధికి కారణము ఎవరని కాని, ఈ వ్యాసంలో చర్చించే ఉద్దేశ్యములేదు. ఈ ప్రశ్నలమీద ఎవరి సమాధానం ఎట్టిదైనా, ఇక్కడ గ్రహించవలసిన అంశం ఒకటే: భారతదేశపు శాంతి సౌభాగ్యాలకు, ఆర్థికవృద్ధికి అవరోధాలుగా ఎదురయిన శక్తులలో కాశ్మీరు ఒకటిగా పరిణమించింది. ఇది మన తప్పు కాకపోవచ్చును, అది వేఱే సంగతి.

నేను ముచ్చటించ దలచిన అవరోధక శక్తులలో ఆఱవది అవినీతి. ఇది క్రమంగా పాము బుసకొట్టినట్లు ప్రజ్వరిల్లింది. క్రిందటి స్వాతంత్ర్యదిన సందేశంలో (1996) సగర్వంగా సానందంగా చేయవలసిన భాషణలో భారతాధ్యక్షుడు దేశంలో పెరుగుతున్న అవినీతిని గుఱించి ప్రస్తావించి తన విషాదం తెలియపఱచాడు. ఇటీవల క్రొత్త ప్రధానమంత్రి (గౌడా) పెద్దల అవినీతిని పరిశీలించే మఱొక వ్యవస్థను కల్పిస్తామన్నారు–అంబుడ్స్‌మన్. ఈమధ్య (1996) ఢిల్లీలో జరిగిన ఒక సదస్సును– "లంచగొండితనం" పైన –ప్రారంభిస్తూ ఒక మాజీ ముఖ్యమంత్రి అన్నాడు "ఇది రాజకీయ నాయకులలో ఎక్కువగా ఉన్నదని చాలమంది శంకిస్తున్నారు. అది ఒక పాలు మాత్రమే; మిగతది అధికారవర్గంలో" అని. ఇటీవల (1996 జూలైలో) బీహారులో ఐ.యే.యస్. అధికారులు–అనగా భారత పరిపాలన చక్రంలోని చువ్వలు– ఒక సభచేసి తమలో లంచగొండితనపు మొనగాళ్ళు ముగ్గురిని పేర్కొనవలెనని ప్రయత్నించారు. కాని సభ విఫలమై, రహస్య బాలెటు పద్ధతిని కనిపెట్టవలెనని నిశ్చయించినట్లు వార్తలు వచ్చినాయి. ( తరువాత ఏమయిందో నేను ప్రాకులాడి కనిపెట్టలేదు.) మొన్నటి ఎన్నికలకు ముందు, అనంతరము హవాలాహల్వా ఆస్వాదించిన మంత్రివర్యులను గుఱించి, ఇతర శాసనసభ్యులను గుఱించి అందఱు వినియే ఉంటారు. ఈ మధ్యనే (1996 ఆగస్టు) ఒక మాజీమంత్రి యింట్లో కట్టలుకట్టలుగా రూపాయలు మూల్గుతున్నట్లు సి.బి.ఐ. వారు తెలిపారు గదా. కొన్నాళ్ళముందు, పారిశ్రామిక నిర్వాహక ప్రకాండుడుగా పేరొందిన ఒకరియింటిలో అర్థంలేని కోట్లరూపాయలు కనపడినట్లు, ఆయనను జైలులో పెట్టినట్లు విన్నాము. దేవపురుషుడు (గాడ్‌మాన్) అని ప్రశస్తిచెందిన మహనీయుడొకడు ప్రస్తుతం ప్రభుత్వ–అతిథిగా పట్టుబడిన సంగతికూడ సర్వవిదితమే.

ఈ లంచగొండితనం స్వరూపం వివిధంగా ఉంటుంది. ఈమధ్య ఢిల్లీలో ఒక చిత్రమైన ఉదంతం విన్నాను. ఒక స్నేహితుడు చెప్పాడు. తాను కొన్న ఇంటి తాలుకు ఒక వాయిదా మొత్తం చెల్లించటానికి ఒకడు చెక్కు తీసికొని ఆఫీసుకు వెడితే అది స్వీకరించవలసిన అధికారి "ఫలానా మొత్తం నాకు రొక్కంగా చేతిలో పెడితేకాని నేనా చెక్కు అందుకోను" అన్నాడట. ఇదేమో నాకు అర్థంకాక తెల్లపోతే, నా స్నేహితుడు "వినండి, యన్.ఆర్.ఐ. గారూ" అని ఒలిచి చెప్పాడు. ఆ విధంగా ఆ వాయిదా రానట్లు చూపించి, "బకాయి" కారణంగా ఆ యిల్లు అతని స్వాధీనంలోనుండి తప్పించి, అది మఱొకనికి–భూతదయతో కాదు– ఇప్పించవచ్చునని ఆ అధికారి తంత్రమట. "మఱి, రిజిస్టర్డు పోస్టులో పంపితేనో" అని నేను సణిగితే, "మీకు తెలియదు, దానికీ మార్గాలున్నాయి" అన్నాడు నా అనుభవజ్ఞుడైన మిత్రుడు.

ఇలాంటివి వినివిని, చూసిచూసి, నా యిటీవలి ధాతృనామ సంవత్సర కందాలలో ఒకటి అల్లాను, ఇండియా వాతావరణంలోనే:

అవనికి సాంస్కృతికముగా<br>
ధ్రువతారగ భరత భూమి తొలి పేరొందెన్;<br>
అవినీతి బొమ్మరిల్లుగ<br>
సవిమీరెను నేడు, తీర్చి సరి చేయుదువా?

గడచిన దినాలలో మనలో ఇంతలో ఒక చిన్నవంతైనా అవినీతి లేదని– 1947 ముందు రోజులలో–మనస్సులో ఆవేదన చెంది యిలా వ్రాశాను, మఱొక కందం.

ధాతా, వెనుకటి ఋజుతలు<br>
చాతుర్య వ్యూహమందు సడలినవమ్మా;<br>
నీతికి పునరాసన సం<br>
ధాతవు కావలెను నీ వదాన్యత కలనన్.

ఇక ఈ అవినీతికి మన శీర్షికకు సంబంధమేమో అని ఆలోచించుదాం. ఆర్థిక వృద్ధికి ఒకవిధంగా ఇది వైకల్పికమని చెప్పవచ్చును. సమగ్రత దృష్టిలో దీనిక అంతగా ప్రాధాన్యం ఉన్నా లేకపోయినా, పంపకము దృష్టిలో–పైన చెప్పినవి గుర్తు ఉంచుకొనండి–దీనికి స్థానం ఉన్నది. సూక్ష్మంగా చెప్పవలెనంటే, "డబ్బున్న వాడిదే రాజ్యం" అన్న సూక్తికి భారతదేశం ప్రయోగకేంద్రం (లాబరేటరీ) అయింది. మిగతవారి అవస్థ దేవునికెఱుక. న్యాయసమ్మతంగా పెట్టుబడి పెట్టిన పరిశ్రమదారునికి కూడ ప్రక్కదారులు త్రొక్కనిదే "తెల్లనల్ల" నోట్ల తేడా అనుభవరీత్యా తెలియనిదే మోక్షంలేదు.

ఇక నైతిక దృష్ట్యా చూస్తే, దేశానికి సౌభాగ్యం ఎలా ఉన్నదని చెప్పగలం, అవినీతి పట్టంకట్టుకు కూర్చున్నప్పుడు? అర్హతకు ఫలం అన్న సూత్రానికి విరుద్ధంగా ముడుపుకు మువ్వలుగా ఉన్న పరిస్థితిలో సత్ప్రవర్తనకు తావు నీరసిస్తుంది. పాతికవేలనుండి లక్షదాకా పెట్టుబడి పెట్టనిదే ఉపన్యాసత పదవి రాదన్న పుకారు చలరేగిన రోజులలో కేవలం వైదుష్యంగల శీలవంతునికి ఆ ఉద్యోగం ఎలా దక్కుతుంది? ఈ వరుసనే వైస్‌ఛాన్సెలరు పదవికి వెల కోటిరూపాయలు అని ఒక చలోక్తి వినిపిస్తుంది. ఇవన్నీ న్యాయస్థానంలో రుజువుచేయటం సులభం కాకపోయినా పదిమంది నోళ్ళలో నిరంతరం చెలరేగుతున్న వదంతులివి. ఇందులో ఏకాంత అయినా నిజమయితే దేశసౌభాగ్యానికి అవినీతి అవరోధమేగదా.

ఈ పరిస్థితిని మార్చటానికి కావలసినది సున్నితమైన, దయారహితమైన శస్త్రచికిత్స. కాని ప్రభుత్వపు ఆస్పత్రులలో మనం గమనించే ప్రస్తుత పరిస్థితులలో, ఎక్సురేలు, యం.ఆర్.ఐ.లు, ఐ.సి.యు.లు నిష్కళంకంగానో, అసలో, పనిచేయని వాతావరణంలో అలాంటి శస్త్ర చికిత్సకు ఎంత అవకాశం ఉంటుంది? (ఇటీవల, కమ్యూనిజం తొలగిన పిదప తూర్పు యూరప్, రష్యాలలో అవినీతి ఎన్ని విధాలుగా ఎంత దారుణంగా చెలరేగుతున్నదో, కుతూహలమున్నవారు తెలిసికొనవచ్చును; వినటానికి ముచ్చటగా ఉంటాయి ఆ కథలు. అవి కథలు కాదు, జరుగుతున్న సంగతులే.)

7. చిట్టచివరి అవరోధక శక్తిని "అబల ప్రభుత్వం" అన్న ముద్దుపేరు క్రింద విశదీకరిస్తాను. అంటే స్త్రీ ప్రాధాన్యంగల ప్రభుత్వమని అర్థం కాదు – అబలా ప్రభుత్వం; బలంలేని ప్రభుత్వమని భావం–దుర్బల ప్రభుత్వం. నిజానికి స్త్రీ–ఇందిరా గాంధీ–ప్రధానిగా ఉన్నప్పుడు– ముఖ్యంగా సంజయ గాంధి బ్రదికి ఉన్నంత వఱకు–ప్రభుత్వం బలవంతంగానే ఉండేది. ఇటీవల భారత ప్రభుత్వం బలం, పటిష్ఠత కోల్పోయినవని చెప్పవచ్చును. ప్రస్తుతం రాజ్యం చేస్తున్నదొక సమూహ ప్రభుత్వం, అనేక పక్షాలవారు కేవలం మంత్రిత్వాలు వహించి అదృష్టమున్నన్నాళ్ళు గద్దెమీద కూర్చుండే పరిస్థితి యిది. కలిసినవి ఏ రెండు మూడు పక్షాలో కాదు, పదికి మించినవి. అలాంటి పరిస్థితిలో మంత్రిమండలికి ఏకాభిప్రాయం, ఏక కంఠం, ఏక విధానం, ఏక చరణం ఉండదు.

ఫలితంగా, ముఖ్యమయిన విధానాలలో, ముఖ్యంగా ఆర్థిక విధానాలలో, పట్టుగల మూల సూత్రాలను అవలంబిస్తూ సూటి అయిన కార్యక్రమాలను కొన్ని ఏళ్ళపాటు ఆచరణలో పెట్టగల అవకాశం లోపించింది అన్నమాట. వాంఛించదగిన ధ్యేయం సంపూర్ణ నియంతృత్వంకాదు. పటిష్ఠతలో రెండు పక్షాలు ఆరోగ్యవంతమైన పోటీలో ఉండటం దేశానికి శ్రేయస్కరం.

ఇలాంటి పరిణామం భారతదేశంలో కల్గకపోవటానికి ఎన్నో కారణాలు వివరించగలం. ఒక విధమైన వ్యాఖ్య ఏమంటే పటిష్ఠత అప్రతిహతంగా ఉన్న రోజులలో నాయకవర్గంవారు తమ నీడలో మఱొక మొక్క ఎదుగకుండా ప్రవర్తించారు, తలవని తలంపుగా అందాము; ఫలితం? నాయకత్వం క్రమంగా మతం, కులం, స్థలం బలంతో పుంజుకొనవలసి వచ్చింది. తుది ఫలితం ఈనాడు గమనిస్తున్నాం. రెండువారాలు కూడ తిరగని ఒక ప్రభుత్వం, ప్రధానిత్వం కూడ ఇటీవల చరిత్రలో వ్రాయబడింది.

ఈ దుస్థితికి, అంతకు ముందుగా నేను ప్రస్తావించిన ఆరు అంశాలకు, ఒక భేదం ఉన్నది. ఇది కేవలం ఇటీవలనే సంభవించినది, ఒక చూపులో మిగత వాటి అంత "మూల" శక్తి కాకపోవచ్చును. ఒకవిధంగా "అవినీతి" కూడ ఈ తరగతిలో చేర్చి, బహుశ: ఈ రెండు కొంత వఱకు మఱొక తరగతికి చెందిన అవరోధాలు అని కూడ వాదించవచ్చును. అది సబబే; కాని యీరెండు అనర్థాలు ఎంత లోతుగా–ఇప్పటికే–పాతుకుపోయినాయంటే, అవి కూడ శక్తిగతంగా మూలావరోధాల స్థానం చేకూర్చుకున్నట్లు నాకు భయంవేస్తున్నది.

తుదిని రెండు మూడు మాటలు మనవి చేస్తాను, ఓపికతో వినండి. నేను పేర్కొన్న అవరోధక శక్తులు నాకు ప్రధానంగా తోచినవి. మఱికొన్ని మనసుకు తట్టినా అవి యీ ఏడు శక్తులక్రిందకు ఈడ్చుకురావచ్చును. ఈ శక్తులు "మూల" పటిష్ఠత కలవి అంటే అవి తొలగించే ప్రయత్నం దుర్లభమని కాని, వ్యర్థమని కాని నా ఉద్దేశ్యంకాదు. కాని అలాంటి ప్రయత్నం సులభంకాదు, ఫలితం వాంఛించినంత స్ఫుటంగా "నిక్కచ్చి" గా ఉండటం బహు కష్టసాధ్యం. ఇది వాటి "మూల" గుణంలో ఇమిడి ఉన్న బాధ. కర్మయోగం ప్రకారం లభించిన పరిస్థితులలో వ్యవస్థలో మనం చేతనయినంత వఱకు, ఆశావాద–ఉత్సాహులమై పని చేయవలసి ఉన్నది. ఫలితంగా, ఆ మూలావరోధాల శక్తి కొంతవఱకైనా అరికట్టబడుతుంది. నిజానికి, ఈ శక్తుల భయంకర బలం కారణంగా అభివృద్ధి ప్రయత్నాలను మఱింత నిష్ఠతో మన చేయవలెనని కంకణం కట్టుకోవాలి. దురదృష్టమేమంటే ఒక శక్తిని ఎదుర్కొనటంలో మఱొక శక్తి మన సామర్థ్యాన్ని కొంచెపఱుస్తుంది. ఈ శక్తుల అంతర్వైరుధ్యం ఎలా సాధించాలో బ్రహ్మకే ఎఱుక, ఉన్న రాజకీయాలను పరిశీలిస్తే.

ఇది రాజకీయ వ్యాసం కాదు. ఇందులోని ప్రతి అంశంలోని ప్రతి ఉపాంశం మీద పరిశోధక రచనలు–పి.హెచ్.డి. స్థాయిలో– కుంభవర్షంలా సంభవించటానికి అవకాశం ఉంది. నా రచన కేవలం మెఱుపులప్రాయం. మొత్తం విషయాన్ని సమగ్రదృష్టితో పరిశీలించి విశ్లేషణాత్మకంగా, సాంస్కృతిక పరివేదనతో, సంగ్రహపథ సూచనకోసం యీ వ్యాసం వ్రాశాను..... ☆




## ఈశ్వర

నిరుపమ నాటక ఘటనా
ధురంధరుడు కాల పురుషు దూత్యమ్మున నీ
ధరు కరుదెంచితివా, ఈ
శ్వర, స్వాగత మందుకొమ్మ సరిగమ ఫణితిన్
ధాతను మించిన ధాటీ
ద్యోతక సంరంభమున మధూదయ శోభా
ప్రాతర్లాస్య విలాస
శ్రీతో నైశ్వర్యహాస చిన్మయి, రమ్మీ
ఈ వేకువ కను విప్పున
భూవలయము మేర దాటిపోయిన ధాతన్
ఏవైఖరిలో చూచితి
వో, వచ్చుచు త్రోవలో నభో కోణములన్
జలజాధరముల హిమ కణ
ములు సరసిన రాలి నట్లె మురిసిన యెదలం
దలి కోరిక లావిరులై
పలువురు వగ కడలి మున్గు వరుసను గనుమా
ఆమని క్రొన్నన చెల్వము
కే మురియుటో, గ్రీష్మ వహ్ని కీలల మ్రోడా
భూమీ జములకు వగచుటో
నీ మరుగున భరత భూమి, యెఱిగింపగ
ఎది ప్రగతియో విశృంఖల
మెదియో, జన సేవకుండు ఎవడో, ధనసం
పద భక్షకు డెవ్వాడో
విదితము కానట్టి భరత వేదిక గనుమా
పేరునకే ఈశ్వరయను
పేరొందక విశ్వహితము పెంచుము, భువినీ
పైరు పదికాలములుగా
పేరుకు పోవలయు వర్ష వీధీ నిధివై

--వేమూరి వేంకటరామనాథం

**Piscataway, NJ**

## రెస్ట్ ప్లేస్

"నువ్వు పది రోజులు లీవు తీసుకోవాలయ్యా"

"ఎందుకు డాక్టర్"

"నీ ఆరోగ్యం బాలేదు. నీవు కంప్లీట్ రెస్ట్ తీసుకోవాలి."

"అలాగయితే నేను ఆఫీసుకు వెళతాను డాక్టర్"

– కె.వి. మధుసూదనరావు

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

**ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.**
261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

## 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (4)

## విశ్వనాథవారి సాహితీ సౌరభం

-డా. కల్లూరి శ్యామల, **New Delhi**

కొంతమంది కవులుంటారు, వాళ్ళని మనం తప్పించుకోలేము. మన ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా సాహిత్య సీమలో పెద్ద జాగా ఆక్రమించుకుంటారు. పెద్ద పీట వేయించుకుని కూర్చుంటారు. విశ్వనాథవారి సాహిత్యం తెలుగులో అలాంటిది. వారినీ, వారి సాహితీ వ్యక్తిత్వాన్నీ ఆరాధించిన వాళ్ళున్నారు. పాత చింతకాయ పచ్చడి అని తీసిపారేసిన వాళ్ళున్నారు.

1893లో కృష్ణాజిల్లాలో జన్మించిన శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు తొలి రోజుల్లో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించారని చెపుతారు. వారు రచించిన 'వేయి పడగలు' గ్రంథానికి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి పురస్కారం లభించటం తర్వాత గుంటూరు, ఖమ్మం, విజయవాడలలో లెక్చరర్, ప్రిన్సిపాలుగా పనిచేసి ఈ దారిద్ర్యం నుంచి కొంతవరకు బయట పడ్డారు. అయితే సర్వకాల సర్వావస్థల లోను వారిని వెన్నంటి వున్నది వారి అచంచలమైన ఆత్మ విశ్వాసం. అహంభావం అని అందరూ భావించే ధీటైన, స్థిరమైన సాహితీ వ్యక్తిత్వం. ఇరవైయవ శతాబ్దంలో అంతగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న కవీ లేడు. అంతగా తెగడ బడిన కవికూడా లేడనే చెప్పాలి. 60ల్లో, 70ల్లో కవిత్వం రాయాలనుకున్న ప్రతివాళ్ళూ, కవిని అనిపించుకోవాలని తపన పడిన ప్రతి ఒక్కరూ విశ్వనాథని విమర్శిస్తే కాని వారి సనాతన సంప్రదాయపు విలువల మీద వెలసిన రచనలని తెగనాడితే కాని నిలదొక్కుకోలేమని అనుకునేవారు. విశ్వనాథ వయోవృద్ధులై, వంగిపోయి, ఎవరి చేయూతతోనే వేదిక మీదకొచ్చి కూర్చుని శ్రీకాకుళంలో జరిగిన ఒక సాహిత్య సమావేశంలో 'నేనీ శతాబ్దంలో పుట్టవలసిన వాణ్ణి కాదు. నన్ను ఈ కాలం వాళ్ళు అర్థం చేసుకోలేదు.' అంటూ ఇదే ధోరణిలో మాట్లాడారు. విశ్వనాథ పేరు చెపితేనే అందరికి గుర్తు వచ్చే అహంభావపు లక్షణాలు ఛాయా మాత్రంగా కూడ అప్పుడు కనిపించ లేదు. ఏ కవి అయినా ఒక జీవితకాలం కవితా వ్యాసంగం తరువాత – కవిత్వమేమిటి, నవలలు, నవలికలు, వేయిపడగల వంటి ఉద్గ్రంథం, రామాయణ కల్పవృక్షం వంటి ఇతిహాస కావ్యం పురాణవైర గ్రంథం మాల పేరుతో నవలలు రాసి, జ్ఞాన పీఠ అవార్డును పొంది, పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించి, పండు వయస్సులో నా కవిత్వం ఎవరికీ అర్థం కాలేదు అనుకోవాల్సిన అనే ఆవేదన చెందాల్సిన పరిస్థితి కలిగిందంటే ఆ దౌర్భాగ్యం ఆకవిది కాదు ఆ జాతిది అని అనుకోక తప్పదు.

చారిత్రక దృక్పథంతో ఆలోచిస్తే, ఏరచయిత అయినా, తాను నమ్మిన సిద్ధాంతాల గురించి ధాటితో, అథారిటీ రాయగలడు గాని, ప్రజలు ఏరకంగా రాస్తే మెచ్చుతారో అల్లా రాయాలి అనుకుంటే నాలుగు కాలాల పాటు నిలిచే కవిత్వాన్ని రాయలేడు. మొదటగా వారి వేయిపడగలు నవలని తీసుకుందాం

విశ్వనాథ వారి 'వేయిపడగలు' నవల అంతరించి పోయిన ఒక వ్యవస్థకి ఒక సాంప్రదాయానికి ప్రతీక. రచయిత నమ్మిన సనాతన ధర్మం, దాని తాలూకు విలువలు అంతరించిపోతూ అతర్ధానమై పోయేముందు చేసిన ఆఖరి ఆర్తనాదం ఈ నవల. జమీందారీ వ్యవస్థ, చాతుర్వర్ణ ధర్మాలు, ఆంగ్లభాష భారతీయ సంస్కృతి మీద దాని ప్రభావం, దేవదాసీ సంప్రదాయం అన్ని చోటు చేసుకున్నాయి. వీటిని రచయిత పొగడ లేదు. తెగనాడ లేదు. దేశంలో ఒకప్పుడు వెలసిన ధర్మం, దాని తాలూకు విలువలు ఒక వేయిపడగల పాములా రచయిత దర్శిస్తారు. ఆ విలువలు, ఆ ధర్మం అడుగంటుతున్న కొద్దీ ఆ పడగల సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఆ భూమిని ఏలే రాజుకి ఈ పాము వేయిపడగలతో కనిపిస్తుంది, ధర్మాన్ని రక్షించవలసిన భాధ్యత రాజుది కనుక. పూరి పెద్దకి నాల్గు పడగలతో కనిపిస్తుంది. దంపతులైన అరుంధతీ ధర్మారావులకి వాళ్ళు కలిసి వున్నప్పుడు రెండుపడగలతో కనిపిస్తుంది. అన్ని పడగలూ అంతరిస్తాయి. అన్ని ధర్మాలూ క్రమేణా నశించి పోతాయి. కాని రచయిత ఈ భారత భూమిలో దాంపత్య ధర్మం సుస్థిరంగా వుంటుంది అని చెప్పటానికి గాను రెండుపడగల పాములో రెండో పడగ మసక క్రమ్ముతుంది కాని పూర్తిగా నశించి పోదు అని రాస్తారు. దాంపత్య ధర్మం, వివాహ వ్యవస్థ ఈ సంస్కృతికి వెన్నెముకల్లాంటివి. అవి స్థిరంగా వున్నన్ని రోజులు ధర్మం సుస్థిరంగా వుంటుందని రచయిత భావన. అయితే చారిత్రిక దృక్పథంతో చూస్తే ఏ ధర్మం అయిన వెలిసి, విలసిల్లి, వికసించి క్రమంగా క్షీణించి పోతుంది. పుట్టుక ఎంత సహజమో గిట్టడం అంత సహజం. అందుకే వీరి నవలలో కృష్ణమనాయుడు, హరప్పనాయుడు వంటి జమీందారులున్న వ్యవస్థలోనే రంగారావు వంటి జమీందారులు వుంటారు. దేవదాసీ గిరికి నడిచిన నేలమీద రామేశంలాంటి క్షుద్రులు గూడ వుంటారు అదే సంప్రదాయాన్ని కలుషితం చేస్తూ. తర్వాత పసిరిక పైరు పచ్చల సంపదకి చిహ్నమై, తర్వాత బూద శరీరంతో తిరిగి పట్నవాసపు స్నేహితుని వ్యామోహంలో పడితే పైరు పచ్చలు, గ్రామాల సంపదలు తరిగి పోవడంగా చిత్రీకరిస్తారు. ఇవన్నీ చూసే దృక్పథాన్ని బట్టి వుంటాయి. అదే ధర్మం, అదే సంప్రదాయం చిరస్థాయిగా వుండిపోవాలని ఆయన రాయలేదు. మార్పు చారిత్రక సత్యం. మార్పుతోనే నిత్య నూతనమైన సాంప్రదాయాలు వెలిసి జాతిని ముందుకి నడిపిస్తాయి, అని వారి విశ్వాసం అని ఈ నవల చదివితే అర్థం అవుతుంది.

విశ్వనాథంవారి నవలా సాహిత్యం చాలా విస్తృతమైనది. అంతరాత్మ – 1918 మూడుతరాలు, హాహాహూహూ – 1932 అనే సాంస్కృతిక నవలలు, వేయిపడగలు, దేవతల యుద్ధము – 1942, వీరవల్లభుడు – 1935, మాబాబు, చెలియలికట్ట – 1932, నీలపెండ్లి – 1962, పరీక్ష – 1949, బాణావతి – 1964, కుణాలుని శాపము – 1948, గంగూలీ ప్రేమ కథ – 1963, జేబుదొంగలు – 1940, విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు – 1961, మ్రోయు తుమ్మెద – 1960 అనే సాంఘిక నవలలు; వీరపూజ – 1948, చందవోలు రాణి – 1970, ధర్మచక్రము – 1945, కడిమి చెట్టు – 1943, ప్రళయనాయుడు, చిద్దన్న సేనాని – 1947, ఏకవీర – 1925, స్నేహఫలము – 1948, పురాణ వైరగంధమాల పేరుతో సిరీస్‌లో భగవంతుని మీద పగ – 1958, నాస్తికధూమము – 1958, ధూమరేఖ – 1959, పులిముగ్గు – 1960, చంద్రగుప్తుని స్వప్నము – 1960, నందో రాజ భవిష్యతి – 1963, అశ్వమేధము – 1960, నివేదిత – 1963, హెలీనా – 1963, వేదవతి – 1963, నాగసేనుడు – 1961. అమృతవల్లి – 1961, యశోవతి – 1965, మిహిరకులుడు – 1964, కవలలు – 1965, పాతిపెట్టిన నాణెములు – 1965, భ్రమరవాసిని – 1965, సంజీవకరణి – 1965, దిండు కింద పోకచెక్క – 1964, దూతమేఘము – 1964, లలితా పట్టపురాణి – 1964, దంతపు దువ్వెన – 1964, పులుల సత్యాగ్రహం – 1946, దమయంతి స్వయంవరం – 1961, ఆరు నదులు – 1964, ఇత్యాది ఎన్నో నవలలు రాశారు. మా బాబు, చెలియలి కట్ట, ఏకవీర, హాహాహూహూ తప్పక చదవదగిన నవలలు. చారిత్రిక నవలలో తప్ప తక్కిన నవలలన్నీ సమకాలీన సమాజంలోని ఆర్థిక, సాంఘిక, నైతిక పరిస్థితులకి అద్దం పడతాయి.

కావ్య రచలలలో మొట్టమొదట చెప్పదగినది 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము'. దీనికి జ్ఞానపీఠ పురస్కారం లభించింది. యుగాలనుంచి భారతజాతి జీవనంలో, చైతన్యంలో అంతర్లీనమైన ఒక భాగమై జాతి నైతిక విలువలని తీర్చి దిద్దిన కావ్యాలు రామాయణ, మహాభారతాలు. వాల్మీకి మహర్షి ప్రణీత రామాయణానికి కల్పవృక్ష రామాయణం అనువాదం అయితే ప్రతి యుగంలో రామాయణం సమకాలీన పరిస్థితుల కనుకూలమైన మార్పులతో, చేర్పులతో ఆనాటి కవుల ఆలోచనా సరళిని బట్టి మారుతూ వచ్చింది. విశ్వనాథ గూడ తనదైన సరళిలో రామాయణాన్ని కొన్ని మార్పులతో తెనిగించి తన గురువైన శ్రీచెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారికి అంకితమిచ్చారు.

తర్వాత చెప్పుకోదగ్గ ఖండకావ్యం, 'ఆంధ్ర ప్రశస్తి'. ఇందులో ఆంధ్ర విష్ణువు, శాతవాహనుడు, గౌతమీపుత్ర శాతకర్ణి, మాధవ శర్మ తదాది ఆంధ్ర సామ్రాట్టులపై విశ్వనాథవారి భావన, ఆంధ్ర పౌరుషానికి ఆయువు పట్టులైన వేంగీక్షేత్రము, శ్రీముఖ లింగము మొదలైన చారిత్రక పురా వీధులు, మళ్ళీ నన్నయ భట్టు లాంటి ఉభయకవి మిత్రులు మనకి దర్శనమిచ్చి గతించిన ఆంధ్ర వైభవాన్ని స్ఫురణకి తెస్తారు. ఆగత వైభవాన్ని తల్చుకున్న తర్వాత దేశపు పరాధీన స్థితి గుర్తుకు వచ్చి మరింత బాధ కలుగుతుంది.

ఈనా పదార్పిత క్షోణినే రాజునే
రాజు ధర్మాసనంబుండి స్ఫుత్యర్థమనెనో
ఈనాద్యగావృతంబైన భూములలోన
నేశౌర్యధనులు శిక్షింపబడిరో
ఈ శరీరమందివతళించిన గాలి
ఎంతపౌరాతన్యమేచుకొనెనో
ఈ నా తదూపూర్ణమైన ఆకాశమ్ము
నేక్రతుధ్వనులు శబ్దించినది యో
అస్మద జ్ఞాత పూర్వ దివ్యత్వమొప్పు
నీ పునీవతానీ ఖండ మిచటనిలచి
యస్వంత త్రతదొరలు నాంధ్రశక్తి
నన్ను గంపింప చేయుచున్నది భృశము

ఆక్రుశించిన పొదల మధ్య తిరుగుతూ తన్ను తాను ఏ మహాంధ్ర సామ్రాజ్యమందో నిలచిన మహా పురుషునిగా వూహించుకుని ఆ భ్రమని సత్యముగా తలపోస్తారట. ఈ చారిత్రక శిధిలాల మీద వారు రాసిన కవితలన్నీ అంకితమిచ్చినది ఆ గత చరిత్రని వెలికి తీసి ప్రాణం పోసిన డిగ్రీలు లేని విద్య శిరోమణి మల్లంపల్లి సోమశేఖర శర్మగారికి!

విశ్వనాథవారిని తలుచుకుంటే గుర్తుకు రావల్సిన మరో కావ్యం 'కిన్నెరసాని పాటలు'. ఈ పాటలు వారికో విశిష్టమైన స్థానాన్ని సంపాదించి పెట్టాయి. తక్కిన కావ్యాలకంటే ఇది భిన్నమైనది. భద్రాచలం వెళ్ళే త్రోవలో కిన్నెర ఒక చిన్న వాగు. దీని గురించి విశ్వనాథవారే ఒకసారి ఒక కథ చెప్పారు. వారి తండ్రిగారొకసారి పొలాలు చూసుకోవటానికో, మరో పనిమీదో ఈ ప్రాంతాలకి వెళ్ళి చాలా రోజులుండి పోవల్సి వచ్చిందట. ఎన్నాళ్ళకీ తిరిగి రాకపోతే వారి తల్లిగారు ఖంగారు పడుతుంటే విశ్వనాథవారు అక్కడికి వెళ్ళారట. త్రోవలో ఈ కిన్నెరసాని వారినాకట్టుకుంది. అంతే! కవి యొక్క మహా విహంగం ఎగిసి, ఎగిసి ఒక క్రొత్త ప్రపంచాన్ని మన కళ్ళముందు నిలబెడ్తుంది. ఒక అమాయకపు పల్లెపడుచుగా, పతివ్రత, ఉద్విగ్న హృదయగా కిన్నెర కళ్ళ ముందు నిలబడుతుంది. అందరిళ్ళలో లాగే ఆ యింటో కూడ అత్తా కోడళ్ళకి వైరం. ఒక సారి కోపంలో అత్త వేసిన నింద భరింప లేక కిన్నెర శోకంతో, కోపంతో అడవుల వెంట పరిగెడ్తుందట. తల్లికి సర్ది చెప్పలేక, చిన్నారి భార్యని సముదాయించుకో లేక ఆ భర్త అడవుల వెంట పోయిన కిన్నెర వెనకాల పరిగెట్టి ఆపలేక ఆమెని గట్టిగా కాగలించుకుంటాడట. శోకంతో ఆమె నీరై, కన్నీరై, సెలయేరై ప్రవహిస్తే బాధతో, వ్యధతో అతడు శిలయై నిలబడి పోతాడు. అది కిన్నెరసాని పుట్టుక. వాగైన కిన్నెర తన సహజ సౌందర్యంతో, ప్రవృత్తితో ప్రవహించిన తీరు – కిన్నెర నృత్యము, కిన్నెర సంగీతం, కడలి పొంగు, కిన్నెర దుఃఖము, గోదావరీ సంగమం దీనిలోని భాగాలు. వాగైన కిన్నెర నెమ్మదిగా ఇల్లాలి తనంతో ఒకసారి, వయ్యారంగా నెరజాణలా ఒకసారి, శిలయైన పతిని వీడలేక వీడలేక విషాదంగా ఒకసారి ప్రవహిస్తుంది. పతి రాయై కదలలేక పడి వుంటాడు. అలా సాగిన కిన్నెర,

లయ పెంచుతూ, మధ్య
లయ దించుతూ, పాట
రయ పెంచుతూ కిన్నె
రయటు సోలి, ఇటు సోలి
తేనేటి మేనితో, తలిరాకు మేనితో

ముందుకు సాగుతుంది. కిన్నెర వయ్యారాలు చూసి సాగరుడు వుప్పొంగి పోతాడు.ఆమెని చూడాలని ఉవ్వెత్తున లేస్తాడు. చిన్న కిన్నెర వెల వెలపోతుంది. పతి సాంగత్యాన్ని వదిలి నందుకు పశ్చాత్తాప పడుతుంది. దుఃఖిస్తుంది. ఆ దుఃఖాన్ని కన్న తల్లి గోదావరి గుండె కరిగి కన్నీరు కార్చి, అభయమిచ్చి, పొంగి వచ్చి కిన్నెరని తనలో పొదువుకుంటుంది. ఎంత అద్భుతమైన భావన. ఆ రోజుల్లో విశ్వనాథ గానం చేస్తుంటే కిన్నెరసాని పాటలు విన్నవారి అదృష్టమే అదృష్టం! అల్లా పాడగలిగిన వాళ్ళు ఇప్పుడు ఆంధ్రదేశంలో లేరనే చెప్పాలి.

'చిన్ని మబ్బులు' అనే ఖండికలో విశ్వనాథని వినండి.

కన్నె కాటుక కళ్ళు
చిన్ని నాధుని చూచి
కదలులాడిన వేళ
కందళించిన వేళ

ఆకాశ మధ్యాన అటనొక తెలిమబ్బు,
మెరపులా మెరిసిందిలే!
వెలుగులో వారిసిందిలే!

అంటూ,

తొలికాన్పు పసిపాప
సాకనేరని బాల
తెలబోయి పతిచూచి
కళవళించిన వేళ

తూరుపు కోనలో తొంగిలించిన మబ్బు
తెగ పరుగులెత్తిందిలే!
సొగసులు పోయిందిలే!

'నీవు–నేను' అనే మరో ఖండికలో వేదనకి, కవిత్వాన్నికి వున్న అవినాభావ సంబధాన్ని చెపుతారు. జీవుని వేదన పరమాత్మునికై చెందే పరితాపం కవిత్వావిర్భావనికి మూల మని విశ్వనాథ వారి భావన.

సుఖము ఫాలమునందు వ్రాసుకొని
ఎవరు పుట్టిరో, వారికి వసంతమ్ము సుమనోజ్ఞ
మైన కానిమ్ము, నాకు నీవన మేను
జలదరించునోయి, ఆషాడజలద!

నీవు మింటికి, క్షితికి నేను
కవులమైతిమి హృదయ దుఃఖములు పాడ!

అంటారు. దుఃఖమయమ్మైన జీవితంలో అపుడపుడు మెరిసే భగవత్కృపా పరీమళాలు– జీవితంలో వాటిని అపురూప వరాలుగా భావించి స్మృత్యం గణంలో నిల్పుకున్న కవి.

స్వామి! పరిగాఢ శర్వరీఛ్ఛవి దరిద్ర
తానే దానము, తేజో విహీనము మనవరత
పరిస్రుత భాష్ప ధారా మిళితము
నన్ను నీవుండు మన్నంగ ణమ్ము, తండ్రి!

ఈ మహాంధకారమున ఎపుడో ఒక్క
సారి మెరిసితివానాడు స్వామి! నా కుటీర
మానంద వాయు ప్రచార శతస
హస్ర కుసుమ పరీమళ వ్యావృతము!

దానితోసరి! మరల నాంద్యము కమ్మె!
తొలి చివరలు లేని చీకటులను నేను
ఒక్క రొక్కొక్కర ప్పళించు కొంచుండినాము
నిన్ను, నీ నాటి మెఱపు మన్నించుకొనుచు.

అలాగే జీవన సహచరిని కోల్పోయిన దుఃఖంలో వారు రాసిన 'నా స్థితి' అనే ఖండికలో 'ఉగ్ర రాహు చంద్రార్ధ బింబగ్ర సనము వలెనున్నది నా స్థితి' అని చెపుతారు. 'ఆంధ్ర భిక్షువు' అనే మరో కవితలో వారు ప్రయాణించే రైలులో ప్రతీసారీ ఎక్కే ఒక అంధ భిక్షువు గురించి అతని పాట గురించి ఎంత ప్రగాఢ మైన భావనో వినండి. పూర్వజన్మలో ఏ నూతిలోనో చచ్చిపోతూ రక్షించేవారు లేక పిలిస్తే వినేవారు లేక, పిలచి, పిలచి, అతని గొంతు సన్నబడి, సన్నబడి ఈ జన్మలో వెతుక్కుంటూ వచ్చిందట. ఎవరైనా వచ్చి రక్షిస్తారేమోనని చూచి చూచి అతని గుంటలు పడి ఈ జన్మలో కళ్ళులేని అంధత్వం ప్రాప్తించి వుంటుందట. అంతే కాదు! ఆ పాట వున్నప్పుడల్లా ఆ నూతిలోంచి అతన్ని వెలికి తీయాలనే తపన కవిలో కలుగుతుందట! ఈ జన్మాంతర బాంధవ్యం ఇంత చక్కగా రాయగలగడం ఏ జన్మాంతర పుణ్య ఫలమో అనిపించక మానదు.

1975లో కాబోలు వారు మరణించినప్పుడు ఆ నాటి పేపరల్లో సమకాలీకులు సమర్పించిన నివాళులు కవిగా విశ్వనాథ ఎంతటి ముద్ర జాతి మీద వేసారో తెలియ జేస్తుంది. 'సంస్కృతాంధ్ర, ఆంగ్లభాషా పారావారాన్ని కేవలం తన కల స్పర్శతో మధించిన అఖండ పాండితీ దిగ్గంధ దురంధరుడట!'. 'ధిషణాహంకార బ్రాహ్మీమయ మూర్తి' అట! 'దివిజ కవి వరుల గుండె లగ్గడిల్ల శ్రీనాథుడరుగు తుండె అమరపురికి'అన్నంత పటాటోపంతో విశ్వనాథ స్వర్గారోహణ చేసి వుంటారట! అక్కడ పెద్ద పీట వేయించుకుని కూర్చుని వుంటారు. అంత అహంభావి అని అందరూ వేనోళ్ళ చెప్పిన కవి భగవంతుడి ముందు ఎంత వినమ్రుడో చూడండి!

ఒ ప్రభూ! నీ రథమ్ము దీక్షా ప్రణీత
విధుర వేగమ్ము పరువులు పెట్టుచునుండె
నా శరీరమ్ము దాని క్రింద పడి
నలిగి నలిగి పోయినయది రక్తనదమ్ములింకి!

దివ్య తేజోవిరాజ త్వదీయ రథమ్ము
ఈగతుకుడుది మేమి అని యైన ఆగలేదు!
నా నిరోధించిన హతాన్నినాదమునకు

వెను తిరిగి అయిన మరి చూడలేదు!

నీరథ చోదకుండు మాదు రక్తము
కడిగి వేయును రేపు చక్రములనుండి
అచటగల బహుజన రక్త చిహ్నములయందు
నాదియిది అని గుర్తేమి కన్పడును స్వామి!

ఇదంతా చదివితే మీ కన్పించాలి విశ్వనాథ కవిత్వం పాత చింతకాయ పచ్చడి కాదు, చిన్న పోపుతో ఘుమఘుమలాడే గోంగూర పచ్చడి.


# MEL'S AUTO REPAIR
**(NORIN GAS STATION)**

*Affordable Prices, Quality Work & Guaranteed*

157 English Town Road, Old Bridge, NJ

**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12^{95}$*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL**
FOR LIMITED TIME
Two Wheel Disc/Drum Brakes*
$45^{00}$*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
4 Cyl.
Only $29^{95}$
6 & 8 Cyl. Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0197

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY

# విశ్వనాథ-నందమూరు-మెప్పుకోలు

జి. గురునాథము, Kansas

శ్రీవిశ్వనాథవారికి ఊరిమీద ఎంత అభిమానమున్నదో తెలియజేయడానికి ఒక ప్రత్యేక ఉదాహరణ. 1971లో వారికి జ్ఞానపీఠము లక్ష రూప్యముల పారితోషికము వాగ్దేవీ సహితముగా లభించినది. ఆ ద్రవ్య లాభములో చాలా భాగము వెచ్చించి వారు నందమూరు నందలి విశ్వేశ్వర దేవాలయమును బాగు చేయించి, దానికి ధ్వజ స్తంభ ప్రతిష్ఠ గావించి మూడు దినములు ఉత్సవములు జరిపించిరి. ఆ ఊరు నందమూరు మీదే కాక ఆ ఊరు పేరు వారిపైన కూడ శ్రీవిశ్వనాథ సత్యన్నారాయణగారికి మక్కువ ఎక్కువ అనే నిదర్శనానికి ఈక్రింది కథ.

విజయవాడలో కొత్తగా స్థాపింపబడిన సి.వి.ఆర్. కళాశాలలో (1938) శ్రీవిశ్వనాథ ఆంధ్రోపన్యాసకులుగా నియమింపబడిరి. వారి గురవైన శ్రీచెళ్ళపిళ్ళ వారి ఉపాధ్యాయత్వము హిందూ హైస్కూల్ (బందరు)నకు వలె ఉపన్యాసకత్వము (1957వరకూ) కళాశాల కొంక అలంకారమై దానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చినది.

తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ కథానాయకులుగా దశాబ్దములు తారాపథములో విహరిస్తూ, శ్రీరాముడు, శ్రీకృష్ణ పాత్రలలో అగ్రతాంబూలము అందుకొని ఆ జనరంజక ప్రాతిపదిక పైననే తెలుగు దేశ స్థాపనా నాయకత్వము చేపట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించగలిగిన పరపతి, స్తోమతు సంపాదించగలిగిన వ్యక్తిత్వము అసమాన్యులకే సాధ్యమవుతుంది. అట్టి అసాధారణ వ్యక్తి విద్యార్థి దశకు సంబంధించినది ఈ ఉదంతము.

శ్రీవిశ్వనాథవారి ఉద్యోగ (విజయవాడ) పర్వములో శ్రీనందమూరి తారక రామారావుగారు ఆ సీ.వీ.ఆర్ కళాశాలలో ఒక విద్యార్థి. ఇంటిపేరు శ్రీవిశ్వనాథవారి ఊరిపేరు కావటము వలన గురువుగారికి శిష్యునిపై ఒకవిధమైన వాత్సల్యాను బంధమేర్పడినది. ఒక సందర్భములో కళాశాలలో ఒక నాటక ప్రదర్శనము గావించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అందులో స్త్రీ పాత్రధారిగా ఈ విద్యార్థిని (విద్యార్థిని కాని విధ్యార్థి!) ఎంపిక చేశారు. కాని ఈ వేషానికి ఏమాత్రమూ అంగీకరించలేదు భావి కథానాయకుడు! కారణము, స్త్రీగా ఆహార్యములో మీసాలకు ఆస్కారమే లేదు. మరి ఆ యువకునికి తుమ్మెద రెక్కలవంటి మీసాల సంపర్కము మీద మోజు అతి సహజము. అవి తీసేయాలంటే, ఆ ఆడంగి వేషమే ససేమిరా వేయను అని భీష్మిస్తే, నాటకమే ఆగిపోయే అవాంతరము కలిగినది. అట్టి ఆత్యయిక పరిస్థితిలో గురువుగారైన శ్రీవిశ్వనాథవారు తమ గ్రామనామ, శిష్యుని గృహనామ సామ్యము తత్రాపి సన్నిహితత్వమును పణముగా ఒడ్డి, బుజ్జగించి ఒప్పించినారు. ఔత్సాహికుడైన యువకుడు, కళాకారుడు (అమెచ్యూర్) ఎంతో ప్రేమతో పెంచుకొన్న మీసాలను త్యాగము చేయగలటము కేవలము గురువుగారి మీద పెంచుకొన్న భక్తి, ప్రపత్తులే అని నా ఉద్దేశ్యము. తన ఊరి పేరు, ఇంటిపేరుగా నిలబెట్టి, తమ మాటలను శిరసావహించిన శిష్యుని విశ్వనాథవారు ప్రత్యేక ఆశీర్వాదములుగా గావించిరేమో! ఈ విధమైన స్త్రీ పాత్రధారణ అనుభవమే ప్రాంతీయ చిత్రాల స్థాయిలో రాష్ట్రపతి రజత పతకము నందుకొన్న 'నర్తనశాల'లో తృతీయా ప్రకృతి అయిన బృహన్నల పాత్ర స్వీకరణకు, పండిత, పామరజన ఆమోదకరముగా అభినయము గావించుటకు తోడ్పడినదేమో!

మీసాల మీద ఈ రసాభాస గావిస్తూన్నప్పుడు కొన్ని దశాబ్దముల క్రింద తర్క, వితర్కము కూడా గుర్తుకు వస్తున్నది. 'భారతి'(తెలుగు పత్రిక) స్థాపించిన 'విశ్వ దాత' శ్రీకాశీనాథునివారు సారస్వత సిద్ధాంత వ్యాసముల ప్రచురణలను ప్రోత్సహించేవారు. 1940 ప్రాంతాల (పాత) 'భారతి' సంచికలో ఒక శీర్షిక: 'కృష్ణునకు మీసములు గలవా (ఉన్నవా)?' ఆ కాలములో శ్రీకృష్ణ పాత్రధారిగా పేరుపొందిన శ్రీబెల్లంకొండ సుబ్బారావు నాటకములో వేషము మీసములతో రంగము మీద ప్రత్యక్ష మైన సందర్భములో ఈ విధమైన వ్యాసములు, వ్యాస భారతాంర్గత సాక్ష్యాధారముల కొరకై వ్రాయబడినది.

మీసముల మీమాంస ముగించే ముందు శ్రీవిశ్వనాథ వారి గురువుగారు, తిరుపతి వేంకటకవుల జంటలోని ఒకరు అయిన శ్రీచెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి మాట కూడా చెప్పటము భావ్యము, సందర్భోచితము. వేదాధ్యయనము గావించేవారూ, వైదీక వృత్తి చేసేవాళ్ళూ మీసములు పెట్టుకోరాదు అని ఆకాలములో నియోగించారు. ఆ ఆనవాయితీ పాటించేవారు కూడా. కాని ఈ కవిపుంగవుల మీసధారణ చూసి, సనాతనాచార పరులు ఎవరో ఆక్షేపించిరట. ఆ సమయములో శ్రీచెళ్ళపిళ్ళవారు రోసముతో మీసలు దోసము లేదని చెప్పిన విధానమిది. ఆంధ్ర గీర్వాణ భాషల రెండింటియందునూ సమాన ప్రతిభ తమకు గలదని లోకానికి వెల్లడి చేయుటయే ఈ మీసాల సొంపు అని. చెళ్ళపిళ్ళవారిది శుద్ధ ద్రావిడ వంశము. వాళ్ళ ఆచారాల పట్టింపులను గుఱించి కథలుగా చెప్పుకొంటారు. ఆధునికులు ఎలా వర్ణింస్తారంటే, 'వాళ్ళ మడి, ఆచారము ఎంతంటే, నిప్పును కూడా నీళ్ళతో కడుగుతారు పవిత్రము చేయడానికి!' అటువంటివారు లోక సరళి గ్రహించి మాటకు మాట అప్పగించగల సమయస్ఫూర్తి గలవారు. బహుశః శ్రీవిశ్వనాథవారు ఈ విద్య కూడా గురువుగారి వద్దనుండి పుణికి పుచ్చుకొన్నట్లున్నారా! లేక మించిపోయారా?!

'నేను సహజముగా అహంకారిని కదా!' అని శ్రీసత్యనారాయణగారు ఆత్మపరముగా చెప్పుకొన్నారు వారి 'కథ'లో వారే.

'అల నన్నయకు లేదు తిక్కనకు లేదా భోగము' అను కల్పవృక్షములోని పద్యము చదివి ఈ అహంకారము ఏమి యని అనుకొనని వారుండరు. ఈ సమీక్ష గావించినది ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు. (వీరు తిరుపతి వేంకటకవులలో ఒకరైన శ్రీతిరుపతి శాస్త్రిగారి సోదర పుత్రులు. 'భువన విజయమును' దిగ్విజయముగా ఆంధ్ర, ప్రవాసాంధ్రులకు పరిచయ ప్రదర్శనము గావించిన పండితమ్మన్యులు). కాని ఎవరైతే అహంకారము తమకు గలదని గుర్తిస్తారో అంతమేరకు అది సుగుణమే కదా! 'నిండు మనంబు నవ్య నవనీత సమానము పల్కు దారుణా ఖండల శస్త్రతుల్యము...' అను నన్నయ వాక్యము వారి యెడ నూటికి నూఱు పాళ్ళు సత్యము. వారిది మెత్తని మనసు.

'నా నోరు మంచిది కాదు. తగాదాలను కొని తెచ్చి పెట్టుకొందును. అందుచే నీడు, జోడు వారిలో నేనన్న పడని వారుందురు' అని శ్రీ సత్యన్నారాయణగారు తెల్పినది సత్యము.

తమలోని గుణ దోషములు గ్రహించి, అవి వెలువరించేందుకు మొహమాటము లేని మనిషిని మనము మెచ్చుకోవాలేమో! అయినా మన మొప్పుకోలు ఆశించని మనీషి, మనల్ని మెంచుకొంటారా ఇలా మనము అనుకొంటామని తెలిసికొని!

# పీజా ( కథానిక )

– రామారావు పులవర్తి, Iselin, NJ.

ఒ పీజా ! నా పీజా ! సున్నితంగా టి.వి. ఆడ్‌లో పంచవన్నెల విసనకర్రలా కనపడే ఈ మయదారి పీజా ఇంత మాయదారిదని నేనెన్నడు కలలో కూడా ఊహించలేదు. సంసారాలనే మార్చే బాంబని, టైంబాంబని మెడమీద తలవున్నవాడెవడూ అనుకోడు. అది కలలోగాని, కనీసం పగటికలలో గాని ఊహాకందని విషయం, యు.ఎస్.ఎ. అనబడే ఈ అమెరికాలో కూడా. కాని జరగరానిదే జరగబోయిందిక్కడ. ఇడ్లీలున్నాయి, దోసెలున్నాయి. పెసరెట్లు, పకోడిలు కూడ కొత్తకాదు ఆంధ్రావనిలో. రోజురోజు కాకపోయినా, వారంవారమో, కనీసం నెలకొకసారైనా మన ఇళ్ళలో తినేవే, ఇష్టపడేవే. విజయవాడలో బాబయ్య హోటల్లోనో, విశాఖలో జగదాంబలోనో (ఒలమ్మో ఒలమ్మో!), హైదరాబాదు వెళ్ళినప్పుడు కామత్‌లోనో ఇష్టపడి నేను చిన్నప్పుడు విద్యార్థిగాను, తదుపరి తినేదాన్ని. కాని వాటినిగూర్చి తలలో చిచ్చు పెట్టుకోలేదు. సామాన్యమైన చిరుతిండిగానో, బ్రేక్‌ఫాస్టుగానో ఊహించి తినేదాన్ని. తదుపరి కలలా మరచిపోయేదాన్ని.

అమెరికా వచ్చాక కూడ నేనుగాని, శ్రీవారుగాని ఇడ్లీ, పెసరట్టు, దోసె-ఏదో ఒకదానితో సరిపుచ్చుకొనేవాళ్ళం. ఫస్టు జెనరేషన్ వాళ్లవటం వలన కాబోలు, జిహ్వాచాపల్యం వలననే కావచ్చు వాటితో తృప్తిపడేవాళ్ళం. ప్రతినిత్యం తినాలనే పట్టింపు, బిగింపు ఉండేది కాదు. కాని హాలీవుడ్ నుండి స్త్రీల హక్కుల దాకా స్వతంత్ర భావాలొలకపోసే నేను, తిండివిషయంలో శాతవాహనుల కాలంనాటి దానినే. ఈ వైరుధ్యం ఎత్తిచూపడం మా పిల్లలవంతయింది.

కాలానుగుణంగా మాకు పిల్లాపీచు కలిగారు. అమ్మాయి సుగుణ పెద్దది. తరువాత సుపుత్రుడు సతీష్. ఎదిగి ఎదిగి వారిద్దరు స్కూలు, కాలేజి చదువులలో ప్రవేశించారు. స్వంతభావాలు, స్వంత అభిరుచులు, స్వంత స్నేహితులు. ఇంట్లోనప్పుడు, లైబ్రరీలోనో, క్లాస్‌మేట్సుతోనో తిరిగేవారు. ఉదయం ఏడింటికి బయలుదేరితే తిరిగి సాయంత్రం 6,7 గంటలకు తిరిగి ఇంటికి ప్రత్యక్షం. ఉదయం సాండ్‌విచస్, కాఫీతో బ్రేక్‌ఫాస్ట్ ముగించి వాళ్ళ వాహనాలలో బయటపడేవారు. నేనే వాటిని చేసి తినిపించేదానిని. మధ్యాహ్నం స్కూలు క్యాంటీన్‌లో క్లాస్‌మేట్స్‌తో కలిసి లంచ్ చేసి సాయంత్రానికి ఆవురావురంటూ ఇంటికి చేరేవారు. వస్తూనే ఐస్‌క్రీమో, కేకో తిని రాత్రి భోజనానికి ఎదురుచూచేవారు. అదే వారికి, మాకూ డిన్నర్ అనే ప్రిన్సిపల్ మీల్. నేను నా జాబ్‌నుంచి త్వరత్వరగా ఇల్లుచేరి వంట ప్రయత్నంలో మునిగిపోయేకదాన్ని. ఏదో మాకిష్టమైన, చిన్నప్పటినుంచీ తినే తెలుగువాళ్ళ కూర, పచ్చడి, సాంబారు చేసేదానిని. నలుగురం కూర్చుని కబుర్లాడుతూ తినేవాళ్ళం. నిజం చెప్పాలంటే నేను, శ్రీవారు పొందికగా తినేవాళ్ళం. కాని ఈ మధ్య సుగుణ, సతీష్ ఈ ఆధరువులను ముట్టమంటే ముట్టమంటున్నారు. వారిదీక్ష నిరాహారదీక్ష వరకు పోయిందంటే నేను ఎంతగానో లోలోన బాధపడేదానిని. నా బుజ్జగింపు, శ్రీవారి మందలింపు కొంతకాలంగా వారిని వారి నిరశనవ్రతం నుండి మళ్ళించలేకపోయాయి.

నాకు వారి ప్రవర్తన అంతుపట్టడంలేదు. వారి నిరాదరణకు కారణం ఏమైవుంటుందా అని నేను వారి తల్లిగా కుమిలిపోయాను. ఇలాఉండగా నిన్నకాక మొన్న జరిగిన సంఘటన నన్ను ఆశ్చర్యంలో ముంచేసింది. సుగుణ సతీష్ వాళ్ళ మిత్రబృందంతో రామదండులాగా సాయంత్రం క్రిందనున్న బేస్‌మెంటులో చేరారు. పాప్ మ్యూజిక్ హోరెత్తించారు, పాటలకు, పద ఘటనలకు అంతేలేదు. అంతలోనే బయట కాలింగ్‌బెల్ మ్రోగింది. తలుపు తెరిచానో లేదో 'డామినోస్' కుర్రాడు ఒక డజను పీజాలతో ప్రత్యక్షమయ్యాడు. ఏమిటి విషయమయంటే, సుగుణ ఆర్డరిచ్చిందన్నాడు. క్రిందకు దిగి డెలివరీ చేసి తిరిగి వెళ్ళిపోయాడు. అంతే! నిముషాలలో సద్దుమణిగింది. మాటలు తగ్గి లొట్టలు వినపడసాగాయి.

గంట అయిందో లేదో పోలోమంటూ కుర్రమేళం బయటకు దారితీసింది. తెల్లాళ్ళు, తెలుగువాళ్ళు ఆడా మగా అంతా పదిమందిదాకా వున్నారు. బై బై చెప్పేసి సుగుణ, సతీష్ పైకి లివింగ్‌రూమ్‌లోకి వచ్చి టి.వి. ఆన్ చేసారు. ఎనిమిది దాటింది గదా భోజనానికి రమ్మన్నాను. పీజా తిన్నాంగదా, ఇంక ఆకలేమిటి అన్నారు. పీజాతో ఆకలేమి తీరుతుంది, పెరుగన్నమేనా తినమన్నాను. ససేమిరా వద్దని వాళ్ళ రూముల్లోకి పోయి తలుపులేసుకున్నారు.

నా బుర్ర తీవ్రంగా పనిచేయసాగింది. వేడెక్కింది. కాస్సేపటికి "యురేకా" అని ఎగిరి గంతేసేను. ఇంతకాలం పగటి వెలుగులో కూడ కంటితో చూడలేని గుడ్డినా? సుగుణ, సతీష్‌లకు నచ్చిన డిన్నర్ పీజా! నచ్చనిది (పాత చింతకాయ) పచ్చడి, కూర, పులుసు. వాళ్ళకు నచ్చినది చేసిపెడితే పోలా? చిన్న సమస్యను చిటికెన వేలుతో తీసెయ్యాలిగాని రాచపుండు చేయరాదు గదా.

పీజా మహాత్యం నాకు బోధపడసాగింది. ఇంతవరకు నాకు అర్థమైనది పీజా అంటే మైదా, ఛీజ్, టమేటో ముక్కలు. నా దృష్టిలో అది చిరుతిండి మాత్రమే. అది, మనలో మనమాట, ఇడ్లీ-చట్నీ, అల్లం-పెసరట్టు ముందు దిగదుడుపే. కాని కారం ఉప్పు పడని ఇక్కడి పిల్లలకు పీజాయే అన్నం, పరమాన్నం-కాలహరణం కాని టైమ్ కాప్సూల్. అదే శ్రీరామరక్ష, స్టూడెంట్స్‌కు ముఖ్యంగా. పీజాహట్, మెక్డానల్డ్స్, అమెరికా సంస్కృతికి కొండగుర్తులన్నమాట.

తత్వం అర్థమైంది. ఆచరణకు మార్గం అన్వేషించసాగేను. ఆ ఘడియ త్వరలో రానే వచ్చింది. మరుసటిరోజు సాయంత్రం ఎనిమిది గంటలైంది. సుగుణ ఇంటికి రాలేదు. సతీష్‌ని అడిగితే తెలీదన్నాడు. క్లాస్‌మేట్సు సిండి, ఆమె కజిన్ బిల్ లతో వెళ్ళాలని చెప్పిందన్నాడు. నా మనస్సు పరిపరివిధాల పరుగుతీసింది. సిండి నెమ్మదైన పిల్ల. కాని బిల్‌కు దుడుకుతనం, చొరవ ఎక్కువ. ఆడపిల్లలతో కూడ పూసుకొని తిరుగుతాడు. 18 ఏండ్లవాడు పాతిక ఏండ్లవానిలా దృఢంగా, ఆజానుబాహువుగా కనిపిస్తాడు. ఈమధ్య కార్‌పూల్‌లో తరచు మాపిల్లలతో వస్తున్నాడు. శ్రీవారితో విషయం చెప్పాను. విడమరచి నా భయాందోళనకు కారణం చెప్పాను. కన్నీరు పర్యంతం అయింది.

"ఉపాయం లేని వారిని అమెరికా విడిచి పొమ్మన్నారు. నువ్వు చిన్నయసూరి వ్రాసిన నీతిచంద్రిక చదివేవుగదా." అని ప్రశ్నవేసేరు.

"చదవలేదు." అని జవాబు చెప్పాను.

"మరి కన్యాశుల్కం-గురజాడ వారి నాటకం- అదైనా చదివావా? లేదా?" అని మరోప్రశ్న.

"మన ఇద్దరిలో ఒకరికైనా మతి పోయినట్లుంది. లేకపోతే, నా భయానికి, కన్యాశుల్కానికి అన్వయం ఎక్కడుందండి? హాస్యానికి కూడ సమయ సందర్భాలుండాలని మీరేగా ఇదివరలో చెప్పారు?" అని అడిగాను.

"అక్కడే ఉందోయి తత్వరహస్యం. గిరీశం ఏమన్నాడు? కథ అడ్డం తిరిగిన సందర్భంలో ఏం చెయ్యాలన్నాడు? అటునుంచి నరుక్కురావాలన్నాడా, లేదా? అర్థం చేసుకోవు?"

నేనన్నాను "ఈ కథలూ, నరుక్కోవడాలు నా మేధకు అందవు. పెళ్ళీడుకొచ్చిన సుగుణ గురించిగదా మనమాలోచించవలసినది. ఇంతవరకు వంట చేయనేలేదు."

"అదేనండి శ్రీమతిగారూ. ఆఫోను తీసుకొని పీజాహట్‌కు కాల్‌చెయ్యి. ఈ రాత్రికి మనందరికి పీజాయే డిన్నర్. నాలుగు వెజ్ టొమేటో టాప్డ్ ఛీజ్ పీజాలకు ఆర్డరియ్యి. సుగుణ వచ్చే టైమయింది. సుగుణోపాసనే పీజా తినడం. అదే నీ దిగులుకు తరుణోపాయం. తెలిసిందా పీజా మజాకా?"

మాటలోనే సుగుణ వచ్చింది. పీజా డెలివరి కుర్రాడు వచ్చాడు. రోజా రాత్రి అందరికి డిన్నర్‌కోసం ఇంటిలోనే పీజా చేస్తానని ప్రకటించాను. పీజా కోసం బయటకు రాత్రి పోవద్దని పిల్లలను ఒప్పించాను. తిరిగి మాకుటుంబం రాజమండ్రి గోదావరిలా, న్యూయార్క్ హడ్సన్‌లా పోసాగింది హుందాగా, తాపీగా, సాఫీగా........ ☆

# FOOD FOR THOUGHT

*- Murty P. Bhavaraju*
*Parsippany, NJ*

I received a few telephone calls and an E-mail in response to the March article under this column. I will wait another month for more responses before summarizing them for you.

* * *

I attended a wedding ceremony about a month ago. Being Christians from India, they performed the wedding in a church. The bridegroom, his father, and the best man came in dhoti. The bride and her mother wore sarees. The ceremony was performed very nicely with organ music, hymns from the bible, and the usual wedding vows. The couple exchanged garlands and the groom tied a *mangala sutram* on the bride. There was even a Telugu devotional song in a Carnatic raga. I felt that this wedding ceremony followed important elements of both Christian and Hindu traditions.

I came away from the wedding ceremony with some new thoughts. Typically the marriages between Hindus and non-Hindus are now performed as two separate ceremonies one after the other on the same day or on separate days. In such situations, might it be possible to plan one wedding ceremony combining the highlights from both traditions? When two people of different cultures join together in marriage, they bring elements from each with a goal to live harmoniously as one. A combined wedding ceremony can be one of the first steps towards that goal. Mr. Patwardhan, a priest from New York, saw the common principles believed in marriages of all cultures and used these as the basis for the Vedic ceremonies he used to perform. Mr. Patwardhan has since passed away, but his unique "universal ceremony" may be beneficial to couple wishing to combine two traditional ceremonies into one. Just some food for thought!

* * *

While on the subject of marriage, I would like to suggest an important topic and some discussion questions here. The topic is marriage between those born and brought up here in US and those born and brought up in India. I know that the compatibility of a couple depends a lot on the individuals and these issues cannot be generalized. I have heard some US born individuals hesitating to choose their partners from India because of the 'cultural' differences. More recently we witnessed a few marriages between US born and Indian born Indians. These couples may wish to shed some light on this subject by responding to the following questions:

Questions to those who came from India to join their US born spouses:
I1. What is the most difficult problem you face?
I2. What are your disappointments?
I3. How strongly do you miss your family in India?
I4. How strongly do you miss the Indian life (friends, social life, overall life style, etc.)?
I5. What can your spouse and his/her family do to make you feel at home?
I6. What can others (relatives and friends) do to make your life more enjoyable?
I7. Any other thoughts?

Questions to those born here in US and married an Indian born:
U1. What is the most difficult problem you face?
U2. What are your disappointments?
U3. How well you can understand and appreciate your spouse missing the parents and India in general?
U4. What would you like your spouse to do to resolve any cultural differences?
U5. What should your parents do to help you?
U6. What should the community (relatives and friends) do to help?
U7. Any other comments?

Please send me your thoughts (identify I or U-questions you are responding to), and anonymity will be respected. I will summarize your responses in a future Telugu Jyothi issue.

* * *

Don't forget to respond to my 'Second generation Careers' questionnaire included in the March issue. Please pass it on to your friends and increase the sample size. Thanks.

* * *

1061 Vail Rd., Parsippany, NJ 07054
E-mail: murtypbhavaraju@worldnet.att.net

# Parents! Parents!

--P.S. RAO, Rockland, NY

We are PARENTS, for good or bad! Gave birth and life to you, brought you to this world! Gave you food, shelter, and education and watched you grow! Got you married, and helped you find a job. Now that you are a responsible adult ..............................

1. You may find us annoying and nosy sometimes, but we are your PARENTS, good old parents with old fashioned love and affection.
2. We may treat you like a little kid and give you unheeded advice, but remember we are your PARENTS and mean well.
3. It is true that you find us old fashioned and orthodox, but that is what we are, and how we were brought up.
4. You may find us bragging sometimes and talkative, but remember we are your PARENTS and a little bit senile.
5. We may step overboard once in a while, sometimes emotional, often overbearing, but we are your PARENTS and only human.
6. Wait until you have your children, suddenly you may find us great and useful as baby sitters costing nothing.
7. Finally, you may not appreciate us now when we are still alive, but it may be too late tomorrow! Remember were children too once and our parents might have experienced the same feelings. One day soon it will be your turn to be a PARENT.

## 12 Rules for Parents to deal with Married Children

1. Don't give advice unless asked for... remember they are married now!
2. Don't parent them anymore, 30 years are enough. Let their spouses take care of them, you are now a 'namesake' parent.
3. Remember your sons or daughters are with their spouses now and therefore they better adjust to the ways, means, and tastes of their spouses.
4. Remember they have their full life to live their own way... if you agree bless them, otherwise keep quiet.
5. Don't interfere in their personal and family affairs... let them settle themselves.
6. If you can appreciate their every little achievement -- in cooking, hobbies, etc. -- praise them.
7. If you have problems, talk to your sons or daughters, not to their spouses... remember you are an '-in-law' to the spouses (trouble maker?).
8. At parties, festivals, and ceremonies treat them like close friends rather than '- in-laws'.
9. About their families, don't ever ask, comment, or criticize... if they criticize your family, keep quiet.
10. Grand children are their creation, so take care of them if asked for, but keep quiet if you don't like their upbringing.
11. So if they break things, misbehave, eat irregularly, keep quiet. Remember they are your grand children too! Don't even say they broke your glass. They may not show up next time!
12. Finally, remember you may need them later in life! So keep quiet!

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.




U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



**$ave**
$50,000
to
$100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# తోకచుక్క

నిదురించు జగతికే
మేల్కొలుపు పాడనా
దివినున్న వెలుగునే
చేయెత్తి చూపనా
చుక్కలలో చుక్కవై
మెఱిసేవు చక్కగ
రెక్కలతో రిక్కవై
సాగేవు రయముగ
ఏ దూరతీరాలు
పయవనించినావో
ఏ వింత దృశ్యాలు
గమనించినావో
అందాల తారలా
బంగారు తోకతో
నిలిచేవు నింగిని
వెలిగేవు వింతగ
రోరోజు ఒంటిగ
సాగేవు మింటిని
చేసేవు పండుగ
నాకళ్ళ నిండుగ
విప్పారు తోకతో
మెండైన కాంతితో
చూసేవు అందం
రేసేవు డెందం

తలిచేవు రవిని
కదిలేవు తరలి
ప్లూటోతో పల్లవి
పాడేవు చల్లగ
దాటేవు శనిని
చూచేవు గురుని
కలిసేవు కుజుని
పిలిచేవు భువిని
నిలిచేవు దివిని
వెలిగేవు మదిని
చంద్రునితో సరసం
శుక్రునితో చెలువం
భుధునితో భాషణం
భానునికి నమకం
చేసేవు సతతం
సాగేవు నిరతం
పైపైన పయనం
దూరాల గమనం
చూచేవు భువనం
చూసేవు విభవం

–సుప్రభ
**Morristown, NJ**



# COMET

While the world has been
sleeping
I have been reaping
The sights of a comet
traveling in its orbit
Passing all the planets
looking like a rocket
respecting the gravity
displaying some levity
--Thanks to All Mighty
Showing all its beauty
Melting all its ice
dazzling all its skies
puzzling these eyes
Standing at those heights
raking in the sights
expanding its tail
going on that trail
Paying respects to the Sun
Having all the fun
--reaching us on the earth
teaching us about laughter and
mirth
and asking us why
we don't reach that high?

**--Suprabha**
**Morristown, NJ**

---

# అస్తిమితం

- దేవి సుబ్బారావు
HYDERABAD

సాయంకాలాలు అందంగానే వుంటయ్యిగాని
అన్నిసార్లూ అలా వుండవు
ఒక్కోసారి వాటికి ఏమిటో అయి
అదోలా వుంటై
హాయిగా నవ్వవు
పల్చటి తొడుగులేసుకుని షికారుకెళ్ళవు
మల్లెల్ని పలకరించవు
మారుతాన్ని కనికరించవు
ఎవరెంత విసుక్కున్నా లెక్కచెయ్యవు
వెచ్చటి గాడ్పులు విడుస్తయ్
ఉక్కబోసేట్టు కౌగిలి బిగిస్తయ్
పిచ్చి బట్టిన వాటిల్లా జడలు విరబోసుకొని
తాటితోపుల నీడల్లో
వరసాగ్గా పడుకుంటయ్
కాకి గొంతులు పెట్టుకొని అరుస్తయ్
శుభ్రంగా వున్న ఆకాశానికి
నల్లటి మబ్బు ముద్దల్ని పిడకల్జేసి కొడతయ్
కొసకి పడమర పాకలు తగలబెడతయ్

# Contemporary Telugu Poetry in India

During my recent visit to Hyderabad, I had the opporunity to meet several Telugu poets, individually as well as in groups, in poetry readings and seminars. There is a generation of new poets coming from all walks of life and seriously engaged in expressing vibrantly in a language that is at once powerful and emotional. Their words appeal to a large cross section, if not all, of the literate society there. Many of them gather periodically to meet and discuss their mutual concerns as well as aquaint themselves with each other's works. From outside one might get the impression that the poet's community is fractured into groups based on ideology and social status, but they do address problems of human beings in general. Their appeal is universal. Publishing poetry is not a profitable venture now a days and many poets find their own way of raising funds and printing them in book form. Few journals still coninue publishing individual pieces occassionally.

It is my intention to bring to the attention of our North American Telugu community the works of some these poets , who gave me their permission. The original in Telugu along with my translation into English will be presented. Where appropriate I will insert suitable comments. I am grateful to many of these crative artists for giving me copies of their works, some of which are actually in manuscript form. ----

P.Venugopala Rao

## అభియానం

గన్ను కృష్ణమూర్తి

(కత్తుల కౌగిలి అనే గేయకథాకావ్యం నుంచి)

ఒకనాడొక సాయంత్రం
సూర్యుడు పడమటితీరం
చేరుకొనే సమయమ్మున
వెడలితి నే వాహ్యాళికి.

One evening
As the sun is setting
In the western horizon
I took a leisurely walk

నా నీడయె నా తోడుగ
నా కాయమె నాజోడుగ
నాకన్నా ముందుసాగి
గాలి దారి జూపగా

My shadow is my help
My body is my support
Advancing ahead of me
Wind is directing me

నీటిలోని చేపలవలె
కదలె ముందునకు కాళ్ళు
ఊగెడు కొమ్మల వోలెను
ఊగెను నా చేతులు

Feet move forward
As fish in the water
Hands swing free
As limbs on a tree

కదిలే ఛురికల పోలిక
కదిలెను ఆకులు చెట్లను
తెగిన శిరస్సుల పోలిక
రాలెను భువిపై పువ్వులు

Leaves flutter on trees
As moving daggers
Flowers fall on grounds
As severed heads

మేతమేసి పక్షులన్ని
గూడుచేర వెనుదిరిగెను
మేతమేసి వెర్రివోలె
గూడువదలి నే వెడలితి

Finishing their supper
Birds to their nests return
Leaving my nest after supper
Aimlessly I wander

కొడనిండ కుంకుమపొడి
కుండలతో రాల్చె కొండ
కాషాయపు వస్త్రమ్ముల
చేరుకొనియె కొండను రవి

Crimson red all over
Spread profusely by the sky
Adorned with saffron robes
The sun enters the sky.

అస్తమించు సూర్యునిలో
ఎన్నికోట్ల అందాలో!
అస్తమించు మనుజునిలో
ఎన్నికోట్ల కోరికలో!

How many shades of beauty
Are in the sun who is setting?
How many miriad desires
In the departing human being?

సూర్యుని కిరణమ్ములలో
వెలిగిపోవు కొండలన్ని
రాసులుగా రతనాలను
పోసినట్లుగా తోచెను

All the hills shine
In the streaming rays of theSun
Heaps of diamonds
Gathered around

కళ్ళల్లో కాంతివనం
సంధ్యాకాంతుల హవనం
బ్రతుకొక సాగే కవనం
మనసంతా పరిమళం.

Eyes filled with light
Fires glowing in twilight
Life is flow of poetry
Mind is all fragrance

గాలి కదలె, నీడ కదిలె
కదలె నాదు ఆలోచన
కాళ్ళపైని కొండవోలె
కూర్చొని కాయమ్ము కదలె

Wind stirs, shadow glides
My thought slides
A mountain sitting on its feet
The body makes a move

ఊరుదాటి, వాడదాటి,

పొలిమేరల నెల్లదాటి,
వాగుదాటి, వంకదాటి,
చేరితి నే బయలులోకి.

Passing the village, the
neighbourhood
Crossing all the boundaries
Jumping  streams and curves
I enter an open field.

నా చుట్టూ ఒక చక్రం
గీసినట్లుగా ఉండెను
నా చుట్టూ ఒక చక్రం
తిరిగి నట్లుగా ఉండెను

Around me it appears
A circle is drawn
About me it seems
A wheel is moving

తలపై గగనం చక్రం
కాళ్ళ క్రింద భూచక్రం
చక్రమ్ముల నడుమ నేను
చక్రమ్మై తిరిగి నట్లు

The sky on my head is a wheel
The floor beneath the feet is a
wheel
I myself am a turning wheel
Between the wheels

నడుచుచుంటి, నడుచుచుంటి
మున్ముందుకు నడుచుచుంటి
భూమిపైని కాలు తీసి
ఆకాశంలోకి విసిరి.

Walked and walked
Walked ahead forward
Lifting my feet above the earth
Throwing  into the sky around

కాలు తగిలి ఆకాశం
భూమిపైన బడినట్టుల
పడగానే పగిలిపోయి
సరసులు, నదులైనయట్లు

Struck by my feet
The sky falls down
Instantly breaks
Into rivers and lakes

నదిలో ఒక ఆకాశం
నవ్వుచు పరుగెత్తెను
సరసున ఒక ఆకాశం
నిలిచి పలకరించెను

Sky in one river
Laughs and runs
Sky in one lake
stands up and talks

చెరువులోని ఆకాశం
వంపుల వడ్డాణమాయె
బావిలోని ఆకాశం
చేదలోకి చేరెను

The sky in one tank
A  curved girdle of jewel
The sky in one well
Huddles in a bucket

ఊరు చివర దుర్గమమై
నిల్చున్నది సాగరమ్ము
ఆ ప్రక్కనె శిథిలమ్మై
కానుపించె నొక దుర్గము

At the edge of the village
spreads
An ocean impossible to tackle
Nearby stands
A ruined castle.

శిథిలమైన కోటలోన
శిథిలమైన శాసనాలు
ఏ కీర్తుల కిరీటాలొ
అక్షరాలు క్షరమైనవి

Inside the ruined castle
Broken  edicts
Of some glorious monarchs
With worn out letters

కోటతలను త్రుంచివైచి
సాగిపోయె పెనుకాలము
కాలము కాదది లోకం
పాలిటి పెనుభుతము

Demonic time passed through
the castle
Knocking  down its crown
That was not time ordinary
A devil that shakes the world

శిథిలమైన జీవితాన
శిథిలమైన వాంఛలట్లు
శిథిలమైన కోటచూడ
శిథిలమ్మొ మనసుకూడ

Unfulfilled desires
In a ruined life
A look at the castle
The heart crumbles

చావున కర్థం తెలియని
కోటనడుగ ఏమనునో?
దర్పమన్న ఎరుగనట్టి
మట్టినడుగ ఏమనునో?

What would this castle say
Knowing nothing about death?
What can the soil say
Knowing nothing about pride?

మనిషి చరిత నిలుపుటకై
రాళ్ళు మనుషులై నిల్చెను
మనిషి చరిత మరుగుపరచ
మనషివాని పడగొట్టెను

Stones stand as humans
Preserving  the history of
humans
Humans fell the stones
Hiding the history of humans

శిథిలమ్మైన శిల్పమ్ములు
కథలేవో తెలుప సాగె
పదిలంగా ఎదలోపలి
సొదలేవో కదపసాగె

Ruined sculptures
Recall some stories
Raise some thoughts
Gently in my heart

రాజులు రాణులు నేగిరి
రాళ్ళు రాళ్ళుగానె నిలిచె!
రాజ్యమ్ములు మంటగలిసె
రాళ్ళు రాళ్ళుగానె నిలిచె!

Kings and Queens depart
Stones remain as stones
Kingdoms  dissolve in smoke
Stones remain as stones

కోటపైని జండావలె
ఎగిరెనొక్క సాలెగూడు
రాజ సభా మండపమున
కొలువుదీరె గబ్బిలమ్ము

A cobweb fluttered as a flag
On the ramports  of the fort
A bat  sat on the throne
In the hall of royal recption.

---

*Copies of his works which include stories, poetry can be obtained by writing to him at 12-3-188/4, Beedi Hospital Compound Siddipet, 502103 (A.P) India.*

# పిల్లల పేర్లు

–కొమరవోలు సరోజ, Toronto, Canada

**అమ్మాయిలకు...**

ఆభరణము – నగ
అభయ – భయము లేనిది
అభిలాష – కోర్కె, వాంఛ
అచల – కదలనిది, స్థిరమైనది
అచ్యుత – శాశ్వతమైనది
అక్షయ – క్షయము లేనిది
అల – కెరటము
అలతి – చిన్న
అంజలి– రెండు చేతులతో మ్రొక్కుట(ప్రార్థన)
అపర్ణ – పార్వతీ దేవి
అపూర్వ – విలువ గలది
అలకా – కుబేరుని పట్టణము
అమల – మలినము లేనిది
అమిత – మితము లేనిది
ఆలేఖ్య – వ్రాయబడినది
ఇంద్రాణి – ఇంద్రుని భార్య
ఇందిర – లక్ష్మి
ఉత్పల – కలువ పూవు
ఉదయ – ఉదయం
ఉత్తమ – మంచి
ఉద్యమ – ఉద్యమం
ఊహ – ఆలోచన
ఏక – ఒకటి
ఏకజ
నందిని – పార్వతి
నకీర – ఎర్రదోస
నక్త – రాత్రి, వ్రతము
నన్ని – ప్రియము
నమ్ర – వినయము
నవమి – తొమ్మిదవ, ఒక తిథి
నవ్య – ఆధునిక
నళ – నల్లనిది, సంవత్సరము పేరు
నదీజ – నది నుండి పుట్టినది
నదీర – నది, సముద్రము
నర్మిలి – ఆపేక్ష
నికాశ – నిశ్చయము
నిఖిల – సర్వము
నిగాని – మెరుపు
నిశ్చల – ధైర్యము (చలనము లేనిది)
నిధి – నిక్షేపము, నవనిధానాలు
నిరతి – మిగుల ఆసక్తి
నిష్ఠ – పట్టుదల, నిలకడ
నందాకిని – సంతోషపు నడక
నకేషి – పనితనము
నేహ – వర్షము
నైఋతి – ఒక దిక్కు
నైజ – స్వభావము
పద్మిని–లక్ష్మి, ఆడ ఏనుగు, తామర కొలను
పల్లవి–సంగీతమునందు మొదటి చరణము
ప్రశాంతి – మిక్కిలి శాంతి
ప్రత్యూష – ఉదయము
ప్రమీల – కునికిపాటు, అర్జునుని భార్య
ప్రియ – ఇష్టురాలు
ప్రజ్వల – ప్రకాశించునది
ప్రకృతి – సహజమైనది
పారాణి – వధూవరులకు చేయు పాదాలంకారము
పాలిత – రక్షింప బడినది, టేకు చెట్టు
ప్రతిభ – గొప్పదనము, ప్రత్యేకము
ప్లవన – ఎగురుట, ఈదుట
భరణి – భూమి, ఒక నక్షత్రము
భవిత – భవిష్యత్తు, శుభము
భవాని – పార్వతి
బాల్య – చిన్నతనము
బిందు – చుక్క
భద్య – పార్వతి
భనల – తుమ్మెద
భాషిక – మాట
భృంగ – తుమ్మెద
భౌతి – రాత్రి
మంజూష – పెట్టె
మంగళ – పార్వతి, శుభము
మంజుల – మనోహరము
మనోజ్ఞ – మనోహరమైనది, ఇంపైనది
మందాకిని–గంగ(మెల్లిగా ప్రవహించునది)
మల్లి – బంగారము, ఒక జాతి మల్లె
మహి – ఆవు, భూమి
మానస – మనస్సు, ఒక సరస్సు
మనీష – మనిషి, మనస్సు
మాయ – ఇంద్రజాలము, ప్రకృతి
మాలిక – పూలమాల
మిధున – ఒక రాశి
మిష్ట – మనోహరమైనది
మిళిత – కలపినది
మీహోరిక – దండ, హారము
మేఘ – ఆకాశము, మబ్బు
మేఘన – ఆకాశము, మబ్బు
మేధ – ధారణశక్తి, బుద్ధి
మేలి – శ్రేష్ఠము
మోహిత – మోహింప బడునది
యమున – ఒక నది, దుర్గా దేవి
యత్న – ప్రయత్నము
యజ్ఞ – యాగము
యామిని –రాత్రి, పడుపు
రమ్య – మనోహరమైనది
రవళి – ధ్వని, శబ్దము
రసజ్ఞ – నేర్పు, ఇష్టము
రసశ్రీ – ద్రాక్షరస సంపద

---

ఓ పేరొందిన జ్యోతిష్కుడు మా వూరొచ్చాడు. జనం తండోపతండాలుగా ఆయన దగ్గరకు రావటం చూసి కడుపు మండిపోయిన ఓ నాస్తికుడు అక్కడకువచ్చి జ్యోతిష్కునితో "నీవు నా గురించి ఏం చెప్పినా అబద్ధం అని నిరూపిస్తాను వెయ్యి రూపాయిలు పందెం" అన్నాడు ఛాలెంజిగా.

బదులుగా ఆయన మందహాసం చేసి "ఇప్పుడు జరుగబోయే పందెంలో నేను ఓడిపోతాను. నీవు గెలుస్తావు. నీకు నేను వెయ్యి రూపాయిలూ ఇస్తాను" అన్నాడు.

వెంటనే నాస్తికుడు హూంకరించి వెయ్యి రూపాయిలూ ఇచ్చి వెళ్ళిపోయాడు రోషంగా.

– వై. శ్రీనివాసరావు

### KAVITRAYA AWARDS - 97

Prof. Mudigonda Siva Prasad, famous historical novelist from Osmania University, Prof. Smt. T. Nirmala, linguist from Nagarjuna University, and Dr. S. Samantha Mani from Madras University were presented the 1997 Kavitraya awards in Nellore on February 15-17 by the president of the award committee, Sri Bezawada Gopala Reddy. On the occasion Prof. Siva Prasad delivered a lecture on "Palkuriki Somanatha", Prof. Nirmala on "Women characters in Mahabharata", and Dr. Samanthaka Mani on "Pothana". This grand literary function was organised by both Vardhamana Samajam and Tikkavarapu Rami Reddy Kavitraya Jayanthi Sangham in Ravu Bahadur Rebala Lakshmi Narasa Reddy Town Hall. P.V. Ramana Reddy, President Vardhamana Samajam and G. Venkata Subbayya, Secretary of the festival committee jointly organized the festival.


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**VIJAYA CORALS**

CORALS/PINK CORALS,JADES,PEARLS

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
(718) 523-4022

**CALL INDIA FOR 59¢ / MIN**

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

No Activation Fees
No Added Surcharge
No Switching Present Carrier
No Monthly Fees
No Fine Print
No Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE
CARDS ALSO AVAILABLE

# మై లాస్ట్ ట్రిప్ టు ది లైబ్రరీ

పి. వి. జి.

ఇంకొక్కసారి ఆఖరుసారి
ఆపుస్తకాలకేసి చూశా
ఎన్నాళ్ళనుంచి ఉన్నాయో
ఆ షెల్ఫులమీద
ఆలోచించి ఆప్యాయంగా
నేను స్వయంగా కొనుక్కున్న పుస్తకాలు

రెండవ షెల్ఫులో
ఉన్నాయి వరసగా
ఒకదాని ప్రక్క ఒకటి
ఒండొరుల వెచ్చదనం అనుభవిస్తూ
శృంగారశతకానికి మారుపేర్లు
కొన్నిటిలో మాటలు మాత్రమే
మరికొన్నిటిలో బొమ్మలు మాత్రమే
ఇంటికి వచ్చిన వారెవరూ
ధైర్యంగా వాటిని
నా ఎదురుగుండా
తీసి చూసినట్లు లేదు
నేను చూడనపుడు చూశారేమో!
లేకపోతే అన్ని మరకలు
ఎందుకుంటాయి వాటిమీద.

క్రిందటి వసంతంలోనేగా
దుమ్ము దులిపి మళ్లీ పెట్టా
అద్దాల తలుపుల వెనుక
మళ్లీ దుమ్ము పడింది
టాల్‌స్టాయ్ వార్ అండ్ పీస్
కృష్ణరాయల ఆముక్తమాల్యద
విశ్వనాథవారి వేయిపడగలు
ఐన్‌స్టయిన్ రెలెటివిటీ
టైములేదు దులపటానికి.

ఎన్నిసార్లు అనుకున్నానో
వరుసగా పుస్తకాల పేర్లన్నీ
కంప్యూటర్‌లో ఎంటరుచేసి
కేటలాగు తయారు చేద్దామని
నామనస్సులోనే ఉంది లిస్టు
ఎవరికోసమా కేటలాగు?
నాకోసమేగా ఆ పుస్తకాలు.

ఆ కిటికీ ప్రక్కన నిలబెట్టిన పుస్తకాలన్నీ
జీవితం ధారపోసిన వస్తువులే!

"ఎన్నిమార్లు చదువుతారు
చదివిందే చదవడం విసుగొస్తోంది
కాస్సేపు వాటిని వదిలేసి
కూర్చోండి చూద్దాం"
వినిపిస్తోంది అంతర్వాణి కంఠం.

నిన్నరాత్రి మరొక్కసారి
ఆ పుస్తకం కేసి చూశా
ఏభై ఏళ్ళక్రితం
రైల్వేప్లాట్‌ఫారంమీద
పుస్తకాల బడ్డీనుంచి తీసి
పదకొండణాలు పారేసి
కొనుక్కున్న చిన్న పుస్తకం
నాకోసం దేవుడురాసిన పుస్తకం
అదికూడా అక్కడే వదిలేశా.

పుస్తకాల పేజీలలోఎండిపోయిన
మాటల్లో జీర్ణించిన ధర్మాలన్నీ
అతుక్కుపోయాయి అంతరంగంలో
అంతులేని ఆలోచనల్లో.

గజిబిజిగా అల్లుకు పోయిన
ఊహల గుహాంతరం
ఎటునుంచి బయటపడదామన్నా
కనిపించని దృశ్యాలు
వినిపించని చప్పుడులు
తాకలేని ఘనబిందువులు
ఆఘ్రాణించని సువాసనలు
లాబ్రింత్ ఆఫ్ డీప్ థాట్స్
మేజ్ ఆఫ్ మిరియడ్ మూడ్స్
భావప్రపంచకుహరం
ప్రవేశించిన ప్రథమక్షణం
పుస్తకభాండాగారం
ఆఖరుసారి చూసిన క్షణం
బయటపడిన మరుక్షణం
నా పేరన ప్రవహించిన కవిత్వం.

# ఈశ్వర

ఒయ్యారి 'ఈశ్వర' వచ్చినదీ
సయ్యాట లాడుతు నవ్వినదీ
కయ్యములు మానగ కోరినదీ
నెయ్యమును సాగగ వేడినదీ
ఈశ్వరుని పనుపున వచ్చినదీ
ఆ హరుని కరుణను యిచ్చినదీ
అందాల ధరణిని మెచ్చనదీ
జెండాగ కరమును ఎత్తినదీ
డెందాన ఆశల కొలిపినదీ
బంగారు దీవన లొసగినదీ
తథాస్తు దేవత పలికినదీ
ఉగాది శోభలు వెలిసినవీ
గగనాన మేఘము నిలిచినదీ
తరుణాన వానలు కురిసినవీ
బిరాన వాగులు సాగినవీ
రయాన హోరుతో పారినవీ
తరువులు ఏపుగ పెరిగినవీ
మెకములు తోపుల చెలగివనీ
పులుగులు శాఖల కులికినవీ
మృగములు జోరుగ ఉరికినవీ
రంగుల హంగులు మెఱిసినవీ
పొంగుతో పుడమి తనిసినదీ
పొన్నలు పూవుల పూచినవీ
వన్నెల తూపులు దూసినవీ
మామిడి చిగురులు వేసినదీ
వేపలు కళకళ లాడినవీ
ఆమని కోయిల కూసినదీ
తీయని రాగము సాగినదీ
ఝుమ్మను నాదము మ్రోగినదీ
ఎడదల భావము రేగినదీ
సింగారి 'ఈశ్వర' నవ్వినదీ
జగాన హోయిని కొల్పినదీ
ఇంటింట పండుగ జరిగినదీ
షడ్రుచులు విందులు అమరినవీ
పంచాంగ శ్రవణము సాగినదీ
ఆలయపు ఘంటలు మ్రోగినవీ...
'ఈశ్వర' శుభాకాంక్షలతో...

–సుప్రభ
**Morristown, NJ**


**NU DESIGNS**
Where Creativity Blooms!
Parsippany, NJ

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

*Wedding Mantapams
*Distinctive Arches & Props
*New Innovative Fresh Floral Design
*Unique Hall & Stage Decorations
*Custom Silk Floral Designs
*Balloon Arches and Centerpieces
*Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar (201) 884-0885



## THE LOVER

Behold the Roses and Lilies
Haunted by perfume.
I see your face in their red and white.

As I see the violets,
tossing their heads in a
dancing spree,
you come to light.
And as your thoughts enlighten me,
the snows of yester years melt away.
The Sun returns with a hopeful morning.

Unheard melodies transform
into unseen beauties.
The next moment -
I see you approaching with your arms
stretched for a silent embrace.
With you our life enters
a greener age.

I have trodden virgin lands
Afar the blue mountains
But found none like thee.
Only our love between you and me.

- Bulusu Lakshman
Edison, NJ.

## శ్రీ కూర్మం

నీ రూపం శ్రీ కూర్మం నీ నామం శ్రీ కూర్మం
సురల మునుల బ్రోచే నీ అవతారం శ్రీ కూర్మం
నీ చరణం మా శరణం శరణం భవతరణం
చరణ ధూళి సోకిన ప్రతి మనసూ శ్రీ కూర్మం.
||నీ రూపం||

కొలిచే మేమందరం కోరిన నీ కారుణ్యం
పాలకడలిపై మెరిసే శాంతి దయా ధావళ్యం
నీ మూపున మందరం లోకాలకు నందనం
చేతులెత్తి ప్రార్థించే మా పాలిట వైకుంఠం.
||నీ రూపం||

మథనం సంసార సాగర మథనం
చేయలేక చేవలేక బేలపడే దీనులం
ఏదో ఒక అవతారం ఎత్తవయా మాకోసం
లోకాలను తరియించే విశ్వశాంతి సందేశం.
||నీ రూపం||

– దూసి ధర్మారావు
Srikakulam, India





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

"నాకిప్పుడు 83 సంవత్సరాలు. 20 వ శతాబ్దపు ప్రథమ దశాబ్దములో పుట్టాను. ఆఖరు దశాబ్దము మొదట్లో ప్రపంచమంతా తిరుగుతున్నాను. నేను ఇరవయ్యవ శతాబ్దపు మనిషిని అంటారు" **డా. బెజవాడ గోపాలరెడ్డిగారు.** ప్రపంచ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని వైజ్ఞానిక పరిశోధనల్లో ముందడుగులు వేసి అపూర్వమైన, అసాధారణమైన, అసామాన్యమైన పరికరాలను కనుగొన్నదీ ఇరవయ్యవ శతాబ్దం. జూన్ 30, 1990 న్యూయార్కులో జరిగిన "కే.వి.రావు - జ్యోతి రావు" అవార్డు సందర్భంలో భారత కేంద్ర సమాచారమంత్రి **శ్రీ ఉపేంద్ర** సారథ్యంలో, తె.క.స. ఇంతవరకు సన్మానించిన 40 మంది ప్రముఖులు ఒక కోవకు చెందిన వారైతే శ్రీ గోపాలరెడ్డి గారు ప్రత్యేక కోవకు చెందినవారు. రాజకీయవేత్తగానే కాక సాంస్కృతికులుగానూ, కళాసేవకులుగా, సంస్కృతీపరులుగా, విశ్వకవి రవీంద్రుల సహవాసంలో విశ్వానికే ఘనత తెచ్చిన మహానుభావులు. తెలుగువారి ప్రతిభను, వ్యక్తిత్వాన్ని ఢిల్లీ కేంద్రమునకు తీసుకువెళ్లిన పక్కా తెలుగువారు. మొట్టమొదట (1962-63) కేంద్ర సమాచారమంత్రిగా ఆయన విశ్వవ్యాప్త సమాచార పంపిణీకి దోహదం చేస్తే, తను ఇప్పుడు సమాచారశాఖమంత్రిగా ఆయన అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తున్నానన్నారు శ్రీ ఉపేంద్ర. "పాడగలనే కానీ నడవలేనే కాను" అని గుండెల మీద చేయి వేసి చెప్పుకుని నిరూపించారన్నారు ప్రముఖ గాయకులు **శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం** గారు. వర్ణ వ్యవస్థకే, సంఘ వ్యవస్థకే అతీతులై "ఏం మామా? ఏం బాబాయి?" అంటూ నాగరిక ప్రపంచంలో హెచ్చుతగ్గుల తారతమ్యం లేదని నిరూపించే విక్రమ సింహపురమునకు (నెల్లూరు) గోపాలరెడ్డిగారు. తాను స్థానికులు కావడం తన అదృష్టమన్నారు బాలసుబ్రహ్మణ్యంగారు. ఎన్నో యుద్ధములలో గెలిచిన శ్రీ గోపాలరెడ్డిగారు, ఈ వృద్ధాప్య యుద్ధమును కూడా జయిస్తున్నారన్నారు. ఇంకా ఎన్నో వసంతాలు ఆయన అనుభవాలు మనకు కావాలని ఆయన అన్నారు. (ఇంకో విషయం ప్రస్తావిస్తూ: శ్రీ బాపు, శ్రీ ముళ్లపూడి వెంకటరమణలు కలిసి రూపొందించిన 'ఓనమాలు, గుణింతాల సంగీత వీడియో క్యాసెట్లను అమెరికాలో ప్రతి ఇంటా చూసేటట్లు వసతి కల్పించాలని శ్రీ ఉపేంద్ర గారికి సూచించారు శ్రీ బాలసుబ్రహ్మణ్యం) రాజకీయ దురంధరులని వినడమే కానీ, చూడడానికి ఇంతవరకు లభించని అవకాశం, ఈ విధంగా ఆయనకు అవార్డు నందిస్తూ సన్మానించే విధంగా ప్రాప్తించడం తమ అదృష్టమన్నారు న్యూయార్క్ ఇండియా కాన్సుల్ జెనరల్ **శ్రీ రాజేంద్రకుమార్ రై.** శ్రీ గోపాలరెడ్డిగారి అభిప్రాయాలను, ఆయన వ్యక్తిత్వాన్ని విపులించే ఈ క్రింది ఇంటర్వ్యూను ఆంధ్రజ్యోతి నుండి యథాతథంగా ప్రచురిస్తున్నాం. - కె.కె.



**We are sorry to note that Dr. Bezawada Gopala Reddy, a great Telugu scholar and freedom fighter, passed away in Chennai on March 8, 1997. We are reprinting these two pages from the August 1990 Telugu Jyothi to remember his achievements. The pages describe the June 30, 1990 function where TFAS honored Dr. Reddy and an interview of Dr. Reddy on the occasion of the Rajalakshmi award to him.**

# రాజాలక్ష్మి అవార్డు గ్రహీతతో ఇంటర్వ్యూ

శిష్టమైన రాజాలక్ష్మి అవార్డును ఈ సంవత్సరం పొందిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్ర ప్రముఖుల్లో ఒకరు. రాజకీయ, సారస్వత, సాంఘిక రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది. రాజకీయ రంగంలో ఆయన 'స్టేట్స్‌మన్', సారస్వత రంగంలో 'సాహితీ బంధువు'. పండిత నెహ్రూ శత జయంతి సంవత్సరం సందర్భంగా ఈ స్వాతంత్ర్య సమరయోధునికి ఈ బహుమతి ఇవ్వడంలో ఎంతో ఔచిత్యం కనిపిస్తుంది. మద్రాసులో తొలిసారిగా రాజాజీ ఆధ్వర్యాన 1937లో ఏర్పడిన కాంగ్రెస్ మంత్రివర్గంలో ఆయన సభ్యుడు. 1937లో మంత్రులైన వాళ్ళలోనూ, అంతకు ముందే మంత్రులైన వాళ్లలోనూ ముగ్గురే ఈనాటికీ జీవించి వున్నారు. ఉత్తరభారతంలో మొరార్జీ దేశాయి, విజయలక్ష్మీ పండిట్; దక్షిణ దేశంలో డాక్టర్ గోపాలరెడ్డి. తాను మళ్లీ మనిషిగానే పుట్టి, మనిషిగానే పెరగాలని వాంఛించే శ్రీ రెడ్డి - చాలా కాలంగా 'రాజకీయ సన్యాసం' తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పదవీ విరమణ (1972) చేసిన నాటి నుంచి డాక్టర్ రెడ్డి రాజకీయ రంగాన్ని పూర్తిగా విడిచిపెట్టారు. ఉన్నత భావాలు, విశిష్టమైన ఆశయాలు గల గోపాలరెడ్డికి, ఎన్నో రంగాలలో ఆసక్తి వుంది; వాటిలో కృషి వుంది.

నవంబరు 19వ తేదీన మద్రాసులో జరిగే రాజాలక్ష్మి ఫౌండేషన్ మహాసభలో డాక్టర్ గోపాలరెడ్డికి సత్కారం జరుగుతుంది. ఇరవై ఐదు వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రాలతో పాటు తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ (న్యూజెర్సీ) వారు ఏర్పాటు చేసే అమెరికా యాత్రకు ఆతిథ్యం లభిస్తుంది. ఈ స్వాతంత్ర్య సమరయోధునికి జరుగుతున్న సత్కార సందర్భంగా ఆయనతో చేసిన ఇష్టాగోష్ఠి ఇది:

### జీవిత విశేషాలు

జననం: ఆగస్టు 5, 1907 బుచ్చిరెడ్డిపాలెం (నెల్లూరు జిల్లా)లో

చదువు: బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు బందరు జాతీయ కళాశాల (1921-24) విశ్వభారతి, శాంతి నికేతన్ (1924-27)

స్వాతంత్ర్యోద్యమం: ప్రభుత్వ పాఠశాలని త్యజించడం (1921) 1930, 31 32, 33; 40, 41, 42, 43 సంవత్సరాలలో కారాగార శిక్షలు. దాదాపు నాలుగు సంవత్సరాలు జైలు జీవితమే.

పదవులు: రాజాజీ మంత్రివర్గం (1937)లో, రామస్వామి, కుమారస్వామి మంత్రి వర్గాలలో మంత్రి; ఆంధ్ర దేశపు ముఖ్యమంత్రి (1955), నెహ్రూ మంత్రి వర్గంలో కేంద్ర మంత్రి (1958), ఉత్తర ప్రదేశ్ గవర్నరు (1967), ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రో- ఛాన్సలర్ (1951)

సాహిత్యం: తెలుగు భాషా సమితి అధ్యక్షత (1948-86) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షత (1957-82) కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షత (1978-88)

రచన: కవితలు, అనువాదాలు అన్నీ కలిపి మొత్తం 22 పుస్తకాలు.

## రాజాలక్ష్మి అవార్డ్ అందుకున్న డా. గోపాలరెడ్డి

"నాకిప్పుడు 82 సంవత్సరాలు. వయసు చూసి గర్వించాలేగాని, నేనేమి సాధించానా-అని అనుకుంటూనే వుంటాను. 1921లో నాలుగో ఫారం చదువుతూ, సహాయ నిరాకరణోద్యమం ప్రేరణతో చదువు మానేశాను. ఐతే, అదే నా జీవితంలో పెద్ద మలుపు. ఆరోజుల్లో జాతీయోద్యమ ప్రభావం పిల్లల మీద కూడా బాగా వుండేది. 1920 నుంచీ నేను ఖద్దరు కట్టడం ఆరంభించాను. ఆనాటి నుంచి నేటి వరకూ ఖద్దరు తప్ప, ఇంకో గుడ్డ కట్టలేదు. అప్పుడే హిందీ భాష మీద కూడా ఆసక్తి కలిగి హిందీ నేర్చుకోడం ఆరంభించాను. అలా అప్పట్నుంచి అన్ని భాషలతోనూ పరిచయం పెంచుకుంటూ వచ్చాను. నాకు అన్ని భాషలూ వచ్చు- ఎందులోనూ పాండిత్యం లేదు! అలాగే చిన్నప్పట్నుంచి నాకు ఖగోళశాస్త్రం మీద ఆసక్తి ఎక్కువ. నేటికీ ఆ దృష్టి, పరిశీలన, అవగాహన తగ్గిపోలేదు. ఒకటో ఫారం చదువుతున్నప్పుడే చదరంగం ఆడడం ఆరంభించాను. క్రీడలలో టెన్నిస్ మీద అభిమానం. ఇలా, చిన్నతనంలో వున్న అభిలాషలు, హాబీలూ పెద్దయిన తర్వాత కూడా తగ్గిపోకుండా - వాటికి సంబంధించిన కొన్ని పదవులు కూడా నిర్వహించగలిగాను" అని తన చిన్ననాటి ముచ్చట్లు, అభిలాషలూ ఆసక్తి గురించి చెప్పారు శ్రీ గోపాలరెడ్డి.

తనకు దేశం మీద, సాహిత్యం మీదా అభిలాష కలగడానికి ప్రేరణ ఏమిటి - కారకులెవరు? అన్న విషయం మీద మాట్లాడుతూ

"నామీద గాంధీజీ, నెహ్రూజీల ప్రభావం ఎక్కువ అని నేను అనుకుంటాను. గాంధీగారి విధానాలు - అహింసా ప్రవృత్తి, శాంత స్వభావం, సత్యాగ్రహం ఆ విషయాలు ఆకర్షించాయి; నెహ్రూగారిలో వున్న 'డైనమిజమ్', శాస్త్రీయ దృక్పథం, వైజ్ఞానిక ప్రగతి - ఆకర్షించాయి. ఒక్క గాంధీగారి సిద్ధాంతాలే అయితే, అదోరకంగా వుండేది. గ్రామీణ జీవితంలో రాట్నం వడుకుతూ ప్రశాంతంగా వుండేవాడినేమో! సాహిత్య పరంగా చూస్తే నాకు శ్రీ రవీంద్రనాథటాగూర్ ప్రభావం ఎక్కువ. ఆయన రచనలు, ధోరణి నన్ను అమితంగా ఆకర్షించాయి. మా అన్నగారు శ్రీ అరవింద్ ఘోష్ తాత్విక సిద్ధాంతానికి కట్టుబడ్డవారు. ఆయన అరవిందాశ్రమంలో కూడా కొంతకాలం వున్నారు. అప్పట్లో నాకు ఆ సిద్ధాంతం మీద అంత అవగాహన లేకపోయినా రాను రాను ఆ ప్రబోధం ఆకర్షించింది. మానవ వికాసానికి అరవిందుని బోధ ఎంతగానో తోడ్పడుతున్నది. అలా - అరవిందుని సిద్ధాంతానికి ఆకర్షితుడినయ్యాను. అందువల్ల - ఈ నలుగురి ప్రభావం నా మీద వున్నాయని నేను అనుకుంటూ వుంటాను. ఐతే, నాకు గల ప్రతిభ కన్నా - అదృష్టమే నన్ను పైకి తెచ్చి పదవులను కట్టబెట్టి, ఇంతో అంతో దేశ పురోగతికి పాటుపడేలా చేసిందని నా నమ్మకం" అని చెప్పారాయన.

గోపాలరెడ్డిగారి స్వభావం చిత్రంగా వుంటుంది. ఆ స్వభావం ఒక్కచోటే గిరిగీసుకుని కూచోదు. సాహితీ వేత్తలూ, మేధావులూ, విద్యావంతులూ కలిస్తే వాళ్లతో ఆ ధోరణిలో మాట్లాడే రెడ్డిగారు - పిల్లలతో కలుస్తారు; సామాన్యులతో మాట్లాడతారు; వాళ్ళలో ఒకడిగా మసలు కుంటారు.

*క్రీడారంగంలో తనకు గల ఉత్సాహాన్నీ, అనుభవాన్నీ తెలియచేస్తూ-*

"నేను ఒకటో ఫారం చదువుతున్నప్పుడు చదరంగం నేర్చుకున్నాను. అందులో పెద్దగా ప్రావీణ్యం సంపాదించానని చెప్పనుగాని, ఉత్సాహంగా ఆడేవాడిని. ఢిల్లీలో వుండగా నా ఉత్సాహం చూసి అక్కడి మిత్రులు నన్ను ఆలిండియా చెస్ ఫెడరేషన్‌కి అధ్యక్షుడిని చేశారు. అలా, ఐదారేళ్లు ఆ పదవిలో వున్నాను. జైల్లో వున్నప్పుడు అక్కడ చదరంగం ఆడుతూ వుండేవాడిని. రాజగోపాలాచారిగారు కూడా ఒక్కోసారి వచ్చి ఆటకి కూర్చునేవారు. అలా, చదరంగం మీద ఆసక్తి కలిగింది. ఎక్కడెక్కడ చదరంగానికి సంబంధించిన సంఘాలున్నా, వాటిని ప్రోత్సహించమని చెబుతూనే వుంటాను. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి ఐనప్పుడు, ఆయన్ని అభినందించడానికి వెళ్లి- "మీకు స్పోర్ట్స్ కౌన్సిల్ వుంది. దాని ద్వారా, డి.ఇ.ఓ.ల ద్వారా జిల్లాల్లోని స్కూళ్లలో చదరంగం క్రీడకు ప్రోత్సాహం కల్పించండి" అని కోరాను. అప్పుడే "యానాంని ఆంధ్రలో విలీనం చెయ్యడానికి ప్రయత్నించండి" అని కూడా చెప్పాను. తమిళనాడులో చదరంగం ఆటకు మంచి ప్రోత్సాహం వుంది. ఆ ప్రోత్సాహం ఆంధ్రలో కూడా వుండాలి.

అలాగే నాకు టెన్నిస్ ఆట మీద కూడా ఆసక్తి కలిగింది. జైల్లో డిటెన్యూగా వున్నప్పుడు ఆడేవాళ్లం. ఆ తర్వాత కూడా ఒంట్లో ఓపిక, శక్తి వున్నంతవరకు - వీలు దొరికితే, ఏ పదవిలో వున్నా కూడా టెన్నిస్ ఆడేవాడిని. ఇప్పుడు పెద్ద పెద్ద టెన్నిస్ క్రీడాకారులు ఆడితే చూస్తాను. టీవీలో ప్రసారం అయితే చూస్తున్నాను. అలా నాకు టెన్నిస్ మీద ఉత్సాహం ఎక్కువ. క్రికెట్ మీద అంత లేదు" అని చెప్పారు ఆయన.

గోపాలరెడ్డిగారికి సంగీతం మీద కూడా అభిరుచి, ఆసక్తి వున్నాయి.

బందరు జాతీయ కళాశాలలో చదువు కుంటు న్నప్పుడు ఆయన అక్కడ కర్ణాటక సంగీతం నేర్చుకున్నారు. శాంతినికేతన్‌లో వున్నప్పుడు రవీంద్ర సంగీతం నేర్చుకున్నారు. ఆ తర్వాత, హిందూస్థానీ సంగీతం, ఆ పోకడా కూడా కొంత అభ్యసించారు.

"జైల్లో వున్నప్పుడు కూడా సంగీతం వదిలిపెట్టలేదు. వరదాచారిగారని సంగీతం తెలిసినాయన వుండేవారు. ఆయన దగ్గర అక్కడ కొంత నేర్చుకున్నాను. ఒక చిన్న విశేషం చెబుతాను. నేను మద్రాసు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, రాజాజీ హాల్లో ప్రవాస బెంగాలీల సభ ఒకటి జరిగింది. ఆ సభకు నన్ను ఆహ్వానించారు. నా ఉపన్యాసంలో నేను టాగూర్ పాటలు పాడాను. ముఖ్యమంత్రిగా వుంటూ పాటలు పాడడం, అంత మంది వంగ దేశస్థుల ముందు టాగూర్ పాటలు పాడడం - వాళ్లకు ఎంతో ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ కలగచేశాయి. ఆ సభలోనే వున్న ప్రసిద్ధ గాయకుడు పంకజ్ మల్లిక్ వచ్చి నన్ను కౌగలించుకుని అంత శుద్ధంగా రవీంద్ర సంగీతం పాడినందుకు అభినందించాడు" అని చెప్పారు గోపాలరెడ్డి.

మాతృదేశాన్ని పూర్తిగా చూడలేకపోయానని ఒక సందర్భంగా చెబుతూ ఆయన-

"అప్పట్లో ఇన్ని రాష్ట్రాలు లేవు. మిజోరమ్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్ ఈ ఐదు రాష్ట్రాలూ నేను చూడలేదు. తక్కిన ఇతర రాష్ట్రాలూ తిరిగాను. అంచేత రాజాలక్ష్మీవారు అవార్డు ఇచ్చి అమెరికా తీసుకెళ్తారనుకోండి - దానికంటే ముందు నేను నా భారతదేశం అంతా తిరగాలి. అప్పట్లో నేను చూడలేకపోయిన ఐదు రాష్ట్రాలు కూడా సందర్శించాలని ఉవ్విళ్లూరుతున్నాను. నాకు భాషా సమస్య లేదు. నా ఉద్దేశంలో కాస్త సంస్కృతం, కాస్త హిందీ, కాస్త తమిళం వస్తే తక్కిన భాషలు కూడా కొద్ది కొద్దిగా నేర్చుకోడానికి వీలవుతుంది. ప్రయత్నిస్తే అదేం పెద్ద కష్టమైన పనికాదు. మన దేశంలో వున్న ప్రధాన భాషలన్నీ తెలిసిన మహనీయుడెవరైనా వుంటే నేను కలుసుకోవాలనుకుంటున్నాను."

"నాది విశ్వధర్మం. నేను ఈ విశ్వానికి చెందిన మతస్థుడిని" అంటారు డాక్టర్ రెడ్డి.

ఆ మధ్య కాకినాడలో జరిగిన అఖిల భారత బ్రహ్మ సమాజ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఆ సభలో మాట్లాడినప్పుడు "నేను ఫలానా మతస్థుడిని, నాది ఫలానా మతం అని ఎందుకు చెప్పాలి? నేను విశ్వభారతి విద్యార్థిని గనక నాది విశ్వమతం. అన్ని మతాలూ నావే. నేను అన్ని మతాలకూ చెందినవాడిని" అని చెప్పారు గోపాలరెడ్డి. "నేను బైబిల్ చదివాను, ఖురాన్ చదివాను. బెతెల్‌హామ్ వెళ్లాను. లుంబినీ, సందర్శించాను. చాలా ఇస్లామిక్ దేశాలు తిరిగాను. నాకు ఏ భేదం లేదు - అన్నీ నావే. ఇప్పుడు కూడా నేను హైదరాబాదు వస్తే ముస్లిం స్నేహితుడి ఇంట్లోనే మకాం చేస్తాను. వాళ్లు చాలా చాదస్తులు, నిష్ఠాపరులు. వాళ్ల మతం, వాళ్ల విధానాల మీద ఎంతో విశ్వాసం గలవాళ్ళు. ఐనా నన్ను ఆదరిస్తారు. నేను అభిమానిస్తాను. నిజానికి నేను తెలుగు వాడిగా పుట్టినందుకు గర్వించడంలేదు! హిందువుగా పుట్టినందుకు గర్వించడంలేదు! అన్ని మతాలూ నావే; అన్ని దేశాల్లూ నావే. నేను మానవుడిని!" అన్నది ఆయన దృఢ సంకల్పం.

"నేను ఈ శతాబ్దంలోని తొలి దశాబ్దం చూశాను. 1990 జనవరి వస్తే చివరి దశాబ్దం కూడా చూస్తాను. అంటే పది దశాబ్దాలూ నేను చూసినట్టే. నేను ఈ శతాబ్దపు మనిషిని! 50 సంవత్సరాల క్రితమే నేను మంత్రినయ్యాను - రాజాజీ ప్రభుత్వంలో. ఈ యాభై సంవత్సరాల కాలంలోనూ ఎన్నో మార్పులు సంభవించాయి- దేశంలోనూ, ప్రపంచంలోనూ. రాజకీయంగానూ సాంఘికంగానూ ఎన్నో పరిణామాలు కలిగాయి. కొంత వినాశనం వుంది; కొంత ప్రగతి వుంది. ఇంకో యాభై సంవత్సరాల తర్వాత ఏం మార్పులు రాబోతున్నాయో! ఐతే నేను నిరాశావాదిని కాను. ఆశావాదిని! అటు మతం పేరుతో, కులం పేరుతో, ఇటు రాజకీయం పేరుతో ఇంకో పేరుతో వైషమ్యాలూ, ద్వేషాలూ పెరిగి హింసా కాండలు ప్రజ్వరిల్లుతున్నా - ఎప్పుడూ ఇలాగే వుంటుం దని నేను భావించడంలేదు. ఇంకా హీన స్థితికి జారి పోతుందనీ భావించడంలేదు. ఇవన్నీ ఎప్పటికైనా సర్దుకుంటాయనీ, భవిష్యత్తు బంగారంలా వుంటుందనీ నేను నమ్ముతున్నాను."

రాజకీయపరంగా దేశం గురించి మాట్లాడుతూ, "ఏ పార్టీ వచ్చినా ఏది పోయినా పర్వాలేదు. ఏ పార్టీ అయినా రానివ్వండి. కేంద్రం మాత్రం దృఢంగా వుండాలి. రాష్ట్రాలకు ఇవ్వవలసిన అధికారాలు ఇవ్వండి; సౌకర్యాలు ఇవ్వండి. ఏమి వున్నా ఎలా వున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం శక్తివంతంగా వుండాలి. ప్రజాస్వామ్యం మీద నాకు నమ్మకం వుంది. ఇదివరకటికంటే ఇప్పుడు విద్యారేఖ పెరిగింది. ఉద్యోగులు పెరిగారు. మానవత్వం వికసిస్తోంది. కొంతకాలానికైనా, ప్రజాస్వామ్యాన్ని మన ప్రజలు పరిరక్షించుకుంటారు - ఆ నమ్మకం నాకుంది. మనుషుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. దేశాభిమానం పెరుగుతోంది. సమస్యలు అప్పుడూ వున్నాయి; ఇప్పుడూ వున్నాయి; ఎప్పుడూ వుంటాయి. మనం నిదానంగా సమస్యల్ని ఎదుర్కోగలిగే శక్తివంతులం కాగలుగుతాం!" అన్నారు ఆయన ఎంతో ఆశాభావంతో.

*రాజాలక్ష్మీ అవార్డు పుచ్చుకోడంపై ఆయన అభిప్రాయం ఏమిటని అడిగితే-*

"పురోహితుడే పెళ్లికొడుకైనాడు" అని చమత్కరించారు. "ప్రతి సంవత్సరం నా చేతుల మీదనే ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం నా ఉత్సవమే అయింది" అన్నారు నవ్వుతూ. "ఈ సందర్భంగా ఈ అవార్డు గురించి ఒక మాట చెప్పాలి. మొదటి నుంచి కూడా శ్రీ రమణయ్య రాజా నాకు అవార్డు పొందిన వారెవరో ఆయనగానే చెబుతూ వచ్చారుగానీ, ఎన్నడూ నేను ఏ పేరూ సూచించలేదు; కనీసం మాటకు కూడా అనలేదు. ఒక్క మాట మాత్రం చెబుతూ వచ్చాను. 'ఎవరి గురించైనా రికమెండేషన్ వస్తే మాత్రం వెంటనే ఆ వ్యక్తిని అనర్హుడిని చెయ్యండి" అని!

ఈసారి ఈ అవార్డు నాకు ఇస్తున్నానని శ్రీ రాజాగారు అన్నప్పుడు - సోదరుడి వంటి వ్యక్తి దగ్గర ఎప్పుడూ ఆ ఉత్సవాల్లో పాల్గొనే నేను - ఆ అవార్డు తీసుకోడం ఏమిటి అనిపించింది. "ఒకరోజు టైమివ్వండి ఆలోచించి చెబుతాను" అన్నాను. ఆ తర్వాత ట్రస్ట్ వారే నాకో లేఖ వ్రాశారు! "అవార్డు తీసుకోడానికి అంగీకరించినందుకు కృతజ్ఞతలు -" అని. సరే! అంతా ఆత్మీయులు. వాళ్ల మనసుల్ని కష్టపెట్టడం ఇష్టం లేక "సరే" అనవలసి వచ్చింది- కారణాలు ఇవి. "ఇదొక ప్రతిష్ఠాకరమైన అవార్డు. నాకు లభించినందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నన్ను ఎన్నుకున్నందుకు వారందరికీ నా కృతజ్ఞతలు."

ఇంటర్వ్యూ:
— రావి కొండలరావు



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| 1942 | Northwestern Mutual | 1 |
| 1943 | Northwestern Mutual | 1 |
| 1944 | Northwestern Mutual | 1 |
| 1945 | Northwestern Mutual | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| 1947 | Northwestern Mutual | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| 1958 | Northwestern Mutual | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| 1962 | Northwestern Mutual | 1 |
| 1963 | Northwestern Mutual | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| 1970 | Northwestern Mutual | 1 |
| 1971 | Northwestern Mutual | 1 |
| 1972 | Northwestern Mutual | 1 |
| 1973 | Northwestern Mutual | 1 |
| 1974 | Northwestern Mutual | 1 |
| 1975 | Northwestern Mutual | 1 |
| 1976 | Northwestern Mutual | 1 |
| 1977 | Northwestern Mutual | 1 |
| 1978 | Northwestern Mutual | 1 |
| 1979 | Northwestern Mutual | 1 |
| 1980 | Northwestern Mutual | 1 |
| 1981 | Northwestern Mutual | 1 |
| 1982 | Northwestern Mutual | 1 |
| 1983 | Northwestern Mutual | 1 |
| 1984 | Northwestern Mutual | 1 |
| 1985 | Northwestern Mutual | 1 |
| 1986 | Northwestern Mutual | 1 |
| 1987 | Northwestern Mutual | 1 |
| 1988 | Northwestern Mutual | 1 |
| 1989 | State Farm | 2 |
| 1990 | Northwestern Mutual | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## చూచితివా ఇది!

చూచితివా ఇది!
కొబ్బరి చెట్లలో చంద్రుడు
నీలి గగనంలో తెలి మబ్బుల యానం
నూత్న ప్రసవ వనితావదన ప్రశాంతం
పసిపాపల చిఱు బుగ్గలలో సందేశం
పసికందుల ఆటల్లో 'పచ్చి' అనటం
ప్రసూన వర్ణాల ప్రమధుల మోదం
పచ్చిక బీళ్ళలో పక్షుల పయనం
పశ్చిమాన పసిడి చంద్రుని ఉదయం.
చూచితివా ఇది!
ఆకసంలో వంపుల చెగ్గురుల బారులు
నిశీధిలో నక్షత్రాల పలునెలవులు
పాముల వాడాడించే విషనాగపు తల వూపులు
ప్రొద్దున్నే వచ్చే బుబుడక్కల వాని సంబరాలు
గంగిరెద్దులవాని పలు రంగుల దుస్తులు
బడికి పోనని మారాముచేసే పిల్లల ముఖాలు
పెళ్ళి చూపులలో తలవంచి చూచే కన్నెల చూపులు
పేపరు చూచి పరీక్ష ప్యాసయినవాని ముఖ కళలు.
చూచితివా ఇది!
అల్లంత దూరాన అడవుల్లో కన్పడే గుడి గోపురాలు
అల్లారు ముద్దుగా పెంచిన ఉద్యానవనాలు
ఆకసం నుండి దిగి, లేచే విమానయానాలు
అల్లుకున్న చెట్లలో అగుపడే రైలు ప్రయాణాలు
అయ్యవార్లు గబగబన పంచిపెట్టే ప్రసాదాలు.
చూచితివా ఇది!
పరీక్షలకు తరలి వెళ్ళే వారల గుండె దడదడలు
రైలు పోతుంటే పరుగున ఎక్కేవారి గబగబలు
పిల్లలను పొరుగు దేశాలకు పంపే పెద్దల వదనాలు
సర్కసులో చిన్న పీట మీద చతికిలబడే ఏనుగులు
బడి వదలగనే పిల్లలు గొల్లుమని చేసే కేరింతాలు
పసికందులు, పాకే ప్రాణిని చూచి "బూచి" అనటాలు
లేత తనువుల గోవత్సం చెంగుచెంగున గెంతటాలు.
చూచితివా ఇది!

– రాపర్ల జనార్దన రావు
Woodbridge, VA.



శ్రీరస్తు          శుభమస్తు          అవిఘ్నమస్తు

ఆనంద నిలయధాముడు జ్ఞాన బలైశ్వర్య వీర్య సౌజన్య దయాంబోనిధి
శ్రీ వేంకటపతి పూనిక మీకిచ్చుగాత భూరి శుభమ్ముల్ !!

## పచ్చని కాపురానికి పదినొక్క సూత్రాలు

1. ఇద్దరిలో ఒకరికి కోపం వస్తే ఇంకొకరు సర్దుకొని పోవాలి. ఇద్దరూ ఎప్పడూ కోపం ఒకే సమయంలో తెచ్చుకోవద్దు.
2. ఒకళ్ళ మీదొకళ్ళెప్పడూ కేకలేసుకోవద్దు ఇల్లు తగలబడుతుంటే తప్ప.
3. వాదంలో గెలవాల్సేవస్తే నీ జీవిత భాగస్వామినే గెలవనీయి.
4. విమర్శ లాలనతో అనురాగపూర్వకంగా చేయాలేతప్ప ఎత్తిపొడుస్తున్నట్లు మాత్రం చేయకూడదు.
5. గతం గత: పాత తప్పలను పొరపాట్లను ఎప్పడూ వెలికితీయవద్దు.
6. ప్రపంచ మేమైనా పర్వాలేదు కాని మీ జీవిత భాగస్వామిని మాత్రం అశ్రద్ధ చేయవద్దు. ఎందుకంటే మీ జీవితాన్ని మీరిద్దరూ కలసి తీర్చిదిద్దుకోవాలి.
7. మీ ఇద్దరిలో వాగ్వివాదాలు ఏమైనా వుంటే రాత్రి నిద్రపోబోయేముందే పరిష్కరించుకోవాలి.
8. రోజు కొక్కసారైనా ప్రేమ వచనాలు లేదా అనురాగపూరితమైన మెప్పమాటలు పలుక్కోవాలి.
9. తప్పేదైనా చేస్తే బింకం చేయకుండా తప్పొప్పకొని క్షమాపణ అడగటానికి సిద్ధంగా వుండాలి. అంతేతప్ప అనవసర డాంబికాలకు పోకూడదు.
10. రెండు చేతులు కలిస్తేగాని చప్పడు రాదు. అలాగే పోట్లాట ఎప్పడూ ఒకరివల్లనే రాదు. కారణాన్ని ఇద్దరూ కలిసి చర్చించి సామరస్యపూరకంగా సమస్యను పరిష్కరించుకోవాలి.
11. నీవైపు వారి మీద నీకు ఎలాంటి ప్రేమాభిమానాలు వుంటాయో, నీ జీవిత భాగస్వామికి తనవైపు వారిమీద అలాంటి ప్రేమాభిమానాలే వుంటాయి అని గుర్తించి తదనుగుణంగా వారిని గౌరవించగలగాలి.

శుభమస్తు



## మౌనానికి కారణం

ఒకసారి గౌతమ బుద్ధుడు - వర్ధమాన మహావీరుడు దేశ సంచారం చేస్తూ ఒక చోట ఎదురు పడ్డారు. ఒక్కరోజు ఇద్దరూ ఒకరికొకరు ఎదురెదురుగా కూర్చుని హసన్ముఖులైమాటలు మాట్లడకుండా మౌనంగా వుండి పోయారు. ఆ తర్వాత ఎవరిదారి వారు పట్టారు. గౌతమ బుద్ధుని శిష్యులు బుద్ధుణ్ణి ఇలా అడిగారు. "ఆర్యా! వర్ధమాన మహావీరులతో మీరెందుకు మాట్లాడలేదు?" చిరునవ్వుచిందిస్తూమౌనంగాఎందుకుండిపోయారుఅని. అప్పుడు బుద్ధుడిలా అన్నాడు: "వర్ధమానమహావీరునితో నేను ఎంతో మాట్లాడాలనుకున్నాను. ఎంతో చెప్పాలనుకున్నాను. అయితేవర్ధమానునకు మొదలే అన్నీ తెలుసు కాబట్టి మౌనంగా వుండి పోయాను"

వర్ధమాన మహావీరుని శిష్యులు వర్ధమానుని ఇలాగే అడిగితే ఆయన తన శిష్యులతో ఇలా అన్నాడు. "గురువులైన బుద్ధ భగవానులకు నేను చెప్పేదేముంది' వారితో నేనేంమాట్లాడాలి?" అనుకుని మౌనంగా వుండి పోయాను' అని అన్నాడు వర్ధమానుడు.

చాగాపురం నాగేశ్వరరావు

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

# BUY RITE ELECTRONICS

AMPLE FREE PARKING

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

*We thank you for your continued patronage*

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster® American Tourister Samsonite® TDK. GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN INC

1196/1097

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available



**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last ______ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last ______ First

______________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________ No. ______ Street

______________________ City ______ State/Zip Code

PHONE: ______________________ Home ______ Office

OCCUPATION: ______________________ Member's ______ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:______________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
D-450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

**Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

**F96118606:** Alliance invited from employed and professional boys for 28 yrs/5'2", BDS from educated Naidu/Beluga family. Currently in Bangalore and planning to be in USA during Spring'97. Reply w/photo and biodata to: P.O.Box 5306, Beaverton, OR 97006.

**F96118706:** Uncle well settled in US invites correspondence from well settled Vaishnava boys for a beautiful 22 yrs, 5', BVSC & AH, graduating in March 1997 in India. Pl. reply with photo to the following address.

**F96118806:** Uncle, well settled in US invites correspondence from well settled vaishnava boys for a beautiful 23, yrs. 5'2", Diploma in Computer Sciences and working in India. Pl. reply with photo to the following address.

**F97018904:** Telugu Arya Vysya brother invites alliance for sister who has Ph.D. (Mol. Biology) age 31, 5'3", currently doing post doctoral research. Please reply with biodata to O.K., 5676 Broadview Rd.. #0635, Parma, OH 44134-1642.

**F97029103:**కౌండిన్యసగోత్రం, తెలుగు బ్రాహ్మణ వధువునకు– 26, 5' 1½", ఎం.ఏ, కంప్యూటర్స్‌లో పి.జి. డిప్లొమా, సంగీతంలో సర్టిఫికెట్, హైదరాబాదు ఆకాశవాణి వీణ కళాకారిణి–వివాహవిషయమై తెలుగు బ్రాహ్మణ కుటుంబం నుండి సంప్రదించండి. అమ్మాయి ఇటీవల ఇండియానుండి వచ్చి న్యూజెర్సీలో ఉన్నది. తెల్లని రంగు, సాంప్రదాయమైన కుటుంబం, వీణ, గాత్రంలో ప్రావీణ్యత గల ఈ అమ్మాయికి మంచి చదువు, ఉద్యోగం, సంగీతం అంటే గౌరవంగల అబ్బాయిలు లేక వారి కుటుంబం వారు సంప్రదింపులకై (908) 617–1290 పిలవమని కోరుతున్నాము.

**F97029203:** Hindu parents invite alliance for Attorney daughter, US citizen, very beautiful, fair, raised with Indian values, 27,5'4", from MD's, Attorneys and/or MBAs aged 27-32 yrs. Caste no bar. Interested parties can send their recent photograph and biodata to P.O. Box 7283, Hudson, FL 34674

**F97039302:**Telugu Brahmin parents invite correspondence for their daughter 25/5'5", fair complexion, born & raised in US – from US raised medical professionals. Please respond with photo and biodata to the address below.

**F97039402:**Alliance invited for Telugu Srivaishnava Brahmin girl in India, 25yrs, 5'5", very beautiful, well educated, seeking Telugu Brahmin boys, well settled doctors, engineers, professionals. Reply with returnable photograph and horoscope details.

**M96116706:** Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8½", fair complexion, green card holder, software systems qualified and working for an international company in Atlanta. Pl.Cl. (610) 391-1473.

**M96116806:** Telugu brahmin parents (Atreyasa Gotram) currently in USA are looking for a match for their son, 29 yrs. B.Tech IIT, MS in Mech. Engg. and Computer Sciences and employed near San Francisco. The girl should be from Telugu Brahmin Family, 23-27 yrs. and studying or working in USA. Pl. Cl. (573) 445-3162 or (314) 928-6780.

**M96126905:** Parents invite correspondence from Telugu Brahmin girl for alliance for their son, 31 yrs, computer consultant in a reputed firm in Long Island, NYC. Call (516) 928-9868.

**M97027003:** Telugu Arya Vysya, highly educated, handsome, smart professional, 26/5'8",seeks alliance from Telugu Arya Vysya, professional girls in USA. Pl.call (908) 572-2359 after 8 P.M EST.

**M97027103:** Hindu parents invite alliance for a very attractive, handsome, ambitious entrepreneur son 28/5'10" pursuing MBA from beautiful MDs, Attorneys, MBAs 23-27 yrs, 5'4" to 5'7" tall. Please reply with biodata and picture to P.O. Box 7283, Hudson, FL 34674. Caste no bar.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

## చెలికాని వలపు

అల్లనల్లన దాగిన రెల్లు దుబ్బులతోడ
అలలు అలలుగ పొంగెడి సరసి మీద
తెల్లతెల్లని రెక్కల స్వేచ్ఛతోడ
మెల్లమెల్లగ సాగెను అంచభామ....

సరసి గట్టున యుండే చిన్నవాడు
అరసి చూడగ వాడు అందగాడు...
వింతయూహల లోన ఉన్నవాడు
కొంటె కోర్కెలనేవో రేపువాడు....

చెంత చేరగ వచ్చే చిగురుబోడి
అంచ నడకల తోడ .... అలివేణి
సొగసు చూడగనేమొ శర్వాణి
పలుగు వినగా నామె గీర్వాణీ....

కవితలల్లగ బోయిన కొంటెవాడు
వనిత జూచీ తేలే.... కలలలోన
పాటపాడగ దలచిన పడుచువాడు
మాటరాక .... నిలిచే .... మగువజూచీ ....

ఎదను తాకెను వేగమె మరుని బాణం
మదిని రేపే నేదో తరుణ భావం
పెదవిమీద .... కదిలెను కూనిరాగం
ముదిత మదిలో మెదలెను అనురాగం....

జంట జూచిన ఆయంచ భామ
మింటి కెగిరెను తానూ చెలునిజేర
దివిని యేగెడి ఆ చలువరేడు
భువికి దిగెనూ.... తన కలువ గూడ.

– సుప్రభ
Morristown, NJ.

*With Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

**RETIREMENT PLANS**

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

**INVESTMENT PRODUCTS**

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

**ANNUITIES**

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents